స్థాపితం 1925 రిజిస్టరు నెం. H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 291 :: హైద్రాబాద్ 23-11-1960 బుధవారం :: 6 పేజీలు: 7 నయాపైసలు

భార్యా హంతకునికి యావజ్జీవ శిక్ష

హైద్రాబాద్, నవం 22: అనంతపూర్ సెషన్స్ తీర్పును రద్దు పరుస్తూ లొజ్జల ఉప్పరిముత్యాలు అను నాతనికి న్యాయమూర్తి జగన్ మోహన్ రెడ్డి, న్యాయమూర్తి మునికన్నయ్యగారలతో గూడిన ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి జన్మఖైదు విధించింది.

తన భార్య, లక్ష్మమ్మ శీలాన్ని శంకించిన ముద్దాయి ఒకరోజు అడవికి కలసి కట్టెలకై వెళ్ళినప్పుడు కలహము పెంచుకొని గొడ్డలితో నరికి చంపాడని ప్రాసిక్యూషన్ నేరమారోపించ సెషన్స్ జడ్జి ముద్దాయిని విడుదలచేసియుండెను. దానిపై ప్రభుత్వము హైకోర్టునకు అపీలు చేయగా హైకోర్టు పైతీర్పు నిచ్చినది.

సైనికవాహనం బోల్తాపడి ముగ్గురి మరణం

హైద్రాబాద్, నవం 22: నగరమునకు 8 మైళ్లదూరంలో ఇబ్రాహింబాగ్ సమీపాన నిన్న జరిగిన ఒక దారుణ సంఘటనలో 8 గురు సైనికవ్యక్తులు మరణించారు. గన్‌లను తీసుకవెళ్ళే వాహనం 8 గురు సైనికులతో ఒకశాలవలో బోల్తాపడగా యీమరణాలు సంభవించాయి. డ్రైవర్ మాత్రం బహు చాకచక్యంతో అపాయాన్ని తప్పించుకున్నాడు. ముందువెళ్ళుచున్న వాహనాన్ని దాటిపోవ యత్నించగా సైనిక వాహనం దురదృష్టవశాత్తు ప్రక్కశాలువలోకి పడిపోయింది. వాహనంలోని మిగత నలుగురు గాయాలతో సికింద్రాబాద్ సైనిక వైద్యశాలలో చేర్చబడ్డారు. వారిపరిస్థితి మెరుగుగాయున్నట్లు తెలిసింది.

కృష్ణా గోదావరి జలాల వివాదంలో మహారాష్ట్ర దృక్పథం

మూడు నాల్గేళ్లలో సంపూర్ణ నిరాయుధీకరణ సాధ్యపడాలి

లేకుంటే అణ్వస్త్ర రాజ్యాల సంఖ్య పెరిగి సమస్య దుష్కరమౌతుందని శ్రీ నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవం 22

ఏమాత్రం మినహాయింపులు లేకుండా పూర్తిగా నిరాయుధీకరణకు మరో మూడు నాల్గేళ్లలో గట్టిచర్యలు తీసుకోకపోతే ఇక ఆ వ్యవహారం దుష్కరం కాగలదని యీవేళ లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ విదేశాంగ వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూ హెచ్చరించారు.

నిరాయుధీకరణసమస్య ప్రమాద స్థితికి చేరుకోకముందే-చేతులు కాలకముందే-మేలుకొని చర్యలుతీసుకోవాలని శ్రీ నెహ్రూ అర్థించారు. ప్రస్తుతం అణ్వస్త్రాలు తయారు చేస్తున్న నాల్గు అగ్రరాజ్యాలు వాటినిమిగిలినరాజ్యాలకు పారితోస్తున్న పంచక పూర్వమే లేదా ఇతరరాజ్యాలు కూడా ఉత్పత్తి ప్రారంభించక పూర్వమే నిరాయుధీకరణచర్యలు గైకొనడం అవసరమని శ్రీ నెహ్రూ వివరించారు. నాటో రాజ్యాలకు అణ్వస్త్రాలను పంచాలని యీమధ్య పత్రికల్లో వెల్లడిన ఒక సూచనను ప్రస్తావించి శ్రీ నెహ్రూ యిప్పుడున్న అగ్రరాజ్యాలకు తోడు మరో డజను రాజ్యాలు అణ్వస్త్ర రాజ్యాలుగా మారితే నిరాయుధీకరణ సమస్య పరిష్కారం మరింత దుష్కరమౌతుందని అన్నారు.

శ్రీ నెహ్రూ యీవేళ గంటన్నర ప్రసంగిస్తూ ఆఫ్రికా రాజకీయ రంగాన్ని గురించి, కాంగో, కలోని యలి జం. సమితి నియమావళి మున్నగు అంశాల్ని గురించి కూడా ప్రస్తావించారు.

ఐక్యరాజ్య సమితిలో ఇండియా ప్రతిపాదించిన తీర్మానాన్ని పేర్కొని ప్రధాని శ్రీ నెహ్రూ ఆదేవదవాక్యం వాదనీ వీలున్నంత మేరకు అందర్నీ కూడగట్టుకొని నిరాయుధీకరణ సాధించే ఉద్దేశమే ఆ తీర్మానంలో ఉందనీ అంతకన్న ఎక్కువ విజయం సాధించే అవకాశం కనిపిస్తే ఆ దారి త్రొక్కవచ్చుననీ తెలిపారు.

కాంగో వ్యవహారం

కాంగోలో పార్లమెంటు సమావేశం జరగాలనీ కాంగో సమస్యపై ఇతరదేశాలన్నింటి జోక్యం, ముఖ్యముగా బెల్జియం జోక్యం, విరమింపజేయాలనీ ప్రధాని నెహ్రూ తిరిగి నేడు ప్రస్తావించారు. శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో అరగంట సమయం కాంగోవ్యవహారంపై ప్రకటనకే వినియోగించారు.

కాంగోలో పార్లమెంట్ సమావేశమైనప్పటికీ కొందరు సభ్యులురాజధానిని కొన్నిదేశాలు వారిస్తాయి గాని అందరి రక్షణకుగాను సమితి సేనలు అక్కడ ఉండగా యీవాదనకు బలమేమిటో అర్థం కావడం లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

సమితి నియమావళి

ఐక్యరాజ్య సమితిలోనికి ఆఫ్రికా, ఆసియాఖండాలనుండి కొత్తరాజ్యాలు సభ్యదేశాలుగా చేరినప్పుడు సమితి స్వరూప స్వభావాలు కొంత మారవలసి ఉంటుందని శ్రీ నెహ్రూ తిరిగి పేర్కొన్నారు. మార్పులేమిరావాలన్నవిషయం ఆయన స్పష్టీకరించలేదు గాని అంతర్జాతీయ పద్ధతుల ద్వారా మాత్రం ఏమీ సాధించలేమనీ ఒకరు అవునంటే ఒకరు వ్యతిరేకించే విధానం పోయి కొంతైనా అంగీకారం కుదరాలనీ శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

వలసరాజ్య విధానం

ఈనాడు ప్రపంచాన్ని పీడిస్తున్న మరో పెద్దసమస్య వలసరాజ్య విధానమని కూడా నేడు నెహ్రూ హెచ్చరించారు. చాలావరకు వలసలు తొలగిపోయాయిగాని ఉన్నకొన్ని వలసలుకూడా క్లిష్టతలు కల్పిస్తున్నాయన్నారు. ఈసమస్యను వాయిదా వేయడంకన్న సాధ్యమైనంతత్వరలో వలసరాజ్యాలు స్వాతంత్ర్యం పొందడం మంచిదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇండియా కూటమి వ్యతిరేకవిధానాన్ని సమర్థిస్తూ యీ అగ్రకూటములను వ్యతిరేకించే రాజ్యాలన్నీ ఒక కూటమిగా చేరాలన్న సూచనను ఆయన వ్యతిరేకించారు.

వరకట్ననిషేధచట్టాన్ని ప్రవేశపెట్టాలి

చిక్కడపల్లి మహిళా సమావేశంలో అభ్యర్థన

హైద్రాబాద్, నవం 22

కష్ట జీవ మహిళామండలి ఆరంభించిన వరకట్న నిషేధ ఉద్యమాన్ని పురస్కరించుకొని చిక్కడపల్లిలో శ్రీమతి బ్రిజ్‌రాణి గౌడ్ అధ్యక్షతన స్త్రీలసమావేశం జరిగింది.

వరకట్నాన్ని నిషేధిస్తూ చట్టం చేయాలని శ్రీ నెహ్రూను అభ్యర్థిస్తూ యీసమావేశంలో తీర్మానించారు. భారత జాతీయ స్త్రీలసంఘ సభ్యురాలగు శ్రీమతి బ్రిజ్‌రాణి మాట్లాడుచు వరకట్న పద్ధతివల్ల పెళ్ళు బీరకన్యల జీవితాలు నాశనమౌతున్నాయి కనుక స్త్రీ సంఘాలు, సాంఘికసంస్థలు యీ విషయం లో ఉద్యమమారంభించాలని కోరింది. వరకట్న విషయంలో శ్రీమతిలలితా సచార్ మార్గదర్శినియైనందుకు శ్రీమతి బ్రిజ్‌రాణి ఆమెనభినందించినది. వరకట్న నిషేధచట్టాన్ని చేయుటకై అభ్యర్థిస్తూ పలువురుస్త్రీలు శ్రీ నెహ్రూకు సందేశాలనంపారు.

"వివిధ మతాధ్యయనం జీవిత సామరస్యానికి తప్పనిసరి"

భారత ఉపాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ ఉద్ఘాటన

కేంబ్రిడ్జి, నవంబర్ 22

జీవిత సామరస్యాన్ని కోరిన మానవునికి ఇతర మతాల అధ్యయనం తప్పనిసరి అవుతుందని భారత ఉపాధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఇచట హార్వర్డు విశ్వవిద్యాలయంలో ప్రపంచ మతాల అధ్యయనానికి ఒక కేంద్రాన్ని అంకితం చేస్తూ అన్నారు:

హార్వర్డు విశ్వవిద్యాలయపు సాండర్స్ థియేటర్ లో ఆయన మాట్లాడుతూ అన్ని మతాలకుచెందినవిద్యార్థులు ఒకచోట సమావేశమగుటకుఉద్దేశింపబడిన ఈతలంపును యెంతయో పొగిడారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ప్రాంతీయ తత్వంలో విశ్వాసం లేనివారు ఆత్మ విజయము,ఆత్మోన్నతి ద్వారా ఆత్మను భూతిపొందుచే మతమనీ, తద్వారా ఇతర మతాలను అర్థం చేసుకొని ప్రపంచ మానవజాతి పట్ల విశ్వాసం ప్రకటించే వారు అన్ని మతాలలోనూ కలరు. భౌగోళిక, చారిత్రక సంఘటనలవల్ల యేర్పడిన విభేదాలను విస్మరించి విశ్వ సంప్రదాయాలను అంగీకరించాలి. గ్రీకు, రోమన్, జూడియాక్ నాగరికతలలో ప్రస్తుతం అమెరికా ఐరోపావారికి ప్రవేశమున్నట్లే ఇండియా, చైనా, జపాన్ దేశాల నాగరికతలతో వారికి పరిచయ ముండాలి."

తరువాత లాంఛన ప్రాయంగా ఒక నీలిరంగు రిబ్బన్‌ను కత్తిరించుట ద్వారా ఆయన కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

ఇండియాతో గూడ నాలుగుదేశాలు కలసి గత సంవత్సరము పైలెట్ ప్రాజక్టుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విరాళాల ద్వారా నిర్మింపబడిన ఈ 50 లక్షల డాలర్ల భవనములో తమ తమ మతానుసారముగా ఆహార పానీయాల నియమంగలవారు స్వయముగా వండుకొనుటకు వీలుగా 18 ప్రత్యేక వంటగదులు కలవు. ఇండియా, బర్మాలలో ఎంతోకాలం గడిపిన అబ్జిరియన్ చర్చ్‌మాన్ ప్రొఫెసర్ రాబర్టు స్లాటర్ దీని నిర్వాహకులుగా ఉన్నారు. క్రైస్తవ మత ప్రచారకులకు శిక్షణనొసగే హార్వర్డు డివినిటీ స్కూలులో ఇదొక భాగంగా కలదు. వివిధ మతాల అధ్యయనమువలన మానవజీవితానికి మత ప్రాధాన్య భావన కలుగుతుందని అన్నారు. ప్రపంచ మతాల అధ్యయనార్థమైఏర్పడిన ఈ కేంద్రములో విశ్వాసలేమి తొలగి మూఢ విశ్వాసానికి తావుండక వారందరు సోదరభావముతో మెలగుతారని తాను ఆశిస్తూ ప్రార్థిస్తున్నానని తెలిపారు.

యూనివర్సిటీ అధ్యయన కేంద్రమే కాని ఆరాధన కేంద్రం కాదంటూ ఇంకా యిలా అన్నారు:

"దానికి విజ్ఞానార్జనయందు విశ్వాసము కలదే కాని ఒకమతాన్ని స్థాపించుటయందు కాదు. యూనివర్సిటీలు సత్యాన్వేషణచేసే సంస్థలు కాబట్టి వాటికి చెందినవారగుటచేత అదిమనకు గౌరవనీయమయిన గర్వకారణము. వివిధ మతాలకుచెందినవారు ఒకచోట కలిసి సహకారముతో మెలగుట వలన మతాలయెడల గౌరవభావం పెంపొందుతుంది."

కెన్నెడీ రోమన్ కాథలిక్‌కు చెందిన వాడయినప్పటికీ ఆయన ఎన్నిక మత దురభిమానంపై జరిగినఎన్నిక కాదన్నారు.

జనసాంద్రత గల ప్రాంతాలలో ఆహార ప్రమాణాల కచ్చితమైన అమలు

రాష్ట్రారోగ్య మంత్రి శ్రీపి.వి.జి. రాజు ప్రసంగం

హైద్రాబాద్, నవంబర్ 22

రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో జరిగిన ఆహార ప్రమాణాల కేంద్ర సంఘపు ఏడవ సమావేశంలో మాట్లాడుతూ జనబాహుళ్యపు ప్రాంతాలలో ఆహార ప్రమాణాల్ని కచ్చితంగా అమలుజరపాల్సినఅవశ్యకతనువర్ణించారు.

ప్రతిదళయందును ఆహార ప్రమాణాల స్థాయిని కనుక్కొ వలసిన బాధ్యత కమిటీకియున్నదని మంత్రి అన్నారు. ఆర్థికంగా, స్థానిక పరిస్థితుల దృష్ట్యా, జనాభా యొక్క ఆహారపుటలవాట్లను మనసులో నుంచుకొని శాస్త్రీయ విధానాలతో ఆహార సమస్యల్ని పరిష్కరించి ఆహారపు లేమి కొరతను తీర్చగలదని అన్నారు. ఆహారసమస్యల్ని శాస్త్రీయంగా పరిశోధనచేసి ఆహార పదార్థాల నుండి సమతుల్యమయిన ఆరోగ్యము ప్రజలకు కలుగకుండా చూడాలనీ, ఆహార పదార్థాలను కల్తీచేసే వాళ్ళని తీవ్రముగా శిక్షించాలనీ కూడా అన్నారు.

ధాన్యాల్ని అధికంగా నిలువచేసే గిడ్డంగుల్ని, ఆహారపదార్థాలరవాణా, మార్కెటింగు మున్నగువాటిని కంట్రోలుచేసి, ఆ విధంగాకూడ ఆరోగ్య విధానాలనుసరిగా చూడవచ్చని శ్రీ రాజుచెబుతూ ఆహారప్రమాణీకరణను సెలకొల్పాల్సినఅవసరాన్నీ అందుకొరకయి సాధన సంపత్తితో గూడిన పరిశోధనాలయాలు కూడ కలిగియుండాలని వారు కోరారు.

మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు-జనరల్ లెఫ్టినెంట్ కల్నల్ శ్రీనివాస్ తమ అధ్యక్షోపన్యాసంలో, పల్లెటూరులలో ఆహారపదార్థాలను యంత్రములపై పరిశుభ్రముగా ఎలావుంచుకోగల్గుతారో వివరీకరించారు. జనబాహుళ్యపు ప్రదేశాలలో శానిటరీ విధానం సక్రమంగా జరుగక తయ మున్నగు దీర్ఘశాలిక రోగములు వ్యాపించుతున్నవని చెప్పారు.

ఆహార పదార్థాలను, ఐస్‌క్రీమ్ మున్నగు పదార్థాలను కూడా ఎగుమతిచేసే విధానంపై ప్రమాణత్వ స్థిరీకరణ అవశ్యకతను వెల్లడించారు.

ఆహార పదార్థాల కల్తీలను నివారించుటకొరకు తగు పరిశోధనాలయ సంపత్తి లేకపోవుటను గూర్చి అందుకొరకు రాష్ట్రప్రభుత్వం స్వయంగా పరిశోధనాలయాల్ని నెలకొల్పి ఆహారకల్తీలను నిరోధించుటకు బూనుకొనడం సంతోషకరమయిన విషయమన్నారు.

భారత ప్రభుత్వ ప్రజారోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ డా॥ వై. కె. సుబ్రహ్మణ్యం స్వాగతోపన్యాసమిస్తూ ఆహార కల్తీల నిరోధక చట్టం సవరణలను గురించి, ప్రమాణాల సవరణలను గురించి, మిశ్రరు ఫీరం ప్రమాణాలను గురించి ఇతరాంశాల్ని గూర్చికూడా ఆలోచించ ఇదుతుందన్నారు. చట్టాన్ని తెలంగాణకు కూడా విస్తరిసారని ఆయన ఆశించారు.

జనవరిలో నెహ్రూ చౌ చర్చలు

అవకాశ లేదని యును

రంగూన్, నవం 22

బర్మా స్వాతంత్ర్య దినోత్సవాలు వచ్చే జనవరి మాసంలో రంగూన్‌లో జరుగుతాయి. ఆ సందర్భంగా చైనా ప్రధాని చౌ, ఎన్ లై, భారత ప్రధాని శ్రీ నెహ్రూలు కలిసి చర్చించుకొనే అవకాశం ఏమీ లేదనీ యీ ఉత్సవాలకు ప్రధాని నెహ్రూ హాజరుకారనీ బర్మా ప్రధాని యును నిన్న యిక్కడ తెలిపారు.

యును భారతదేశ పర్యటన అనంతరం నిన్న రంగూన్ చేరారు.

సరిహద్దుల్లో దుష్ప్రచారం

నిరోధానికి కేంద్ర శాసనం?

న్యూఢిల్లీ, నవం 22

కొందరు భారతీయులు ఉత్తర సరిహద్దుల్లో జాతి వ్యతిరేక ప్రచారాన్ని సాగిస్తున్నందున దానినిరోధంనిమిత్తం ప్రభుత్వం ఒక శాసనాన్ని తేగలదని యీవేళ లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ సూచించారు.

శ్రీ కాంజ్లే తెచ్చిన ఒక వాయిదా తీర్మానం గురించి మాట్లాడుతూ శ్రీ నెహ్రూ యీ విషయం ప్రస్తావించారు. స్పీకర్ వాయిదాతీర్మానాన్ని త్రోసివేశారు

ఫిబ్రవరి-అక్టోబరుల్లోగా వచ్చిన టిబెట్ శరణార్థులు

న్యూఢిల్లీ, నవం 22

యు. పి. లోని సరిహద్దు ప్రాంత సమీపాలు నౌటన్వా, సుహాలి దాపురా ఫిబ్రవరి అక్టోబరుల మధ్య భారతదేశంలోకి 474 మంది టిబెటన్ శరణార్థులు వచ్చారని యీ వేళ లోకసభలో ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి సాదతుల్లాఖాన్ తెలియపరిచారు.

వీరు చాల మంది గూఢచారులా అంటే లేదని ఆయనఅభివర్ణించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ

కార్యవర్గ సమావేశం

కొత్తఢిల్లీ, నవం 22

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశములో ఈ మధ్య రావల్పిండిలో ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన రైలు ఒప్పందం చర్చింపబడినది. ద్విసభ్య నియోజక వర్గాల అంశం గూడా చర్చకు వచ్చినది కొందరు ఇట్టి నియోజకవర్గాల రద్దును కోరారు. ఈ అంశం 25 న జరిగే పార్టీ సమావేశానికి వదలబడింది.

పాకిస్థాన్‌కు బెరుబరి ప్రాంతం మార్పిడి

చర్చించాలని పశ్చిమ బెంగాల్ శాసనసభలో ప్రతిపక్షండిమాండ్

కలకత్తా, నవం 22

పాకిస్థాన్‌కు బెరుబరి యూనియన్ మార్చే విషయమై పశ్చిమ బెంగాలు శాసనసభ చర్చించాలని నేడు ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు.

పశ్చిమ బెంగాలు శాసనసభలోని ప్రతిపక్ష నాయకుడు జ్యోతిబాసు ఈ అంశాన్ని చర్చకు తెచ్చారు.

ముఖ్యమంత్రి డా॥ బి.సి. రాయి మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాజ్యాంగ సవరణ బిల్లును రాష్ట్ర శాసనసభముందుకు తేవాల్సిన అవసరంలేదని బెరుబరి ప్రదేశంమార్పిడికి సంబంధించిన బిల్లుమాత్రం శాసనసభ పరిశీలనకు తీసుకొని రాబడగలదని వివరించారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు-నవంబరు	22
ప్రారంభం	32—15
ముగింపు	32—10

అక్టోబరు 1నాటికి విదేశాలకు మనం చెల్లించాల్సిన ఋణం 670.80 కోట్లు

-మురార్జీ

న్యూఢిల్లీ, నవం 22

భారత ప్రభుత్వము 1960 అక్టోబరు 1 నాటికి అంతర్జాతీయ పునర్నిర్మాణ, అభివృద్ధి బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తంతో సహా విదేశాలకు చెల్లించవలసిన అప్పు (తీసుకున్నడబ్బు లోంచి చెల్లించిన మొత్తం పోను) మొత్తం ఇంచుమించు రు. 670.80 కోట్లు అని కేంద్ర ఆర్థిక మంత్రి, శ్రీ మొరార్జీ దేశాయి లోకసభలో శ్రీ త్యాగి అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ తెలియజేశారు పబ్లిక్ రంగపు ప్రభుత్వేతర సంస్థలూ, ప్రైవేటు రంగపు సంస్థలూ విదేశాలకు చెల్లించవలసిన రు. 98.18 కోట్లూ, అంతర్జాతీయ ద్రవ్యనిధికి చెల్లించవలసిన రు. 60.71 కోట్లూ, పబ్లిక్, ప్రైవేట్ రంగాలు తరువాత చెల్లించే పద్ధతిమీద తీసుకున్న అప్పులూ పైమొత్తంలో చేరలేదని ఆయన చెప్పారు.

పైనపేర్కొన్న రు 670-80 కోట్ల అప్పును 1951-62 నుంచి 1970-71 వరకు క్రింద పేర్కొన్న మొత్తాలలో తీర్చవలసి వుంటుందని కూడా శ్రీ దేశాయి తెలియజేశారు. రూపాయలు కోట్లలో చూపబడినవి:-

1961-62 27.14, 1962-63 33.89, 1963-64 50.03, 1964-65 80.900 1965-66 34.11 1966-67 39.00, 1967-68 39.10 1968-69 37.73, 1969-70 39.57, 1970-71 81.89.

పశ్చిమ జర్మనీకి ఋణం చెల్లింపు

భారత ప్రభుత్వము పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికి చెల్పిన నాటికి అప్పు తీర్చలేకపోయిన మాట నిజమేనా అని లోకసభలో ఒకరు ప్రశ్నించగా ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి కాదని జవాబిచ్చారు. రూర్కెలా ఉక్కు ఉర్మాగారంకోసం ఇచ్చిన ఋణం మింజువలె 1961 డిసెంబరు 31 వ తేదీలోగా తీర్చవలసిన సొమ్ములో కొంతభాగాన్ని మరికొంత కాలం తర్వాత తిరిగి ఇవ్వవచ్చునని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం అంగీకరించి ఉన్నదని, శ్రీ రాజేంద్ర సింగ్, శ్రీ పి.కె. దేవ్ అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ వివరించారు.

నేడే ఇండో-పాక్ ఆర్థిక మంత్రుల సమావేశం

కొత్తఢిల్లీ, నవం 22

ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య అపరిష్కృతంగాకల ఆర్థికాంశాలపై ఉభయ దేశాల అధికారులు నేడు మూడున్నర గంటలసేపు సంప్రదింపులు జరిపారు.

రేపు ఉభయ దేశాల ఆర్థిక మంత్రులు సమావేశమవబోతున్నారు. వారి సమావేశానికై నేడు అధికారులు ప్రాథమిక చర్చలు జరిపారు. పాక్ ఆర్థిక మంత్రి మహ్మద్ షోయిబ్ రైలు మీద ఢిల్లీ వస్తున్నారు.

యు.పి. కాంగ్రెసు వివాదం

బారెల్లి, నవం 22

ఢిల్లీలో ప్రధానినెహ్రూను, హోంమంత్రి పంత్‌ను, లాల్‌బహద్దరుశాస్త్రిని కలసి యిక్కడికి వచ్చిన యు.పి. విధాన పరిషత్తు ఛీఫ్ విప్ యు.పి. కాంగ్రెసు వివాదం పరిష్కారానికి సన్నిహితమవుతున్నదని తెలిపారు.

నీటి పంపిణీకి ప్రతిపాదింపబడే సూచనలు

మహారాష్ట్ర శాసనసభలో ఇరిగేషన్ మంత్రి శంకర్‌రావు చ్యవన్ వివరణ

నాగపూర్, నవంబర్ 22

1951లో కృష్ణా గోదావరీ జలాలపై కుదిరిన అంతర్ రాష్ట్ర ఒప్పందము నూతన ప్రాతిపదికపై కొన్ని నిర్దిష్ట సూత్రాల ప్రకారము పునః పరిశీలించబడాలని మహారాష్ట్ర ప్రభుత్వము కేంద్రాన్ని కోరినదని మహారాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి శంకరరావు చ్యవన్ ఆరాష్ట్ర శాసనసభలో నేడు తెలిపారు.

ఈ వివాదపరిష్కారానికి తీసుకొనే ఎట్టిచర్యలులేక రూపొందించే ఎట్టి సిఫారసులైనా తాము మరియు కాటక ప్రాంత అవసరాలకు ప్రాధాన్యాన్ని ఇచ్చేవై ఉండాలనిగూడా తాము కేంద్రానికిసూచించామన్నారు.

ఒకసభ్యుడు వేసినప్రశ్నకు సమాధానమిస్తూ ఈవివాదపరిష్కారానికి ఇంతవరకు కేంద్రం ఎట్టిసూచనను చేయలేదన్నారు.

1951 జులైలో ఈనదుల జలాలపై కుదిరిన ఒప్పందం 25 సంవత్సరాల వరకు అమలులో ఉంటుంది. దీనికి సంబంధించిన రాష్ట్రాలు మహారాష్ట్ర మైసూర్ ఆంధ్ర మధ్యాన్స్.

మహారాష్ట్ర ప్రభుత్వం ఈ వివాద పరిష్కారానికి చేసిన సూచనలివి:-

(1) ప్రతిరాష్ట్రంలోను ఈ నదులక్రిందగల సేద్యయోగ్యమయిన ప్రాంతం ఆ నదులకు ఆ రాష్ట్రాల నుండి లభించే నీరు.

(2) నదుల ప్రవాహంలో పంపకానికి లభించేనీరు 75 శాతమన్న కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషన్ నిర్ణయించిన ప్రమాణాన్నే ప్రాతిపదికగా తీసుకొని దీనికి నీటి సౌకర్యం కలప్రాంతాలలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు ఉపయోగపడు నీరును చేరాలి.

(3) ఏరాష్ట్రమయినా తనకులభించే నీరులో అవసరమని భావించినంత మేరకు నదీలోయ స్థలంనుండి మరో ప్రదేశానికి మార్చుకొన వచ్చును.

(4) ఏదయినా రాష్ట్రం తనకు లభించేనీరును పూర్తిగా వాడుకొనజాలక పోయినచోట్ల నీరును మిగతా రాష్ట్రాలకు లభించగల మొత్తంలో చేర్చవచ్చును. ఈ సూత్రాల ప్రాతిపదికపైనే మహారాష్ట్ర కృష్ణానదిక్రింద సాగుక్రిందికి తేవీలయిన 28.6 శాతం భూమికయి 675 టి. ఎమ్. సి. అడుగుల నీటిని కోరినది. గోదావరి జలాల విషయంలోగూడా ఇదేప్రాతిపదికపై ప్రతిపాదన చేసినది.

కొండజిల్లాలో ప్రత్యేక రాష్ట్రం

షిల్లాంగ్, నవం 22

అస్సాం రాష్ట్రంలోని ఐదు స్వయంపాలిత కొండ జిల్లాలు మరియు ఈశాన్య సరిహద్దు ఏజన్సీ ప్రాంతంతో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పరచ వలసినదిగా కేంద్రాన్ని కోయటకు ఒక ప్రతినిధివర్గం ఇక్కడినుండి బయలుదేరినది.

కొండతెగల నాయకుల ఈ ప్రతినిధివర్గం ప్రధాని నెహ్రూను హోంమంత్రి పంత్‌ను గురువారం నాడు కలుసవగలదు. ప్రతినిధివర్గంలో మొత్తం 12 మంది సభ్యులున్నారు. నవంబర్ 24 ఈ ప్రతినిధివర్గం కేంద్ర ప్రభుత్వ నాయకులతో కలసినమీదట పత్రికా ప్రతినిధుల సమావేశాన్ని జరుపగలదు.

బట్టల మిల్లులకు శక్తి

మిల్లులు నడిచేందుకూ, హెచ్చవుతోన్న బట్టల మిల్లుల అవసరాలకు సరిపడేందుకూ విశ్వసనీయమైన శక్తి మూలము.

జ్యోతి వారు మిల్లులలోని ప్రతియొక్క మిషను ప్రత్యేక అవసరాలకు సరిపోయే టట్లు టెక్స్‌టైల్ మోటర్లను నిర్మిస్తున్నారు.

జ్యోతి టెక్స్‌టైల్ మోటర్ల ప్రత్యేకతలు: . మిషన్‌యొక్క పనికి సరిపోయే టార్క్-స్పీడ్ ప్రత్యేకతలు . గట్టి, సుదృఢమైన నిర్మాణం . సంహత్తిగా కుచ్చవేయు ప్రమాణం . రైలాన్ రోలరు . బియరింగుల కారకు ప్రత్యేకమైన "లాబ్రి-స్వీక్" ఏర్పాటు

జ్యోతి కాలర్-ఎమాగ్ లిమిటెడ్
బరోడా-3
బ్రాంచి ఆఫీసు:-
69-C, రాష్ట్రపతిరోడ్, కింగ్స్‌వే, సికింద్రాబాద్.

డిస్ట్రిబ్యూటర్లు:-
మెసర్స్:- ఇండియన్ కమర్షియల్ కంపెని, ప్రయివేట్ లిమిటెడ్., కర్బలామైదాన్, మహాత్మాగాంధిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 74774.
సబ్ ఆఫీసు:- రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6825.

ఢిల్లీ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్

మార్వారి హిందీ విద్యాలయం,
మెట్లగూడారోడ్, సికిందాబాదు,
అఫ్‌జల్‌గంజ్ రోడ్, హైదరాబాదు.
వారి ఆవరణలలో

అన్ని రకములైన ఇంజనీరింగ్ కోర్సులకు:
అనగా సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఆర్కిటెక్చర్‌లలో డిప్లొమా, డిగ్రీకోర్సులకు సంప్రదించండి.
(కేంద్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములచే గుర్తింపబడినది)
వ్యక్తిగతముగా గాని లేక పోస్టలుద్వారాగాని శిక్షణపొందవచ్చును.
సీట్లు పరిమితము. ప్రాస్పెక్టసు 58 న. పై.

యు. పి. కాంగ్రెస్ లెజిస్లేచర్ నాయకత్వం

సంపూర్ణానంద్ - గుప్తా చర్చలు

లక్నో, నవంబర్ 21

యు. పి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం గూర్చి ఉత్పన్నమైన వివాదంపై ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ పి. సి. సి. అధ్యక్షులు సి బి. గుప్తా నేడు సంప్రదింపులు జరిపారు.

ముఖ్యమంత్రి కోర్కెపై జరిగిన ఈ సంప్రదింపులు 45 నిముషాలు నడిచాయి. నేటి సంప్రదింపుల ఫలితం కాంగ్రెస్ హైకమాండ్‌కు నివేదించబడగలదు. యు. పి. మంత్రి వర్గ వ్యవహారంలో ఈ సంప్రదింపుల ఎట్టి మార్పు సాధించ బడడంలేదని పరిస్థితి యథాతథ్యంగానే ఉన్నదని అభిజ్ఞ వర్గాలు భావిస్తున్నవి.

బనారస్ విశ్వవిద్యాలయంలో తెలుగు తమిళముల బోధన

కొత్తఢిల్లీ, నవం 21

బనారస్ హిందూ విశ్వవిద్యాలయం తెలుగు తమిళ భాషల బోధనకు ఇద్దరు లెక్చరర్ల నెలకు చేసినది. ఉత్తరాది విశ్వవిద్యాలయాలలో దక్షిణాదిభాషల బోధన పథకాన్ని అనుసరించి ఈ ఏర్పాటుచేయబడినదని కేంద్ర సమాచార బ్రాడ్ కాస్టింగ్ శాఖామంత్రి లోకసభలో ఒకప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిచ్చారు.

మత్స్యపరిశ్రమ శిక్షణా శిబిరం

మేడ్‌చల్‌లో ఏర్పాటు

హైద్రాబాద్, నవం 22

మత్స్యపరిశ్రమ డైరెక్టర్ వి. జాన్ మేడిచల్ లో నేటి ఉదయం ఈ పరిశ్రమ శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. హైద్రాబాద్ జిల్లా పరిషత్ చైర్‌మెన్ డాక్టర్ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

శ్రీ జాన్ మత్స్య పరిశ్రమను అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకత అహోరాత్రముగా దీనికి గల ఉపయోగాన్ని వివరించారు.

మహారాష్ట్రలో 88 వందల గుర్రాల మృతి

నాగపూర్, నవంబర్ 22

మే నెలనుండి నవంబర్ 7 వ తేదీలోగా దక్షిణాఫ్రికా గుర్రపు జబ్బు వల్ల దాదాపు 88 వందల గుర్రాలు మహారాష్ట్రలోని 24 జిల్లాలలో చనిపోయినవి. ఈ వ్యాధి దాదాపు 10 వేల గుర్రాలకు సోకింది మహారాష్ట్ర శాసన సభలో వ్యవసాయ మంత్రి సావంత్ ఈ వివరాల వెల్లడిచేశారు.

తంజావూరుజిల్లాలో పంటల నష్టం

మధురై, నవం 22

తంజావూరు జిల్లా కోస్తా తాలూకాల్లో యిటీవల వారం దివాలుగా కురిసిన భారీ వర్షపు వృష్టి 2 లక్షల ఎకరాల మంచి వరిపైరు విస్తారమైన ఉప్పు కొఠారులు నీటమునిగి ఉన్నట్లు మద్రాసు పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ పి. కక్కన్ తెలిపారు.

మిస్టర్ జార్జ్ వి. బట్
(మహబూబ్‌నగర్ కలెక్టర్)
గారిట్లు వ్రాయుచున్నారు:
డాక్టర్ లుఖ్మాన్ గారు మంచి అనుభవముగల నేత్ర పరీక్షా నిపుణుల కుటుంబంలోని వ్యక్తి. వీరు హైద్రాబాదు రాష్ట్రములో చాలా సంవత్సరములనుండి సేవ చేయుచున్నారు. కంటి పరీక్ష కొరకు చాలా విలువగల నూతన పరికరములు ప్రజాసౌకర్యమునకై తెప్పించినారు. నేనుకూడా.
డాక్టర్ లుఖ్మాన్ గారి నేత్రపరీక్ష చేయించితిని. ఈ ప్రచారము వారి అనుభవ పరీక్షవల్ల నాకు చాలా నమ్మకం కలిగినది. నిజానికి వీరు ఆ రోగ నేత్ర పరీక్షకులు.

సెంట్రల్ రైల్వే
ప్రకటన
సికింద్రాబాద్ సుభాష్ రోడ్డులోని ఎలిఫెంట్ బ్రిడ్జి (రైల్వే బ్రిడ్జి)కి భారీ రిపేర్లు చేయవలసి యున్నందున అన్ని విధములైన వాహనముల రాకపోకలు 1960 డిసెంబర్ 1 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు మూసియుండబడును.

కార్వరి సం॥ మార్గశిర శు॥ పంచమి
వ 2.22 ఉపా సా 6-4
రా వ 9-48 మొ: 11-18 వరకు
(శాలివాహన శకము: 2-9-1882)
1960-నవంబరు 28 బుధవారము

"మదువింకఁగఁబాఱెడు
నీరెడ లెవ్విన నొండు
సోటి కేఁగఁగ రా
దెప్పుడు నింకని నీళ్ళుళు
గల మడువునకుం బోవ
వలదె మనకిట్టియెడన్."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 నవంబరు 28

బుధవారము

కమ్యూనిస్టుల చైనా విధానము

భారత కమ్యూనిస్టులు అనుసరించుచున్న చైనా విధానమునుగూర్చి లోక సభలో చర్చ జరిగినది. ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులొకరు తీసికొనివచ్చిన వాయిదా తీర్మానము సందర్భములో యీ చర్చ కొనసాగినది. ఈ చర్చ వివరాలు నిన్నటి మా పత్రికలో ప్రకటితమైనవి. కమ్యూనిస్టుల విధానాలు మరొక పర్యాయము చక్కగా వెల్లడియైనవి. ఇంతకు పూర్వముగూడ అనేక పర్యాయములు లోక సభలోను, రాజ్యసభలోను కమ్యూనిస్టులు అనుసరించుచున్న దేశద్రోహకర విధానమును పలువురు సభ్యులు స్పష్టీకరించియుండిరి. కమ్యూనిస్టుల వైపునుండి సంతృప్తికరమైన సమాధానము పూర్వము వలెనే యీసారిగూడ లభించలేదు. తమ విధానమును ప్రజల ముందు సమర్థించుకొనుటకు వీలులేకపోవుటయే కమ్యూనిస్టుల నుండి సరియైన సమాధానము రాకపోవుటకు ప్రధాన కారణము. తప్పుదారిని త్రొక్కుచు, దేశద్రోహకరమైన విధానాలను అమలుజేయుచు, కమ్యూనిస్టుపార్టీ అనుసరించుచున్న పద్ధతులు అత్యంత శోచనీయములుగానున్నవి. భారత ప్రజానీకము మరొకపర్యాయము కమ్యూనిస్టుల సత్యస్వరూపమును స్పష్టముగా గుర్తించినది.

కమ్యూనిస్టు పార్టీ చరిత్రను గమనించినప్పుడు సర్వదా భారత వ్యతిరేక విధానాలను అనుసరించుటయే వారు గావించిన యేకైక ఘనకార్యమను సత్యము చక్కగా ఋజువగుచున్నది. భారత స్వాతంత్ర్యోద్యమమును వెన్నులో బొడుచుటకు కమ్యూనిస్టుపార్టీ గావించిన విఫల ప్రయత్నము అందరికిని తెలిసియేయున్నది. వారికి తమ దేశ ప్రయోజనాలకన్న తమకు గురుపీఠాలైన విదేశాల ప్రయోజనాలే యెక్కువ ముఖ్యమను సత్యము అనేక పర్యాయములు ఋజువగుచున్నది. దేశ సమస్యలమీద, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఆలోచించి నిర్ణయాలు దీసికొనుటలవాటు కమ్యూనిస్టులకు లేదను సంగతి వారి చరిత్ర ఉద్ఘోషించుచున్నది. రష్యా ప్రతిపాదించు సూత్రాలు, చైనా రూపొందించు సిద్ధాంతాలు వారికి మార్గదర్శకములుగా నున్నంత కాలము వారికి భారత రాజకీయ రంగములో యేవిధమైన స్థానము లభింపజాలదు. ఈనాటికిని యిన్ని పోరపాటులు గావించిన తరువాతగూడ కమ్యూనిస్టులకు జ్ఞానోదయము కలుగకపోవుట అత్యంత సంతాపకరమైన సంగతి.

ఇండియా- చైనా సరిహద్దు వివాదములో చైనా వాదమును సమర్థించుచు భారత కమ్యూనిస్టులు రహస్యముగా ఉత్తర సరిహద్దులలో ప్రచారము జరుపుచున్న మాట వాస్తవమేనని భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించియున్నారు. ఇందుకు మూడు ఉదాహరణములను గూడ శ్రీ నెహ్రూ పేర్కొనినారు. కమ్యూనిస్టుల జాతి వ్యతిరేక ప్రచారమునకు సంబంధించిన వార్తలు ఢిల్లీ పత్రికలు వివరముగా ప్రకటించినవి. విదేశ అనుకూల ప్రచారము మిక్కిలి అక్రమమైనదనియు, తీవ్రమైనదనియు, యిటువంటి కార్యక్రమాలను కొనసాగించుట సరియైన పద్ధతి కాదనియు దేశములోని అన్ని పక్షాలు అంగీకరించినప్పటికిని కమ్యూనిస్టుల విధానాలలో మార్పు రాకపోవుట విచారకరము. పార్లమెంటులో కమ్యూనిస్టు ప్రతినిధులు గావించుచున్న ప్రసంగాలలో చైనా దురాక్రమణనుగూర్చి పల్లెత్తి ఒక మాటయైనను చెప్పకపోవుట గమనించదగిన విషయము. కమ్యూనిస్టుపార్టీ తీర్మానాలుగూడ యీ సందర్భమున సందిగ్ధముగా నున్నవి. స్వదేశ సరిహద్దులమీద దురాక్రమణ జరిగినప్పుడు ఆ దురాక్రమణ గావించిన దేశముపై నసానుభూతిగలవారిని, వారి చర్యలను యెంతమాత్రము సహించుటకు వీలు లేదు. భారత ప్రభుత్వము యీ విషయమై గట్టిగా వ్యవహరించవలసి యుండును.

కంపెనీ లా సవరణ

ఆమోదించాల్సిందిగా నెహ్రూకు రాజాజీ విజ్ఞప్తి

బరోడా, నవం 22

పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే నిమిత్తం రాజకీయ పక్షాలకు విరాళాలు యివ్వరాదన్న కంపెనీ లా సవరణను ఆమోదించాలని ప్రధాని నెహ్రూను స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీమాన్ రాజాజీ కోరారు.

ప్రజాస్వామ్యంలో అధికార పక్షానికి అలా విరాళాలు ఇవ్వడం దోపిడి వంటిదేనని ఆయన అన్నారు.

గతరాత్రి అజాద్ మైదానంలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీమాన్ రాజాజీ యీ మార్పు కూడా కాంగ్రెస్‌ను గెలిపించడమంటే ఆత్మద్రోహం కావించుకోడమేనని అభిప్రాయం వెల్లడించారు.

అకాలీ ఉద్యమ విరమణకు షరతు

సర్దార్ బలదేవసింగ్ మధ్యవర్తిత్వం ఒప్పుకోవాలట

న్యూఢిల్లీ, నవం 22

పంజాబీ సుబా సమస్యను గురించి మధ్యవర్తిత్వానికి మాజీ కేంద్ర రక్షణ మంత్రి సర్దార్ బలదేవసింగ్‌ను ప్రభుత్వం నియమించే పక్షంలో అకాలీలు తమ ఉద్యమాన్ని విరమిస్తారని శిరోమణి అకాలీదళ ప్రధాన కార్యదర్శి సర్దార్ గోపాల్ సింగ్ ఖోమి నిన్న ఒక ప్రకటన చేశారు.

అకాలీల ఉద్యమం సందర్భంగా అరెస్టయిన ఖోమీ పెరోల్ మీద విడుదలయ్యారు.

భద్రాచలం వెళ్ళే యాత్రికులు

హైద్రాబాద్, నవంబర్ 21

వచ్చే వైకుంఠ ఏకాదశి పండుగకు భద్రాచలం వెళ్ళే యాత్రికులు, అక్కడకు చేరగానే సమీపంలో వున్న ఆసుపత్రిలో కలరా, మశూచి నిరోధక టీకాలు ఉచితంగా వేయించుకోవలసిందిగా కోరబడుతున్నారు. ఇందుకై తగిన ఏర్పాట్లు చేయబడ్డాయి కూడా.

3 వై. డి. సి.

బి.ఏ; బి.ఎస్సి; బి.కాం. ఫలితాలు

హైద్రాబాద్, నవంబరు 22

ఉస్మానియా విశ్వవిద్యాలయం 3 వై.డి.సి. బి.ఏ; బి.ఎస్సి; బి.కాం. పరీక్షల ఫలితాలు ఈ దిగువ ఇవ్వబడుతున్నాయి:

బి.ఏ (3వైడిసి)

ప్రథమ పరీక్ష పార్టు 1

ప్రథమ: 2196 (సయ్యద్ నసీరుద్దీన్)

ద్వితీయ: 1268 96 1819 1981 2142 66 71 76 2223 82 84 98 99 2302 6 53 59 63 70 75

తృతీయ: 1135 59 1204 54 72 97 1303 42 59 79 1401 7 18 1507 15 38 69 76 92 95 1615 16 28 60 69 72 73 74 86 1705 13 34 51 94 95 97 98 99 1801 2 8 10 42 43 51 54 62 65 1900 18 26 34 41 50 2019 34 44 47 50 52 2102 24 35 36 44 45 46 47 48 53 55 59 68 73 78 80 88 98 2200 2 3 5 10 13 16 21 32 36 73 74 75 76 77 78 79 86 90 91 95 2304 8 10 11 13 15 18 19 21 24 26 32 34 35 36 37 38 40 41 42 43 44 45 46 50 51 54 55 56 57 58 60 64 65 66 68 69 71 76 77 78 80 81 82 83.

ఇంగ్లీషుమాత్రం ప్యాసైనవారు: 1126 29 32 34 38 41 42 43 44 46 47 51 53 54 56 65 67 76 77 84 88 89 91 93 94 97 1200 1 6 7 14 15 18 33 50 52 53 55 65 66 69 75 82 88 89 93 94 98 99 1300 2 10 11 12 13 22 24 28 31 32 33 34 43 44 46 47 48 49 51 52 54 57 67 73 74 77 81 85 86 87 88 89 91 93 94 99 1404 5 6 9 11 14 15 17 19 20 22 27 31 37 43 52 55 [illegible] 57 59 60 64 65 69 73 [illegible] 78 79 80 85 88 89 91 92 94 96 99 1500 4 9 11 17 18 20 22 23 24 25 27 29 31 32 35 39 40 44 49 51 55 57 60 62 63 64 68 74 75 77 78 79 81 82 84 85 89 93 97 98 99 1601 4 6 8 10 12 17 18 19 20 21 23 26 27 34 35 37 40 43 44 46 47 52 56 61 62 66 67 76 77 78 79 81 83 85 87 88 90 93 96 97 1704 7 8 12 14 15 16 18 20 21 22 25 26 32 36 38 39 41 42 43 44 57 63 64 72 73 76 77 80 81 87 88 90 91 92 93 1803 9 12 13 14 17 23 24 25 26 27 29 30 31 33 36 44 47 48 50 52 53 55 58 59 61 64 69 71 74 75 80 83 85 86 87 89 90 92 1902 11 21 22 23 25 27 28 31 35 36 37 39 42 43 47 49 54 55 59 62 72 75 79 82 83 88 90 93 96 98 2007 8 16 17 20 23 25 28 30 31 35 39 40 43 45 64 72 74 76 78 85 86 97 2107 9 10 11 12 19 30 32 33 61 2293 2347 48 67.

సెకండ్ లాంగ్వేజిలో మాత్రమే నెగ్గినవారు: 1130 45 49 57 63 72 1205 8 9 13 24 27 30 41 49 51 92 1309 14 19 30 38 39 61 78 80 84 1408 16 39 48 70 1528 37 42 50 56 65 66 67 87 1603 13 54 58 63 68 75 1709 23 27 28 29 30 31 55 61 82 1806 11 16 21 22 32 63 68 1901 15 16 30 32 48 52 73 2015 32 38 49 53 59 60 61 73 91 2101 5 20 29 34 37 38 39 41 43 49 50 52 54 57 65 67 69 70 72 74 75 77 81 82 83 85 86 87 89 90 91 92 93 94 95 97 2201 8 11 12 14 19 22 24 25 26 27 29 33 34 37 38 41 42 43 45 46 47 48 49 50 51 53 54 55 56 57 58 59 60 61 62 63 65 66 67 68 70 71 72 80 81 83 88 94 96 2300 1 3 9 12 16 17 22 25 27 28 33 39 49 62 73 74 79 85 86.

బి. ఏ. (ఫైనల్-పార్టు 1)

ప్యాసైనవారు: 839 65 84 921 89 1034 43 56 64 65 80.

పార్ట్ 2

ప్రథమ: 876 (వి. తిరుకామేశ్వరన్).

ద్వితీయ: 602 27 49 798 827 71 916 51 1035 60 61 85 93.

ప్యాసైనవారు: 583 88 89 90 91 96 98 600 1 3 4 6 12 13 14 15 17 20 29 32 33 34 36 47 53 54 70 72 73 75 76 77 78 79 85 91 92 95 96 701 2 8 10 11 12 15 19 23 26 29 33 35 43 46 56 60 63 66 77 79 80 82 88 94 95 802 4 10 15 17 18 28 38 46 49 55 56 58 61 62 63 73 82 83 94 95 96 901 2 7 8 11 12 25 38 42 45 46 47 48 49 53 55 56 57 58 59 60 61 64 67 71 72 73 74 75 80 81 84 88 90 92 96 97 99 1002 3 4 13 16 19 21 24 26 36 42 46 48 50 54 57 59 69 72 78 81 84 89 96 1101 మరియు 3.

బి.ఎస్సి. [3. వై. డి.సి.]

ప్రథమ పరీక్ష - పార్టు 1

ప్యాసైనవారు: 2433 39 2515 27 44 87 2693 2708 51 54 57 2841 47 60 2947 77 3026 31 32 40.

ఇంగ్లీషులో నెగ్గినవారు: 2401 3 5 11 13 14 40 46 49 50 53 54 56 57 59 60 61 64 67 68 75 79 90 92 93 95 2500 2 10 13 20 23 24 25 26 28 31 32 33 34 35 37 39 40 45 46 54 60 62 63 65 66 67 68 75 76 80 81 86 89 93 94 95 97 98 2607 12 14 19 24 27 29 35 39 42 51 64 66 67 69 74 78 83 89 92 97 99 2700 1 2 3 5 9 15 22 24 25 29 40 41 44 46 47 49 52 53 55 56 61 62 66 67 70 87 89 94 2801 2 3 12 13 14 15 18 22 25 29 30 31 33 36 38 39 40 43 48 49 55 58 59 61 65 69 76 78 82 90 91 95 96 99 2903 4 13 16 20 22 26 28 33 35 40 42 48 51 59 61 69 71 74 76 80 82 83 85 88 90 3000 1 6 10 12 16 17 మరియు 18.

సెకండ్ లాంగ్వేజిలో నెగ్గినవారు: 2408 30 31 34 38 41 43 91 94 97 2506 16 51 56 57 72 78 82 85 88 2610 17 32 61 65 84 2711 12 16 17 20 30 34 36 37 38 43 59 64 65 69 83 2832 35 46 51 57 71 2910 12 21 36 38 86 95 3027 28 29 30 35 36 మరియు 41.

3033 మరియు 3034 వారి ఫలితాలు సీలిపి వేయబడినవి.

ఫైనల్—పార్టు 1

ప్యాసైనవారు: 27 88 165 265 మరియు 71.

పార్టు 2

ద్వితీయ: 71 89 90 96 120 46 80 233 38 43 58 60 మరియు 68.

ప్యాసైనవారు: 1 5 6 14 15 17 24 28 30 33 40 42 44 53 54 58 62 64 66 68 69 70 73 76 78 82 93 95 109 19 22 24 26 43 45 52 54 71 73 77 81 82 83 87 88 89 91 92 94 200 8 10 11 14 17 25 27 30 31 34 37 51 62 66 మరియు 78.

బి.కాం [3 వైడిసి]

ప్రథమ ఫరీక్ష-పార్ట్ 1

ద్వితీయ: 3178 3332 40.

ప్యాసైనవారు: 3051 66 94 3109 71 3234 42 43 60 67 69 70 78 79 80 83 3330 34 37 42 43 44 46 49 52 55 57 59 62 64 66 68 80 81 82 84.

ఇంగ్లీషులో ప్యాసైనవారు: 3050 52 56 58 60 69 74 76 77 86 89 92 97 3101 6 8 13 15 17 19 21 22 26 32 37 40 47 48 49 52 53 55 56 57 60 61 63 65 67 69 70 72 75 77 79 80 84 87 88 89 91 93 94 96 98 3201 5 6 9 14 15 16 17 18 21 22 24 25 26 27 29 31 32 35 36 37 40 41 44 46 51 52 54 55 57 71 72 81 84 85 86 87 89 92 99 3301 8 12 16 17 18 21 23 24 26.

సెకండ్ లాంగ్వేజిలో నెగ్గినవారు: 3070 71 73 81 93 3104 5 7 23 33 43 45 81 85 92 3210 19 33 48 50 61 62 77 82 97 98 3322 33 36 39 45 47 53 54 56 58 61 63 65 67 70 73 74 75 76 77 78 79 83 86 89 90 91.

ఎ. బి. గ్రూపుల్లో ప్యాసైనవారు: 3097 3102 14 20 28 36 3229 35 51 57 67 69 3312 14 20 22 23 26 40 42 43 57 61 62 64 73 82 84.

గ్రూపు "ఏ" లో నెగ్గినవారు: 3053 67 68 69 84 88 96 3110 12 18 19 22 27 29 31 33 38 46 47 48 54 55 56 63 69 70 77 85 87 3201 5 13 14 20 24 30 40 59 63 79 84 88 91 3305 8 9 16 27 58.

గ్రూపు "బి" లో నెగ్గినవారు: 3050 60 81 86 87 90 91 95 98 3100 7 24 34 37 39 41 72 79 82 83 84 88 90 91 94 99 3200 7 9 15 17 18 25 28 33 60 61 65 66 74 83 85 86 98 3303 4 13 25 28 39 46 49 52 53 55 59 63 65 66 68 69 71 75 76 81 85 86.

ఫైనల్ - పార్టు 1

ప్యాసైనవారు: 405 6 10 13 64 మరియు 546.

ఇంగ్లీషులో నెగ్గినవారు: 292 96 307 16 46 55 58 60 62 63 64 69 77 78 91 95 99 401 9 37 39 41 43 44 46 50 62 66 73 74 93 95 99 503 5 9 21 25 28 32 33 36 42 51 52 53 54 58 67 మరియు 68

సెకండ్ లాంగ్వేజిలో నెగ్గినవారు: 314 19 407 14 58 98 513 20 24 37 38 మరియు 47.

పార్టు 2

ద్వితీయ: 321 98 453 మరియు 506.

ప్యాసైనవారు: 296 99 305 9 10 13 17 24 31 34 35 44 46 47 48 49 50 52 55 56 57 59 61 64 73 79 80 83 85 91 97 403 4 6 7 8 10 14 15 18 21 23 29 33 37 44 45 46 52 54 61 69 72 73 76 80 84 88 91 94 96 500 1 2 11 16 18 24 26 27 30 31 32 35 40 41 42 44 48 54 55 56 57 60 65 69 72 మరియు 76.

(స్థలాభావమువల్లఆయాగ్రూపుల్లో సబ్జెక్టుల్లో మాత్రమే నెగ్గినవారి వివరాలు ఇవ్వబడలేదు-సం॥)

కామర్స్ డిప్లొమా

తృతీయ; 13 16.

బ్యాంకింగ్ డిప్లొమా

తృతీయ: 33 39 40 41.

34 అభ్యర్థి ఎకనమిక్స్ లో తప్పారు.

బెరుబరి మార్పిడి వ్యవహారం

రాష్ట్ర శాసనసభలు ఆమోదించ వలసినకట్టుబాటులేదని నెహ్రూ

న్యూఢిల్లీ, నవం 22

ఇండియా పాకిస్తాన్ ప్రధాన మంత్రుల ఒప్పందంప్రకారం ఇండియా నుండి కొన్ని ప్రాంతాలను పాకిస్తానుకు మార్చేవిషయంలో రాష్ట్రశాసన సభల ఆమోదం పొందాలన్న రాజ్యాంగపు కట్టుబాటు ఏమీలేదని యీవేళలోకసభలోప్రధానినెహ్రూ, హోంమంత్రి శ్రీ పంత్‌లు స్పష్టపరిచారు.

బెరుబరి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు మార్చేవిషయమై కేంద్రానికీ, పశ్చిమ బెంగాల్‌కు మధ్య అభిప్రాయభేదాలు ఉన్నాయంటూ అదిఆధారంగా తేలిన ఒక వాయిదాతీర్మానంపై ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ఆ భేదాలు ఏమైనా ఉన్నప్పటికీ తీవ్రమైనవి కావన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ రాయ్ యీ మార్పిడిని తమ అసెంబ్లీ ఆమోదించాలని ప్రకటించినట్లు పత్రికల్లో పడిందనీ కాని అభిప్రాయం సరికాదనీ నెహ్రూ తెలిపారు.

స్పీకర్ వాయిదా తీర్మానాన్ని త్రోసివేశారు. బెరుబరి మార్పునకు గాను సాధ్యమైనంత వరకూ యీ సెషన్‌లోనే శాసనం తేబడుతుందనీ డా॥ రాయ్ లేఖకు తాను యీవేళ జవాబు పంపుతున్నానని కూడా నెహ్రూ అన్నారు.

సిటీ గంగపుత్ర సంఘ మహాసభ డిసెంబరు 4న జరుగుతుంది.

ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టం

సవరించాలని చర్చాగోష్ఠి సిఫార్సులు

హైద్రాబాద్, నవం 22

ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టాన్ని మరింత సమర్థంగా సులువుగా అమలు జరపగలందులకై చట్టాన్నీ, నిబంధనలనూ తగు విధంగా సవరించాలని ఆహార పదార్థాల కల్తీ నివారణపై జరిగిన అఖిల భారత చర్చాగోష్ఠిలో సిఫార్సు చేయబడింది.

జయపూర్‌లో ఇటీవల ఆరోగ్య మంత్రులసమావేశంలో చేసిన తీర్మానాన్ని అనుసరించి చట్టాన్ని సవరించాలని కూడా చర్చాగోష్ఠి సిఫార్సు చేసింది. చట్టం క్రింద తొలిసారానికి కనీసం రూ. 500 జరిమానా విధించాలనీ, స్థానిక సంస్థలు మునిసిపాలిటీల క్రింద పనిచేసే ఆహార ఇన్‌స్పెక్టర్లు సర్వీసును రాష్ట్ర ప్రభుత్వాధీనం చేయాలనీకూడా ఆరోగ్య మంత్రుల సమావేశంలో చేసిన తీర్మానం సూచిస్తోంది.

వైద్య సర్వీసుల డైరెక్టరు జనరలు లెఫ్టినెంట్ కర్నల్ వి. శ్రీనివాసన్ అధ్యక్షతన ఐ. ఎమ్. ఏ. హాలులో 3 రోజులుగా జరుగుతున్న చర్చాగోష్ఠి నిన్నటితో సమాప్తం అయింది. ఆహార పదార్థాల కల్తీ నిరోధక చట్టానికి సంబంధించిన చర్చాగోష్ఠి ఇంకా అనేక ఇతర సిఫార్సులుకూడా చేసింది.

చట్టంలోని నిబంధనలను అమలు జరపడానికి ఏర్పాటుచేసిన యంత్రాంగం ఎంతవరకు పటిష్ఠమైనది సమర్థమైనది ఈ మొదలైన విషయాలను పరిశీలించే నిమిత్తం ఒకసంఘాన్ని నెలకొల్పాలని చర్చాగోష్ఠి సూచించింది. ఆహార పదార్థాలకు నిర్ణయించే ప్రమాణాలు, కేంద్ర ప్రభుత్వం శాలూకు వివిధ మంత్రిత్వశాఖలు జారీచేసే నిబంధనలు సమన్వితమై ఒకే విధమైనవిగా ఉండాలనికూడా చర్చాగోష్ఠి సూచించింది.

చట్టం సక్రమంగా అమలు జరుగుతున్నదీ లేనిదీ అడపా దడపా తనిఖీ చేసేందుకు మాండలిక నలహా సంఘాలను నెలకొల్పడానికిగల అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించాలనిసూచించింది.

ప్రతి రెండ్లకొకసారి సమర్థులైన అధికారులు చట్టాన్ని అనుసరించి రూపొందించిన ఆహార పదార్థాల ప్రమాణాలను సమీక్షిస్తూ ఉండాలి.

అన్ని హంగులూగల ప్రయోగ కేంద్రం ప్రతి రాష్ట్రానికి కనీసం ఒకటైనా వుండేందుకు రాష్ట్రాలలో ప్రయోగ కేంద్రాల సంఖ్యను పెంచాలనీ, అమలు సిబ్బందికి శిక్షణ నిమిత్తం సరిపడ్డ శిక్షణ కేంద్రాలు నెలకొల్పాలనీ, ఆ కేంద్రాలకు వంపే సిబ్బందికి స్వల్పకాలిక శిక్షణ తరగతులు నిర్వహించాలనీ సిఫార్సు చేశారు. అదనపు ఆహారవస్తువుల వాడకాన్ని సమీక్షిస్తూ వుండాలనీ. ఆహారవస్తువులకు రంగులు వాడకం ఆహారవిజ్ఞానమూ. వాడకంవార్ల ఆకర్షణలనుబట్టి పరిమితం చేయాలనీ, ఆరోగ్య భద్రత, తేలికగా గుర్తించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొనాలనీ, ప్రజలలో యీ విషయాలను ప్రచారం చేయడానికి రాష్ట్రస్థాయిలో సలహా సంఘాలను నెలకొల్పాలనీ కూడా సిఫార్సు చేశారు.

తృణధాన్యాలూ, పప్పుధాన్యాల విషయంలో కనీస ప్రమాణాలను గురించి ఏకాభిప్రాయం కుదరలేదు. వాణిజ్య ప్రతినిధులు ప్రమాణాలుండరాదనీ, ఏకగ్రీవంగా తేలియజేశారు. ఇతర ప్రతినిధులు కనీస ప్రమాణాలుండాలనీ, వర్తక ప్రతినిధులతో సంప్రతించి నిర్ణయించారు.

తృణధాన్యాలు, పప్పువస్తువుల రక్షణకు క్రిమిసంహార కౌషధాలు. తెగుళ్ల నివారణ ఔషధాలు వాడకం ప్రవీణుల సలహా తీసుకున్న తర్వాతే ప్రభుత్వం అనుమతించాలని, పప్పు వస్తువులకు రంగులు వేసే ఉత్పత్తిదార్లపై తీవ్ర చర్య తీసుకోవాలనీ సిఫార్సు చేశారు.

నూనెలు, కొవ్వు పదార్థాల విషయంలో పైచట్టంలోని 18వ సెక్షను మేరకు నూనెలను కొవ్వు పదార్థాల వినియోగం గురించి పరిశీలన జరపాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ప్రస్తుతం మాదిరిగా కల్తీ కలిపిన అట్టి నూనెలనూ, క్రొవ్వు వస్తువులనూ నాశనం చేయరాదని, అవి తిరిగి మార్కెటులోకి వచ్చే ప్రమాదం లేకుండా పరిశ్రమలోగానియితరతా గాని వాడకచేయాలని సిఫార్సు చేశారు.

ఐస్‌క్రీమును గురించి కొంత చర్చ జరిగింది. ఐస్‌క్రీము విషయంలో-ప్రస్తుత ప్రమాణాలు చాల పెచ్చుగా వున్నాయనీ, పాలలో కొవ్వుపాలు తక్కువగా వున్నందున ఆ ప్రమాణాలకు తిసుకురావడం కష్టమనీ తెలియచేశారు. చాలా దేశాలలో యించుమించు పూర్తిగా శాకతైలాలతోనే ఐస్‌క్రీమునుతయారుచేసారనీనూచించబడింది. ఈ దృష్ట్యా, ఐస్‌క్రీము తయారికి రెండు ప్రమాణాలుండాలని యీ గోష్ఠి సిఫార్సు చేసింది. పాల క్రొవ్వుతో తయారుచేసే ఐస్‌క్రీంకు ఒక ప్రమాణం, శాకతైలాల క్రొవ్వుతో తయారుచేసే ఐస్‌క్రీంకు మరొక ప్రమాణమూను. అయితే, ఆ పేకెట్లపై "పూర్తిగా శాకతైలాల క్రొవ్వు" తోనే తయారు చేయబడిందని పేర్కొనాలి. ఇందుకు రసాయనికి తక్కువ కాకుండా క్రొవ్వు వుండవచ్చు.

రొట్టెలకు వ్రాసే వెన్నకూ, వంటకు ఉపయోగించే వెన్నకూ రెండు ప్రమాణాలు రూపొందించేటప్పుడు, వాటిని బంగీ కట్టేటప్పుడు జాగ్రత్త వహించాలనీ, బంగీలపై తగు గుర్తులు వేయాలనీ సిఫార్సు చేయబడింది.

దేశంలో యిలాంటి గోష్ఠి జరగడం యిదే ప్రథమం; ఈ సమావేశానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ శాలూకు ఉన్నతోద్యోగులు హాజరయ్యారు. వారిలో ఆ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ బి. ఆర్. టాండన్, ఐ. సి. ఎస్. వైద్యశాఖ డైరెక్టరు జనరలు, లెఫ్టినెంట్ కర్నల్, వి. శ్రీనివాసన్, డెప్యూటీ డైరెక్టరు జనరలు, డాక్టర్ వై. కె. సుబ్రహ్మణ్యం హోదాలైన అధికారులలో బొంబాయిలోని వనస్పతి ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి, డాక్టర్ జె ఎస్. కౌక్, హైద్రాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షులు, శ్రీ కొత్తూరు సీతయ్య, గుంటూరు, తెనాలిలోని నేతివర్తకుల ప్రతినిధులూ వున్నారు.

ఈ గోష్ఠిలో సౌహార్ద వాతావరణంలో చర్చలు సాగినందుకుగాను కేంద్ర వైద్యశాఖ డైరెక్టరు జనరలు లెఫ్టినెంట్ కర్నల్ వి. శ్రీనివాసన్ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.

ఈ గోష్ఠికి ఉత్తమ యేర్పాట్లు చేసినందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యశాఖ డైరెక్టరు, డాక్టర్ సి. ఆర్. నాయుడుకు ఈ గోష్ఠి తరపున డాక్టర్ వై. సుబ్రహ్మణ్యం ధన్యవాదాలు తెలిపారు.

కౌలుదారీ బిల్లు

సంయుక్త సెలక్ట్ కమిటీ సమావేశం

హైద్రాబాద్, నవంబర్ 21

1960 వ సం. పు ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లుకు సంబంధించిన సంయుక్త సెలక్ట్ కమిటీ మరునటి సమావేశం హైద్రాబాదు, పబ్లిక్ గార్డెన్స్‌లో జూబిలీ భవనాలలోని కౌన్సిల్ హాలులో లోగడ ప్రకటింపబడినట్లుగా నేడుగాక నవంబరు 30 వ తేదీ సాయంత్రం 3 గంటలకు జరుగుతుంది. ఈ బిల్లుకు సంబంధించిన వివిధాంశాలను యీ సమావేశంలో విపులముగా చర్చిస్తారు. చర్చలు ముగిసే వరకూ యీ కమిటీ సమావేశాలు జరుగుతాయి.

నాగ విద్రోహులచర్యలు

ఈమధ్య కొద్

మరుగుపడిన మాణిక్యాలు 1

రాజాబహిరీ పామ నాయక భూపాలుడు

పదునేడవ శతాబ్దము నాల్గవ పాదమున నురపుర సంస్థానము నుత్తరోత్తరవోపేతముగా పాలించినవాడు రాజాబహిరీ పామనాయక భూపాలుడు. తరువాతి విరుద విభ్రాజితుడైన రాఘవ భూపాలుడు. తతడు పీతాంబర నాయక పౌత్రుడు; రమణ భూపాల పుత్రుడు; లక్ష్మమాంబా గర్భనిధి పీచీమతల్లి రాజా సుధాకరుడు. ఈ నురపురము పక్కే తరువాత షోరాపురమని పేరు కల్గెను. ప్రస్తుతమిది గుల్బర్గా జిల్లాలో నున్నది (లక్ష్మణరాయ వ్యాసావళి పుట 88). నురపురమును బేడరు (నిర్బయు)లను తెలుగు నాయకులు పరిపాలించిరి. ఈ బేడరులు తొలుత అనాగరకులు. మైసూరునందలి రత్నగిరి దక్షిణ మహారాష్ట్రమును పీరియాదిమని వాసపుట (శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయ రజతోత్సవ సంచిక. పుట 55) ఈ రాజన్యులందు కడపటివాడు బాలుడుగా నున్నప్పుడు కల్నల్ మెడోస్ సంస్థానాధికారిగానుండి రాజకుమారుడు పెద్దవాడైన తరువాత క్రీ. శ. 1858 లో వారికిని సంస్థానమునప్పగించెనట. ఈ రాజు 1857 లో జరిగిన విప్లవమున పాల్గొనుటచే వారికిని తొలుత మరణదండనము విధింపబడి హైదరాబాదులో బంధింపబడెను. పునర్విచారణమున బదేండ్ల కారాగారవాసము విధింపబడి రాయపేలూరునకు పంపబడెను. మార్గ మధ్యమున నీ దేశభక్తుడు ఆత్మహత్య గావించుకొనెను. ఈ మహా విప్లవమునకు విజిగీషువారికి భవ పాహాయ్యు నొనర్చిన ఫలితముగా నురపుర సంస్థానము నిజాము సర్కారు వారి పరమ్కాను. నురపుర సంస్థానాధీశ్వరుల వంశీయులిప్పటికిని కలరట.

ఇట్టి వంశమున బుట్టిన పామనాయక భూపాలుడు కూడ శత్రుభయంకరుడు; ఢిల్లీ సామ్రాజ్యమునకు ప్రక్కలోని బల్లెమై పరగినవాడు. పామనాయక భూపాలుడు "పరమ భాగవత భక్తి తాత్పర్య నిర్ణయుడు" తతని శాలువనే నుపసిద్ధ కవి పండితులగు శ్రీమత్తిరుమల బుక్కపట్టణం అణ్ణయ్య దీక్షితులవారును, శ్రీమన్నిగమాంత దేశికుల యపరనామధారులగు భావింపబడిన శ్రీమత్తిరుమల బుక్కపట్టణం శ్రీనివాస మహాదేశికులవారు వను సోదరులు ధర్మపరాయణులు నురపురమునకువచ్చి రాజసురుపుత్రులై యుండుటనే స్థిరపడిపోయిరి. ఈ అణ్ణయ్య దీక్షితులవారి కుమారులే యాచార్యరత్నమున తమ విజయ దుందుభులు ప్రకటించిన కిరీటి వెంకటాచార్యులవారు. ఈ ముగ్గురి చిత్రములును వీరికి సంబంధించిన వివరములును కీ. శే. నూరవరం ప్రతాపరెడ్డిగారు సంపాదించిన "గోలకొండ కవుల సంచిక"లో కలవు. పామనాయకుడు కవి పండిత పోషకుడే కాక స్వయముగా పండిత కవి. తతడు భార్గవ పురాణమును వైష్ణవ ప్రబంధమును రచించెను.

భార్గవ పురాణము ఎనిమిది ఆశ్వాసముల గ్రంథము. వాగనగిరిలో వెలసిన వేణుగోపాలస్వామి నురపురాధీశ్వరులకు కులదైవతము. భార్గవ పురాణమీ వేణుగోపాలస్వామి కంకితముగా రచింపబడినది. గద్వాల సంస్థానాధీశ్వరులిటీవల తమ తాళపత్ర గ్రంథ భాండాగారమును ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారికిచ్చిరి. ఈ భాండాగారమున మరుగుపడియున్న మాణిక్యములందొకటి భార్గవ పురాణము. వైష్ణవ ప్రబంధమగుటచే మత ప్రాశస్త్యమును, మహాకవి నిర్మాణమగుటచే సాహిత్య ప్రాశస్త్యమును రాజకవి రచనమగుటచే చారిత్రక ప్రాశస్త్యమును ఈ విధముగా మూడు విశిష్ట గుణములు గల దీ భార్గవ పురాణము.

భార్గవ పురాణమందలి యితివృత్తము పన్నిద్దరాశ్వారుల చరిత్రము, కవికి స్వప్నమున భగవంతుడు సాక్షాత్కరించి ఏతత్కృతిరచనమున కిట్లు పురికొల్పినాడు.

చ॥ పరమ వివేకశీలుడవు బ్రాహ్మణ
పోషణ తత్పరుండవై
యరయుటయేను బ్రాహ్మణ ముఖాభి
పశాప్తి దనర్చుటున్కినిన్
పరమతి బ్రోవ నిచ్చటికి వచ్చినవాడను
నొక్క సూక్తి భా
వ్యరచన జేతు నీ కిపుడు బాలక
పామ ధరాధి పాలకా.

సీ॥ అస్మత్ప్రభావ మహానట్టి శ్రీవిష్ణు
పురాణంబు తెనుగున రసికులెన్న
కృతి రచింపుము పించి తతభక్తి
మాకంకితంబు చేయుము చిన ధన్యమతివి
యరయ పన్నిద్దరైనట్టి మద్భక్తుల
చరితంబు ఆంధ్ర భాషా ప్రబంధ
మునుజేసి మాకిష్టముగ సమర్పణము
పించినచో వృధివీ స్థలము న
సకలపుణ్యతరా(ఫలా)వాప్తిసంఘటించు
నీ కనుచు నురపుర వానుడై కడంగు
దేవుడా కృష్ణమూర్తి యదృశ్యుడౌట
మేలుకని మానసోత్సాహలీల దనర.॥

డా॥ బి. రామరాజు

"అమృత స్వరూపంబులును, నిరంతరంబులునునను భగవద్దాస్యభాక్కులైన యోగీశ్వరుల చరిత్రంబులు" విన గోరిన శౌనకాదులకు సూతుడీ కథలు చెప్పినట్లుగా నున్నది. బదరికాశ్రమమున నారాయణుడు నరునకు పినిని పినిపించెనని సూతుడీ కథలు శౌనకాదులకు వినిపించును. ప్రథమాశ్వాసమందలి ఱిణితివృత్తము భార్గవ పురాణోత్తర ఖండమందలి పంచమాధ్యాయమనియు, రెండవ యాశ్వాసము దశమాధ్యాయమనియు, మూడవ యాశ్వాసము పంచ దశాధ్యాయమనియు చతుర్థాశ్వాసము వింశతిమాధ్యాయమనియు, పంచమాశ్వాసము త్రయోవింశతిమాధ్యాయమనియు, షష్ఠాశ్వాసము అష్టావింశాధ్యాయమనియు, సప్తమాశ్వాసము త్రయస్త్రింశాధ్యాయమనియు, అష్టమాశ్వాసము దత్వారింశాధ్యాయంబనియు కథలు ముగించువప్పుడు ప్రతి యాశ్వాసము చివరన క్రమముగా చెప్పబడినది. ఆశ్వాసాంత గద్యములందాయా ఆశ్వాసములందున్న కథాదికములు సరళంగా పేర్కొనబడినవి. కవి విశిష్టాద్వైత సంప్రదాయమునకు చెందినవాడు గనుక మొదటి రెండు పద్యములందు నురపురమున వాగినగిరియందు వెలసిన వేణుగోపాలుని స్తుతియు ఆటు తరువాత అనంత, తార్క్ష్య, విష్వక్సేన, పంచాయుధ, ద్వాదశ సూరుల స్తోత్రములును ఒక్కొక్క పద్యమున పేరు పేరుగా చేసినాడు. తన స్వప్న వృత్తాంతమును ఆ స్థాన విద్వాంసులకు వినుపింప వారలు కవిని గొనియాడి ఆతని వంశావతారమును చెప్పి కృతి రచించి వేణుగోపాలున కంకితమిడుమని ప్రోత్సహింతురు. ఆటు తరువాత షష్ఠ్యంతములు చెప్పి కథను ప్రారంభించినాడు.

ఆస్థాన విద్వాంసుల నోట కవి పల్కించిన వంశావతారము వలన నురపురాధీశ్వరుల పరంపర మనకు తెలియవచ్చు చారిత్రక విశేషములందు ఒకటి. రామ భక్తుడగు గుహుని వంశమున బుట్టిన వీరి క్రమమీవిధముగా నున్నది. 1. నరసింహ మహీపాలుడు. 2. పడియరనాయకుడు. 3. కల్లమహీపల్లభుడు. 4. చిన హనుమధరణీశాంతుడు, 5. హోవి నాయకుడు. 6. పెదసోమ నాయకుడు. 7. ఎరసింగధరణీధవుడు. 8. మదిరి ధరాధ్యక్షుడు. 9. వీరజంపి నాయకుడు 10. బలెసోమ నాయకుడు. 11. పెద పామనాయకుడు 12. దేశాంబ జక్కభూవిభుడు, 13. గడ్డెపిడ్డ భూపాలుడు. 14. పెదపామధరణీపాలుడు. 15. పీతాంబరావనీపాలుడు. ఈ పీతాంబరావనీపాలునకు "సంతాన తరు, వంచక స్వరూపులగు పామ మహీధవ కృష్ణభూపాల, రమణధరణి రమణ, వాసుదేవాధిప, మహీపతులను నుతులు గల్గిరి". వీరిలో పెద్దవాడగు పామభూపాలునకు పిడ్డధాత్రి వర, వెంకటక్షోణిపులను తనయులిరువురుద్భవించిరి. మూడవవాడుగా పేర్కొనబడిన రమణధరణీ రమణునకు లక్ష్మమాంబయందు "రాఘవ భూపాలకాభిధానంబున గల్గినవాడీకృతికర్త పామనాయక భూపాలుడు. ఈతడు "దిగంత కీర్తి కాంతా మనోహరుడు", "సకల ధర్మ ప్రతిపాలకుడు". ఈతని "భుజాప్రతాప శిఖి శిఖా చరంచరల కహిత భూభృన్నికాయంబు కలభనిచయంబు మాడ్కి విలసిల్లె"నట.

ఆశ్వాసాంత గద్యములందు మరికొన్ని చారిత్రక విశేషములు కలవు. వ్యవహరించుచున్నవి. ఈ కామన్వెల్త్ ఫిలిం సప్తాహంలో ఇండియా, పాకిస్తాన్, ఆస్ట్రేలియా, కెనడా, సిలోన్, ఘానా, మలయా, న్యూజీలాండ్, దక్షిణాఫ్రికా, రోడీషియా, న్యాసాలాండ్‌లనుండి వచ్చిన చలనచిత్రాల్ని ప్రదర్శించారు.

బొంబాయిలోని ప్రభుత్వ ఫిలిమ్స్ డివిజన్ వారి పనిలో రెండు నిమిషాల పాటు జరిగే కృషిని చిత్రీకరించిన "టు మినిట్స్ స్టోరీ", "అపరేషన్ ఖెడ్డా" అను భారత ప్రభుత్వ చిత్రాలు సత్యజిత్ రాయ్ తీసిన "అపూర్ సన్సార్"లు ప్రదర్శించబడిన యీ సప్తాహంలో "జామర్" అను పాకిస్తానీ ఫీచర్ చూపారుకూడా.

మార్లిన్ మన్రో విడాకులు

హాలీవుడ్ రంగంలో రతీదేవిగా ప్రఖ్యాతికాంచిన 34 సంవత్సరాల అందాల తార మార్లిన్ మన్రో తన మూడవభర్త పులిట్జర్ బహుమతి గ్రహీత అయిన రచయిత ఆర్థర్ మిల్లర్ (45)కు విడాకులివ్వబోతున్నది.

ఈమధ్యనే మార్లిన్ మన్రో "ది మిస్ ఫిట్స్" అను వ్యంగ్య చిత్రాన్ని తీసింది. తన గాథే అందులోఉందా అనిపించేట్లు తీసిన ఆ చిత్రానికి సంభాషణలు వ్రాసినది భర్త ఆర్థర్ మిల్లర్ ఇతరి! వైవాహిక జీవితంలోనూ ఏ కలతలు వచ్చినా సంతానం పుట్టి ఉన్నట్లయితే వ్యవహారం విడాకులదాకా వచ్చేదికాదని "హాలీవుడ్ చలన చిత్రరంగ వివాహ వ్యవహారాల నిపుణులు" భావిస్తున్నారు. మార్లిన్ మన్రోకు మూడుసార్లు గర్భవిచ్ఛిత్తి అయి ఆరోగ్యంకూడా దెబ్బ దన్నదట.

ఈమధ్య "లెటజ్ మేక్ లవ్"అనే చిత్రంలో తనతో నటించిన ఫ్రెంచి నటుడు యెవ్ మాంటండ్‌ను మన్రో ప్రేమించిందన్న వదంతుల్ని మాంటండ్ స్వయంగా ఖండించాడు. ఆతని భార్య కూడా ఒక ఫ్రెంచి ఫిలిం నటి సిమోన్ సిగోరెట్.

మార్లిన్ మన్రో మొదట్లో ఒక లాస్ ఏంజిలిస్ పోలీస్‌మన్‌ను పెండ్లాడింది తరువాత ప్రముఖ బేస్‌బాల్ ఆటగాడు జోడిమ్మిగ్గోను వివాహమైంది. ఇప్పుడు విడాకులివ్వబోతున్న మూడోభర్త ప్రఖ్యాత రచయిత ఆర్థర్ మిల్లర్‌కు వెళ్లటి భార్యద్వారా ఇద్దరు పిల్లలున్నారు.

లండన్ ఉత్సవాలలో శ్రీ సత్యజిత్ రాయ్‌కి ప్రత్యేక బహుమతి ప్రదానం

భారతదేశం వాస్తవ స్వరూపాన్ని పాశ్చాత్య దేశాలు సరిగ్గా అవగతము చేసుకోడానికి సినిమాల ద్వారా శ్రీ సత్యజిత్ రాయ్ చేసిన కృషిని కృషిని క్రిందటి వారం లండన్‌లో ప్రశంసించారు. పథేర్ పాంచాలీ, అపరాజిత్, అపూర్ సంసార్ చిత్రములకు లభించిన ప్రత్యేక విన్నింగ్టన్ బహుమతిని శ్రీ సత్యజిత్ రాయ్ తరఫున భారత డిప్యూటీ హైకమిషనరు శ్రీ టి. ఎన్. కౌల్ స్వీకరించారు. రిచర్డ్ విన్నింగ్టన్ స్మారకంగా విన్నింగ్టన్ బహుమతిని మూడు సంవత్సరాల క్రిందట న్యూస్ క్రానికల్ పత్రిక ఏర్పాటు చేసింది. ఆ పత్రికలో సినిమా విమర్శకుడుగా చాలా కాలం పని చేశారు విన్నింగ్టన్.

జీవిత వాస్తవాలను మానవతా దృష్టితో సినిమాలలో చూపించడంలో శ్రీ సత్యజిత్ రాయ్ సామర్థ్యాన్ని బహుమతిని అందజేస్తూ శ్రీ బాసిల్ రైట్ ప్రశంసించారు.

క్రమబద్ధం చేసిన మనమార్లెట్లు: డాక్యుమెంటరీ

ఉత్పత్తిదార్లు - అమ్మకందార్లకు దళారీల వల్ల కలుగుతున్న ఖర్చు దుబారులు, నష్టాలూ క్రమబద్ధమైన మార్కెట్ల యేర్పాటుద్వారా వాటిని తొలగించడానికి జరుగుతున్న కృషి నవంబరు 18వ తేదీన విడుదల అయిన ఫిల్మ్స్ డివిజను తాలూకు "క్రమబద్ధం చేసిన మన మార్కెట్లు" అన్న డాక్యుమెంటరీలో వివరించబడింది. కొంతమంది వర్తకులు తూకపురాళ్లు, లెక్కల నిర్వహణ, ధరల నిర్ణయాల్లో రైతులను మోసగించడం కద్దు. వీటిని తొలగించడానికి క్రమబద్ధమైన మార్కెట్లను ఏర్పరుస్తున్నారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం ఏవిధముగా వస్తుందన్నదీ ఇందులో వివరించారు.

ముఖర్జీకి శ్రద్ధాంజలి: వార్తా చిత్రం

ఎయిర్ మార్షల్ ముఖర్జీ భౌతిక శాపశేషాలను ఢిల్లీకి తీసుకురావడము, పలువురు శ్రద్ధాంజలి ఘటించడం, శ్మశాన వాటికలో దహన సంస్కారాలకు సంబంధించిన దృశ్యాలు గత వారాంతంలో విడుదలయిన ఫిల్మ్స్ డివిజను వార్తా చిత్రంలో పొందుపర్చబడ్డాయి. భోపాలులో భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం, ఆనంద్‌లో పసిపిల్లల ఆహారాన్ని ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీ ప్రారంభం, న్యూఢిల్లీలో జాతీయ సైనిక విద్యార్థి దళోత్సవాలు, కలకత్తాలో శాంతి నిషేధన్, గురుదేవ్ టాగూరు భోటోల ప్రదర్శనం తాలూకు దృశ్యాలుకూడా ఆ చిత్రములో గలవు.

చిత్ర సమీక్ష: -

"మా సూమ్"

ఆదిబాల నేరస్తుల సంస్కరణాగృహం. క్రొత్తగా ఆగృహంలోనికి తేబడిన బాలుని "నీవు బూట్లు దొంగతనం ఎందుకుచేశావు, నీ తల్లిదండ్రుల పేరేమిటి?" అని ఆ సంస్కరణ గృహాధికారి ప్రశ్నిస్తాడు.

"నేనెవరైతేమీకేం? నేరంచేశాను. వేయాల్సిన శిక్షేదో వేయిందండి. నా తలిదండ్రుల పేరు ఊరుతో మీకు ప్రశక్తి ఏమిటి?" అని సమాధానం.

అధికారి బాలుని ధైర్యసాహసాలకు ఇచ్చిన సమాధాన ధోరణికి విస్తుపోయాడు. చెన్నపురిసలాంటి కఠినము కల్మషము ఎరుగని ఆ పసి మనస్సును బుజ్జగిస్తాడు. అక్కడినుండి కథ ఆరంభమవుతుంది.

జగ్గ పన్నెండేళ్ళ బాలుడు, ఆతనికి తమ్ముడు మున్ను, చిన్న చెల్లెలు ఉంటారు. వీరితండ్రి ఒకకాంపోజిటరు. వీరికుటుంబం తల్లి ఆస్పత్రిలో వీళ్ళ చిన్నతనంలోనే మరణిస్తుంది, తర్వాత తండ్రి తానుపనిచేసే ఆఫీసులో ఒక ప్రమాదానికి గురై మరణిస్తాడు. మరణశయ్యమీద జగ్గకు ఒక సందేశమిస్తాడు. "నీవుమహాపురుషుడు జన్మించిన రోజున పుట్టావు. ఆ మహాపురుషుడు "బాపూ" లాగే నీవు ఆదర్శమానవునివి, కావాలి. సత్యం నీతి నిజాయితీ గలిగి జీవించు. తమ్మునిని చెల్లెలును నీ చేతుల్లో పెడ్తున్నా. ఎట్లా పైకివస్తారో" అనివాపోతాడు.

స్వంత ఇల్లు తలిదండ్రులు లేని ఈ బాలురు పడుకోడానికి చోటులేక తినడానికి తిండిలేక ఎలా అవస్థపడింది. అట్టి కష్టాలలోగూడా "యాచించి జీవించం, కష్టించి పని చేసి నీతిగా బ్రతుకుదాం" అని ఎలా సంకల్పించినది చాలా హృదయంగమంగా చిత్రించబడినది. హృదయాన్ని కదిలించే సన్నివేశాలూ నవ్వుపుట్టించే సంఘటనలతో ముక్తసరిగా పాటలు జాల్లుఉన్నా చిత్రంచూచిన రెండున్నర గంటలసేపు ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చినది. బొంబాయి నగర వాతావరణం దీనిలో బాగా చూపబడింది. ఈ బాలుర విద్యాభ్యాసం వీరి చెల్లెలని కొసకు డాక్టరు ఆతనిభార్య చేరదీసి పోషించడంమున్న గడసరి స్వభావం జేబిలనటన ప్రేక్షకుల ఆకర్షించక మానవు. పాటలు మాటలు బాగున్నాయి. "హమ్ ఈక్ రా పోంమే చల్నా హై యహా గిర్నా హై ఫిర్ సంభల్నా హై" అనే పాట ఈచిత్రానికి మకుటాయమానమైనది. మిగతా మూడు పాటలుగూడా పాప్యులర్ సాంగ్స్. దీనిలో ప్రేమఘట్టాలు రాక్ ఎన్ రోల్ డ్యాన్సులు కాస్పించక పోయినా చిత్రం వినుగుజనించకుండా తుదివల్లా ప్రేక్షకుని ఆసక్తితో నుండుకులాగుకొని వెళ్లిన నీతిదాయకమైన చిత్రంఇది. ముఖ్యంగా పిల్లలు పెద్దలు చూడవలసిన చిత్రమిది. బానిమాపా ఫిల్మ్సు బొంబాయి రషీద్ మొహతా ఆండ్‌లో సికింద్రాబాదువారు అలంకార్ టాకీసులో దీని ప్రీవ్యూ ఇవ్వబడింది. సత్యన్ బోస్ చిత్రనిర్మాత. సరోష్ ఇరాని దర్శకత్వం వహించారు. అతీజ్ హనీఇరానీలు ప్రధాన భూమికల నిర్వహించారు. మిగతా నటులు గూడా వారివారిపాత్రల సమర్థంగానే నటించారు. సంగీతం రోలిన్ బెనర్జీ

చిత్రసీమ

హిందీ చిత్రంలో ఆంగ్ల నటి

చిత్ర రంగానికి కొత్త ముఖాన్ని పరిచయం చేస్తూ జోహార్ రంగు చిత్రం

"రాంరహీం రీటా" అనే సీరియస్ చిత్రాన్ని ప్రఖ్యాత అంతర్జాతీయ నటుడు, ఫిలిం మేధావి అను ఐ. ఎస్. జోహార్ రంగుల్లో నిర్మించబోతున్నాడు. ఈ చిత్రానికి కథ కూర్చింది, డైరెక్టు చేసేదికూడా తానే. డిసెంబరులో నిర్మాణము ప్రారంభమౌతుందనుకుంటున్న యీ చిత్రంలోని ప్రధాన భూమిక ఒక ఆంగ్ల నటి నిర్వహిస్తుందనీ, కొత్తవారిని అనేకుల్ని జోహార్ చిత్ర రంగానికి పరిచయం చేయబోతూ ఉన్నాడనీ అంటున్నారు.

జోహార్ ప్రప్రథమంగా తీసిన "చేతఖూఫ్" విజయం పొందడంతో వెంటనే తీయ లిచిన "ఆక్సిడంట్" చిత్రాన్ని వాయిదా వేసుకొని యీ "రాంరహీం రీటా" అనే సీరియస్ చిత్రాన్ని ప్రారంభించదలిచాడు.

జూరిచ్ స్టూడియోస్‌లో సుబోధ ముఖర్జీ చిత్ర నిర్మాణం

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల ధర్మమా అంటూ చిత్ర రంగంలో అంతర్జాతీయ దృష్టి ఎక్కువై విదేశాలలోకూడా ధనమార్జించేందుకు వీలైన చిట్కాను చిత్రాలలో ప్రవేశపెట్టడానికి నిర్మాతలు, దర్శకులు యోచిస్తున్నారు.

అలాంటి యోచన వల్లనే దర్శక, నిర్మాత సుబోధ్ ముఖర్జీ యీమాటు-

చారిత్రక పరిశోధనలకుపక్కన పెడుచునను తలంపుతో కొంత భాగమునుట్టంకింతును:

"ఇది శ్రీమద్రాజ గోపాలకృష్ణ కరుణా కటాక్ష పాత్రులబ్ధ పాండిత్య ధుర్యానవరతావనీ మండలా ఖండ సామ్రాజ్య ధారేయ స్వసమర్థతాకృత పటుతా ధనం ధనారావ విపరీత పతన క్రియా ఢిల్లికాధీశ దుందుభిధ్వాన కోలాహల హనుమద్ధ్వజాంక కనకదండీకృత హీరకలశీకృత సందీపిత ప్రతాప కీర్తిప్రభావ కోసల వంశ పయఃపారావార రాకానుధాకర పీతాంబర నాయక పౌత్ర రమణ భూపాలక పుత్ర లక్ష్మమాంబా గర్భ శుక్తి ముక్తాఫల రాఘవ భూపాయ శాభిధాన సౌందర్యజిత సుమసాయక బహురీ పామనాయక ప్రణీతంబైన శ్రీ మహాభార్గవ పురాణంబు నందు..."—

ఈ బేడరు నాయకులు బీజపూర్, గోల్కొండ నవాబులకు తోడుగా ఔరంగజేబుతో యుద్ధములు చేసినట్లు చరిత్రలు చెప్పుచున్నవి. నురపురమునకు రాజధానిని మార్చక పూర్వ మీబేడరులకు వాకిన్ ఖేడా రాజధాని. ఆ దుర్గమును 1704 లో ఔరంగజేబు జయించెనట. ఔరంగజేబు మరణానంతరము నాయకులు మరల వాకిన్ ఖేడాను వశపరచుకొనిరట. చరిత్రమందు కాననగు అంశములకును, పైగద్యమందలి "విపరీత పతన క్రియా ఢిల్లీశాధీశ" యను మాటకును గల సంబంధమును పరిశోధింపవలయును. గద్యమందలి మరియొక విశేషము కవి తాను కోసల వంశీయుడనని చెప్పుకొనుట. అవతారికలో కవి వంశావతారమును చెప్పినప్పుడుగూడ కోసల కులమనియున్నది. "భవదన్వయంబునకు ఆదిపురుషుండును శౌర్య విజిత గుహుండునువగు గుహుండు రామ తారక భక్తి హృదయావహుండగుట తద్వంశంబనేకశాఖాభేదంబుగా బాదుకొన నందలి కోసల కులంబునందు నరసింహ మహీపాలుండు" జన్మించినట్లుగానున్నది.

పామనాయక భూపాలుని కవిత్వమునకు మచ్చుగా నొక్క పద్యము నుదాహరించి ఈ పరిచయ వ్యాసమును ముగింతును.

మ॥ సురతత్త్వార్థ పరిష్కియాధిరతి
శుంభత్పాండ్య భూమండలే
శ్వర సద్వైష్ణవతా విధాయి
కరుణాంచద్భట్టపాదార్య సా
దర లీలా చిదచిద్విశిష్టమత సిద్ధాంత
స్ఫురద్దర్పణాం
తరవిద్యోది(తి)తదివ్య విగ్రహ
నమద్భక్తాదరానుగ్రహా.

ఇట్టి గ్రంథములు మరుగునపడిపోవుట మన దురదృష్టము.

(ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సౌజన్యంతో)

అంటే వచ్చే సంవత్సరం ప్రథమార్ధ భాగంలో తీయబోతున్న రంగుల చిత్రాన్ని స్విట్జర్లాండ్‌లోని జూరిచ్ స్టూడియోస్‌లో తీస్తారట. ఈ చిత్రములోకూడా విదేశీ తారాగణము కొంత ఉండవచ్చునని తెలుస్తున్నది. ప్రధాన పాత్రను సమ్మి కపూర్ ధరిస్తాడు. శంకర్-జైకిషన్‌ల సంగీతం ఉంటుంది.

ఇటీవల మలయాలంలోని సింగపూర్‌లోనే తీసి విడుదలైన "సింగపూర్" చిత్రం విజయవంతం కావడంవల్ల ప్రోత్సాహం పొంది యీ చిత్రాన్ని సుబోధ్ ముఖర్జీ జ్యూరిచ్‌లో నిర్మించదలిచాడని భావిస్తున్నారు.

"ప్యార్ కి ప్యాస్" రమేస్ ప్రదర్శన

భారతదేశంలో మొట్టమొదటి సినిమా స్కోప్ కలర్ పిక్చర్ "ప్యార్ కి ప్యాస్" రమేస్ సుయీమధ్య బొంబాయిలో ఆలిండియా న్యూస్ ఎడిటర్ల మహాసభ ప్రతినిధులకు ప్రత్యేకంగా చూపించారు. రమేస్ చూసినవారందరూ తాను ఒక జీవితాన్ని అనుభవించినట్లే భావించారుఅగాని తామేదో సినిమా చూస్తున్నామన్న భ్రమ పొందనే లేదట. సినిమాలోని ఘట్టాల ప్రభావం ప్రేక్షకులమీద చాలా నేపు పని చేసిందట. రమేస్ చూసిన యీ జర్మన్ లిన్సులు తాము దర్శకుడు మహేశ్ కౌల్‌ను చూడాలని కోరారు. అప్పుడు "ప్యార్ కి ప్యాస్" కొన్ని సెట్లమీద పని జరుగుతున్నది. వహీదా రెహమాన్, నిషి, శ్రీకాంత్ సెట్ మీద ఉన్నారు. సమర్థుడైన దర్శకుని ఆజమాయిషీలోని ఒక పసిపిల్ల కూడా బ్రహ్మాండమైన చిత్రంలో అద్భుతమైన సహజనటనను ప్రదర్శించగలుగుతుందని తెలుసుకొనడం ఒక విశేషం అని కొందరు వ్యాఖ్యానించారట.

చిత్రానికి సంభాషణలు పండిట్ ముఖురశర్మ, సంగీతం వసంత్ దేశాయి పాటలు భరత్ వ్యాస్ కూర్చారు.

అనుపమ చిత్రావారు తయారు చేస్తున్న యీ "ప్యార్ కి ప్యాస్" మూడుపాళ్ళు తయారైంది, బహుశా జనవరిలో ప్రపంచ కేంద్రాలన్నింటా విడుదల కావచ్చు.

చిత్రరంగ నటుడుగా రచయిత

బైరాగి అను కలం పేరుతో గ్రంథాలు వ్రాసిన యువబెంగాలీ రచయిత తరుణరాయ్ త్వరలో విశ్వభారతీవారి "పంక్తిలక్"అను చిత్రములో నటిస్తాడు. మంగళ్ చక్రవర్తి దర్శకత్వాన తయారయ్యే ఈచిత్రంలో విశాస్ రాయ్, శాశీబెనర్జీ, సంధ్యా రాయ్ మున్నగువారు నటిస్తారు.

జర్మనీచలనచిత్రోత్సవం

బొంబాయి, మద్రాసు, కలకత్తా, న్యూఢిల్లీల్లో మూడు వారాలపాటు జర్మనీ చలన చిత్రోత్సవాలు జరుగుతున్నాయి. పశ్చిమ జర్మనీనుండి వచ్చిన ప్రముఖ నటీనటులు యీఉత్సవంలో పాల్గొంటున్నారు.

ప్రఖ్యాత జర్మన్ నటుడు హార్స్ట్ బుక్లాజ్, ఇటీవల ఒక చిత్రంలో ఆతనితో కలిసి నటించి ప్రేమించి పెండ్లాడిన జర్మన్ అందాలనటి మిరియంబ్రూ, జర్మన్ చలన చిత్రరంగములో మెరుస్తున్న తారలు సాబిజా సెసెల్మన్, మారియాన్ కోచ్, జర్మన్ హాస్యనటుడు హీన్జ్‌రూమన్ మరో నటుడు హాన్స్‌బోర్గ్‌లే యీ సందర్భంగా ఇండియాకు వచ్చిన వారిలో ఉన్నారు.

కేంద్రాహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ "ది గాయల్ గేం" అను చిత్రంతో జర్మన్ చిత్రోత్సవాన్ని ప్రారంభిస్తున్నారు. బిమల్ రాయ్, పోరాబ్ మోడి, మహబూబ్ ఖాన్, పి. కె. భండార్కర్‌లు జర్మనీ ఫిలిం ప్రతినిధివర్గానికి గౌరవవిందులు చేస్తున్నారు. కలకత్తాలో సత్యజిత్ రాయ్ మద్రాసులో బి. నాగిరెడ్డి (ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) వారి గౌరవార్థం విందులేర్పాటు చేస్తారు.

ఈ చలన చిత్రోత్సవంలో వచ్చే కలెక్షన్లు బొంబాయి ఢిల్లీల్లో ప్రధాని జాతీయ సహాయతానిధికి, కలకత్తాలో గవర్నర్ ట్యుబర్‌క్లోసిస్ నిధి, మద్రాసులో గిల్డు సర్వీసు నిధికి ఇవ్వబడుతాయి.

కామన్వెల్తు ఫిలిం సప్తాహం

నవంబరు 7 వ తేదీనుండి 14 వ తేదీవరకు లండన్‌లో కామన్వెల్తు దేశాలనుండి పంపబడిన చలనచిత్రాలు ప్రదర్శించబడ్డాయి. ఈ కామన్వెల్తు ఫిలిం సప్తాహంలో ఇండియా, పాకిస్తాన్, ఆస్ట్రేలియా, కెనడా, సిలోన్, ఘానా, మలయా, న్యూజీలాండ్, దక్షిణాఫ్రికా, రోడీషియా, న్యాసాలాండ్‌లనుండి వచ్చిన చలనచిత్రాల్ని ప్రదర్శించారు.

బొంబాయిలోని ప్రభుత్వ ఫిలిమ్స్ డివిజన్ వారి పనిలో రెండు నిమిషాల పాటు జరిగే కృషిని చిత్రీకరించిన "టు మినిట్స్ స్టోరీ", "అపరేషన్ ఖెడ్డా" అను భారత ప్రభుత్వ చిత్రాలు సత్యజిత్ రాయ్ తీసిన "అపూర్ సన్సార్"లు ప్రదర్శించబడిన యీ సప్తాహంలో "జామర్" అను పాకిస్తానీ ఫీచర్ చూపారుకూడా.

హఠాత్తుగా ఎదురై నడిరోడ్డుమీద నిలేశాడు వాజమ్మ. నడిరోడంటే నడిరోడ్డు కాదనుకోండి; గంగాయాంభోధి అనే లక్షణ పద్ధతిని వర్తింపజేసి రోడ్డుప్రక్కన పేవుమెంటు మీద అనే అర్థం చెప్పుకోవాలి. ఫలానా రోడ్డుమీదుంది వాడి ఇల్లు అంటారు, అంటే రోడ్డుమధ్య ఉందనా? కాదు. రోడ్డుప్రక్కనే ఉందని అర్థం. అలాగే వాజమ్మ నాకేమందృష్ట్యా నడిరోడ్డు వంటి పేవుమెంటుమీదనే నన్ను ఆపేశాడు

ఒక్కసారి సినిమా తారడు చూసినట్లు అటూఇటూ చమక్కునచూసి తనకుడిచెయ్యిముక్కువద్దకు తెచ్చాడు. అందులో చూపుడువ్రేలు మధ్యవ్రేలు మినహాయించి మిగిలిన వ్రేళ్ళు మూశాడు. ముక్కుకొనమీద ఆ రెండు వేళ్లనూ జాస్పేపు నాట్యంచేయించాడు. (ఏమిటో సుమండి, అదినుండి కూడా మన కవిత్వాల్లో- ఆడవాళ్లు వాసినా మగవాళ్ళు వాసినా- స్త్రీలనువర్ణించడం అలవాటు చేసుకున్నారేగాని పురుషుల్ని వాళ్ళ అందచందాలను వర్ణించడం మీద బుద్ధిపోనివ్వలేదు. స్త్రీలనాసికైతే చంపకనాసిక అనేద్దుము. మరి వాజమ్మ తనవ్రేళ్లను ముక్కుమీద నాట్యం చేయించాడు అని అభిదాపద్ధతిన చెప్పాల్సివస్తున్న దేగాని అముక్కును ఉపమించడానికి కావ్యదృష్ట్యా ప్రయత్నించజాలక పోవడం ఒప్పుకోవాల్సిందే సుమండి!) అసిమ్మటనా రెండు కళ్ళకూ తనరెండువ్రేళ్ళను ఎదురుగా నిలిపి "ఊఁ కళ్ళుమూసుకొని ఏదో ఒకటి పట్టుకో" అన్నాడు వాజమ్మ. వాడు ఆరెండు వ్రేళ్లమీద ఏవిషయాల్ని ఆవాహన చేశాడో నాకు తెలియక పోయినా, కళ్ళుమూసుకొని ఎందుకుపట్టుకోవాలన్న ప్రశ్న నాలో ఉదయించింది. అయినా కళ్ళుమూసుకోడం అంతర్ముఖత్వానికి చిహ్నమనీ పైగా యీ భౌతికలోకాన్ని చూడకుండా ఉండడం మరింత నిజాయితీకి గుర్తు అనీ వెంటనే ఊహించినవాడనై...

ఇంతలో "ఆ తెనాలి రామకృష్ణ కవి లాగా చెయ్యకు. ఏబక్క వ్రేలో పట్టుకో. రెండువేళ్ళూపట్టుకో రాదు" అన్నాడు వాజమ్మ. మరి, ఆ రామకృష్ణకవి కాళిమాత పెరుగో పాలో కోరు

గోలకొండ గ్రంథాలయము

చైనా విప్లవం.

రచన: శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావు. హైద్రాబాద్‌లోని శాస్త్ర విజ్ఞానము, చరిత్రల తెలుగు- ఉర్దూ అకాడమీవారి 4వ ప్రచురణము. 630 పుటలు, వెల. రు. 6.50.

చైనాలో రాజరికాలు పోయి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కావటానికి జరిగిన విప్లవ చరిత్రను అంతినూ శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావుగారు తమ సహజ శైలిలో ధారాళంగా, ఆకర్షకంగా చెప్పారు. క్యుమింగ్‌టాంగ్ పార్టీ నిర్మాణము యెంత బ్రహ్మాండమైన ఆశయంతో జరిగిందో; అది చాంగ్‌కైషేక్ మూర్ఖ ద్వేషాల వల్ల ఎలా పతనానికి గురై చివరకు దేశాన్ని కమ్యూనిస్టులకు బలి చేసిందో యీ గ్రంథంలో రచయిత చాల విపులముగా చర్చించారు. కార్మికోద్యమాలు, కర్షకోద్యమాల పేరుతో కమ్యూనిస్టులు బలపడి దేశాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకోడానికి ప్రయత్నించే వ్యవహారాలు తీరుయిగ్రంథంలోచక్కగాబట్టబయలు చేయబడింది. కమ్యూనిజంకూడా కేవలము ఒక సామాజికోద్యమం కాదనీ, దాని వెనుకకూడా సామ్రాజ్యవాద వైఖరి దాగిఉన్నదనీ చైనాను కబళించడానికి స్టాలిన్ కాలములో సాగిన పన్నాగాలను చదువుతుంటే తప్పక బోధపడుతుంది. ఒక కాడు చైనా కూడా బడుగు దేశంగానేఉండేది. అలా బడుగు దేశాలుగాఉండే దేశాలలో పంచుకోదగింది పేదరికము మాత్రమే కాబట్టి కమ్యూనిజం ఆ దేశాలకు తగినది కాదు అనీ చైనా గాంధీ సన్‌యెట్‌సేన్ బోధించి తన దేశాన్ని కమ్యూనిజానికి దూరంగా ఉంచడానికి ఎంతగా తాను బ్రతికి ఉన్నంత వరకు ప్రయత్నించవలసి వచ్చిందో తెలుసుకోడం యీనాటి భారతీయులకు చాల అవసరం. కమ్యూనిస్టులు తమకు అవసరమైనవారిని అనవసరమున్నంత వరకు వాడుకొని తరువాత నిర్దాక్షిణ్యంగా హతమార్చి వేయగల సమర్థులనీ, ఆ సలు అలా హతమార్చడం కమ్యూనిస్టుల నైజ తత్వమనీ మావ్‌సేటుంగ్ నడిపిన గెరిల్లా కమ్యూనిస్టు సైనిక దళాల కార్యక్రమాలను గురించి చదువుతున్నప్పుడు స్పష్టపడుతుంది. తరువాత అధునాతన చైనాలో రష్యా-చైనాలకు మధ్య గల కమ్యూన్ల సిద్ధాంత విభేదాలు, ఇండియా-చైనా సరిహద్దు సమస్యలో చైనా దురాక్రమణ తత్వము మున్నగు అంశాలుకూడా శ్రీ కాళేశ్వరరావుగారు విపులముగా చర్చించి, నేటి భారతీయులను యీ గ్రంథ రూపమున హెచ్చరించారు.

గత చరిత్రలు తెలిపిన పాఠాలతో మనం ముందంజవేయడం అవసరం. చైనాలో అంతఃకలహాలవల్ల బలవత్తరమైన ప్రజాపక్షం క్యుమింగ్‌టాంగ్ యీనాడు నామమాత్రావశిష్టంగా తయారై ప్రజాచైనాకు విరుద్ధంగా మారిపోయిన దుస్థితిలోకి దిగజారిన చరిత్రను మనస్సులో ఉంచుకొని అధికార పక్షంగావున్న కాంగ్రెసు ప్రవర్తించాలి. ప్రజాపక్షంగా అధికార పక్షంగాఉన్న కాంగ్రెసు అంతఃకలహాలవల్ల బలహీనపడితే క్రమంగా బలపడేది, తన నైజవికృత పద్ధతులను ననుసరించి దేశాన్ని కబళింపజూచేది కమ్యూనిజమే. అంతర్గతంగా యీ హెచ్చరిక ప్రతి అధ్యాయంలోను కనిపిస్తున్నది.

ఈ చైనా విప్లవం జాతీయవాదులకు ఒక హెచ్చరిక గ్రంథం. చరిత్రావలోకనకు ఉపకరించే సామాజిక గ్రంథం. పరిపాలనా రంగంలో ఎటువంటి పొరబాట్లు రాకూడదో తెలిపే మార్గదర్శక గ్రంథం. ఈ గ్రంథం చైనాలో కమ్యూనిస్టు పరిపాలనను తెల్పిపెట్టిన విప్లవాన్ని గురించి వ్రాసినదైనప్పటికీ కమ్యూనిస్టులు అభిమానించలేని జాతీయవాదం ప్రతి వాక్యంలోను యిమిడివున్న జాతీయ గ్రంథం.

రచన నులభశైలిలో సాగినప్పటికీ ఆంగ్ల పారిభాషిక లేదా రాజకీయ పదాలకు సరైన తెలుగు పదాలు మాత్రం యీ గ్రంథంలో కనిపించడంలేదు. ద్వితీయ ముద్రణలో యీ విషయమై శ్రద్ధవహిస్తే గ్రంథం మరింత శోభాయమానంగా ఉండగలదు.

హర్షవర్ధనుడు:

రచన: శ్రీ కిళాంబి రాఘవాచార్యులు. ఇదికూడా పై అకాడమీవారి 3వ ప్రచురణము. 160 పుటలు, వెల రు. 3.

భారతదేశంలో హర్షవర్ధనుని పరిపాలనా కాలమొక స్వర్ణయుగంగా పరిగణిస్తుంటారు. సంస్కృత వాఙ్మయానికి హర్షుని సేవ, హర్షుని విద్యావ్యాప్తి కృషి, హర్షుని సామ్రాజ్య పాలనా నైపుణ్యం, హర్షుని రాజ్యాంగ నీతి చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఆర్జించుకున్నాయి. హర్షుడు తన ధనాగారమును కేవల ప్రజోపయోగ కార్యములకు దాన ధర్మములకు వినియోగించి పేరుకెక్కిన వదాన్యరాజన్యుడు. అతనిలోని ఆధ్యాత్మికవాదము మతోన్మీలనముకూడా ఉత్తమస్థానానికి చేరినవి. ఈ విశేషములన్నింటిని చారిత్రక దృష్టితో పరిశీలించి కేవలము తేదీల ప్రాముఖ్యం మాత్రమే కాక విషయప్రాధాన్యమునుకూడ జోడించి కొత్త చరిత్ర గ్రంథాన్ని శ్రీ రాఘవాచార్యులుగారు అందించారు. రాజ్యాంగమునకు పవరణలు తేదలిచినప్పుడు గాని ఒక కొత్త చట్టమును చేయదలిచినప్పుడుగాని ఉటువంటి ప్రాచీన ప్రజాస్వామ్యవాద రాజుల చరిత్రను ఆకళింపు చేసుకోవడం నవీన సంస్కరణవాదులకు అవసరం.

తెలుగునాట ఒక స్వర్ణ యుగమును స్థాపించిన కృష్ణదేవరాయల చరితనుకూడా శ్రీ కృష్ణమాచార్యులు గారు వ్రాశారట. అదికూడా పాఠకులకు త్వరలో అందిస్తే బాగుంటుంది.

శ్రీకృష్ణాతిమానుష తత్వం:

పద్య కావ్యం, రచన: శ్రీ దివి రంగాచార్యులు. విద్యా పరిషత్తు, గుంటూరు- 2 వారి ప్రచురణ. 184 పేజీలు, వెల: రు. 5.

ఇది కృష్ణ గాథలో 2వ భాగం. మొదటి భాగంలో రచయిత కంస వధ వరకూ వ్రాశారు. ఇది కృష్ణాయనంలో బాల కాండం. ఆపిమ్మటి గాథను తీసుకొని అష్ట మహిషీ వివాహ గాథలన్నింటినీ జోడించి కృష్ణాయనంలోని సౌందర్య కాండను రచయిత యీ రెండో భాగంగా వ్రాశారు. అతి మనోహరమైన శైలి, ధార పద్యాల్లో పొందుపరుపబడినవి. రస పోషణము నకనువుగా పాత్రోన్మీలనము కావిస్తూ రచయిత కావ్యానికి సార్వకాలిక సార్వజనీనతలు సంతరించడానికి ప్రయత్నించారు. తేట తెనుగు, సమాస బంధన, శైలి, అలంకార వైదుష్యమూ అన్నీ యిందులో సమకూర్చారు. ధారా శుద్ధి, శుద్ధ శైలి గల యీ కావ్యంనుండి కేవలము మచ్చుకొక్కటి—

కనుగెందమ్ములు విప్పి చూచె
నుదయార్కాంశు ఛటాదీప్తి, గో
గణ గోపాలక శబ్ద సంచయము,
దిక్సానూద్గతో న్నిద్రజం
తునికాయార్భటి, విశ్రుతోచ్చరిత
సంధ్యోపాసనా ధ్యానముల్
వన సంచాలిత పక్షి పక్షగతి
ప్రాభాతంబు సూచింపగన్.

శత పత్రము:

శృంగార చాటువులు. రచన: శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి. భారతీ నికేతన్. విజయవాడ-3 వారి ప్రచురణ. 48 పుటలు, వెల:రు. 1.40.

ఇందులో కూర్చబడిన చాటువులు యీవరకు స్రవంతి, కృష్ణాపత్రికలలో ప్రచురించబడినవే. సంస్కృత వాఙ్మయములో శృంగార చాటువుల కొరత లేదు. తెలుగులో మాత్రము శ్రీనాథుడు, తెనాలి రామకృష్ణ కవుల చాటు పద్యాలేవో కొన్ని ఉన్నాయి. తరువాత అమరుకంవంటి సంస్కృత గ్రంథానువాదాలుకూడా ఉన్నాయి, ఇంకా శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి మున్నగువారు వ్రాసిన శృంగార శతకాలు కొన్ని ఆముద్రితముగాఉన్నాయి; ఇంతకూ శృంగార చాటువులకు సంస్కృతములోఉన్న సంపత్తి తెలుగులో లేదనాలి. ఆ కొరతను కొంతవరకూ తీరుస్తూ శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారు యీ శతకాన్ని ప్రచురించారు. వ్యంగ్యమే కావ్య వైభవం కాబట్టి ఈ చాటువుల్లో ఆ వైభవం చాలా వరకూఉంది. ఆంధ్ర మర్యాదలకు అనుగుణంగాఉన్న యీ శృంగార శతకంనుండి ఒకటి రెండు ఉదాహరణలు:

పాముకూక గడ్డివాముల దొడ్డిలో
వినగ వచ్చెననుచు వెడలినావు:
వచ్చె నంతనంత పారావత ధ్వని
తరుణి! సిగను గడ్డివరకటేమె!
"నిన్నువంటిదాన, నిజమెరుంగవునీవు
తప్పుకోవుదారి, తప్పు మనిసి"
అన్న నతడు బలికె "నతివ! క్రమ్మెను
పొగల్
నిన్ను శాకినంత నీరమైతి"
పేరు పేరున నక్కర పెండ్లికొడుకు
పంద నమ్మిడు పెద్దల వరుసలోన
క్రొత్తగా కాపురమ్మైన అత్తసవతి
ఆదరమ్మున దీర్చాయువని హసించె.

శ్రీ భీమన్న సన్మాన సంచిక:

సుఖేలా నికేతన్ వారు 21-8-1960 నాడు శ్రీ బోయి భీమన్న వ్రాసిన "పైరుపాట" నృత్యనాటికను ప్రదర్శించి ఆ సందర్భంగా ప్రచురించిన సన్మాన సంచిక మాకార్యాలయానికి చేరింది.

"నేను ఆనందవాదిని. కవితకు ఆనందమే పరమార్థం. ఆత్మను రసార్ద్రంచేసి ఉదాత్తతిని కల్గించేది కవిత. దానికి ప్రాత, క్రొత్తలులేవు. అద్యంతాలే లేవు" అని అభిప్రాయం వెల్లడించగల శ్రీ భీమన్న ప్రకృతిలోని ప్రతి వస్తువును భౌతికంగా వాడుక వస్తువుగా భావించి కావ్యాల్ని రచిస్తున్నారు. ఏకసంత్ విప్రాః బహుధా వదంతి అనికూడా వారు ఒప్పుకొన్నవారే. ఆయన కావ్యాల్లోని మెరుపు మాటలనుతీసి వాటిని గుదిచ్చి ఒక అభినందన వ్యాసం యీ సంచికలో నుతేలా నికేతన్ వారు సమకూర్చారు, శ్రీయుతులు గిడుగు సీతాపతి, శ్రీ జాత్సన, విశ్వనాథ, యస్వీ జోగారావు, జాషువా, డా॥ బూర్లుల, దాశరథి, బి. ఎస్. మూర్తి, నిడుదవోలు, కప్పగంతుల ప్రభృతుల అభినందనాశీస్సులుకూడా ఇందు పొందుపరుపబడ్డాయి. భీమన్న కావ్య దృక్కోణాన్ని యీ సన్మాన సంచిక గపులంగా పరిచయం చేస్తున్నది.

మానవుని అంతరిక్ష యాత్రకు అవసరమైన సాధనాలు

మాస్కో, నవంబర్ 22

ప్రఖ్యాత సోవియట్ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ సెర్గియేవ్ "ప్రవ్దా" పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ, "మానవుని అంతరిక్ష యాత్రకు అవసరమైన సాధనాలూ, పరిస్థితులూ ఇప్పుడు సోవియట్ దేశానికున్నాయని" తెలియజేశాడు. అంటే మరికొన్ని ఉపగ్రహ రోదసీ నౌకలను ఎగురవేసి వాటిని సురక్షితంగా భూమికి తిరిగి రప్పించడంద్వారా మరికొంత అనుభవం సంపాదించాలని ఆయన అభిప్రాయపడుతున్నాడు. స్ట్రెల్కా- బెల్కా కుక్కలూ, తదితర జీవులూ ప్రయాణం చేసిన సోవియట్ రోదసి నౌక మంచి స్థితిలో వున్నదనీ, మరికొన్ని ప్రయాణాలకు దానిని పునః యోగించవచ్చుననీ ఆయనన్నారు. ఈ శాస్త్రజ్ఞుడు యింకా ఇలా వ్రాశారు:

మానవుని అంతరిక్ష యాత్ర శాస్త్ర విజ్ఞాన ప్రగతికి అపూర్వమైన నూతన పథాలను కల్పిస్తుంది. కొన్ని రోదసీ ప్రయాణాలయిన పిమ్మట, మానవులతో కూడిన ఒక రోదసీ నౌక భూమి చుట్టూ ఒక కక్ష్యలోకి పంపబడుతుంది. ఆక్కడ, భూమికి వందల కొద్దీ కిలోమీటర్ల ఎత్తున శాస్త్రజ్ఞులు, వివిధ పరిశీలనలూ, ప్రయోగాలు జరుపుతారు. సమాచారం అందించడానికుద్దేశించబడే రాకెట్లు భూమినుండి యీ రోదసీ నౌకకూ, అక్కడనుండి తిరిగి భూమికీ రాకపోకలు జరుపుతాయి.

వివిధ రకాల పనులకై కృత్రిమ భూ పుపగ్రహాలు రూపొందించబడుతాయి. ఉదాహరణకు అవి శబ్ద, టెలివిజన్ ప్రసారాలనూ రిలే చేయడానికీ, వాతావరణం తెలుసుకునేందుకూ, ఖగోళ విజ్ఞాన పరిశోధనలకూ పుపయోగించబడతాయి. వినోద యాత్రల కోసమై పెద్ద పెద్ద ఉపగ్రహ నౌకలు కూడా నిర్మించబడతాయి.

అంతరిక్షంలో క్లిష్టమైన, విశ్వసనీయమైన పరిశోధనలు సాగించడానికి ఈనాడు సోవియట్ శాస్త్ర విజ్ఞానానికీ, ఇంజినీరింగుకూ అపారమైన అవకాశాలు, సౌకర్యాలూ వున్నాయి. భూమితో రేడియో సంబంధం కలిగి వుండే ఒక స్వయం చోదిత శాస్త్ర విజ్ఞాన కేంద్రాన్ని చంద్రగ్రహంపై దింపి, అక్కడ పరిశీలనలు జరపడానికీ, ఆ తరువాత అక్కడ మనుష్యులతో కూడిన శాస్త్ర విజ్ఞాన కేంద్రాన్ని నెలకొల్పడానికీ అవకాశమున్నది.

అంతేకాకుండా, సౌర కుటుంబంలో మనకు సమీపముగావున్న శుక్ర అంగారక గ్రహాలకు స్వయం చోదిత శాస్త్ర విజ్ఞాన కేంద్రాలను పంపడంద్వారా పరిశోధనలు జరుగుతాయి. మానవ నిర్మిత స్వయం చోదిత యంత్రాలు భవిష్యత్తులో సౌర కుటుంబంలో దూరానగల గురుడు మొదలగు గ్రహాలకు వెళ్ళగలవు.

నూనె-దాని పుట్టు పూర్వోత్తరాలు

నూనె ఏనాటిది? ఇద్దరు ఆజెర్‌బైజాన్ శాస్త్రజ్ఞులీప్రశ్నకు సమాధానాన్ని కనుగొంటున్నారు. మాలిక్ రంజాన్‌జాదే, ప్యూటర్ రొస్తోమ్యాన్ అనే యీ ఇద్దరు శాస్త్రజ్ఞులు బాకూలోని నూనె, రసాయనిక సంస్థలో ఉద్యోగులుగా వున్నారు.

పూర్వం నూనె నిక్షేపాల వయసును గురించిన భావాలు భూగర్భ విషయాల దృష్ట్యా నోలేక రసాయనిక విషయాల దృష్ట్యానో ఏర్పడినవి. కాని యీ నూతన సిద్ధాంతానికి భౌతిక విజ్ఞాన సూత్రాలే ప్రాతిపదిక.

కాలం గడచిన కొద్దీ నూనెలోని శక్తి క్రమంగా తగ్గిపోక తప్పదని యీ శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఈ భావం ప్రయోగాలద్వారా ఋజువైంది; ఎందుకంటే వివిధ పొరలనుండి తీసిన నూనెల శక్తి ఒక్కొక్కటా వుంటుంది.

కాబట్టి నూనెయొక్క శక్తికీ అది ఏర్పడిన కాలానికీ మధ్యగల సంబంధాన్ని తెలియజేసే సూత్రాన్నొకదానిని వారు కనుగొన్నారు. ఈ సూత్రాన్ననుసరించి వారు బాకూ ప్రాంతంలో వున్న నూనె వయసును లెక్కగట్టేరు, అది 5,500,000 కీ 7500,000 సంవత్సరాలకీ మధ్య వుంటుందని వారి అభిప్రాయం. అయితే వారి సిద్ధాంతాన్ని అందరూ అంగీకరించడంలేదు. కాని, నూనెకు మూలమేమిటి-జీవఖనిజ సంబంధమైనదా లేక రెండూనా? అనే సమస్యా పరిష్కారానికి యీ పరిశోధనలు తోడ్పడగలవని యీ శాస్త్రజ్ఞులు ఆశిస్తున్నారు. (టాస్)

పాఠశాలబాలలకు ఉచిత మధ్యాహ్న భోజన

మద్రాసు రాష్ట్రంలో దాదాపు 10 లక్షలమంది బాలలకు లాభం

మద్రాసు, నవం 22

పాఠశాలల అభివృద్ధి ఉద్యమానికి వలెనే పాఠశాల బాలల ఉచిత మధ్యాహ్న భోజన పథకానికికూడా గ్రామప్రాంతాలలోనే నాంది ప్రస్తావన జరిగింది. మానసిక వికాసం సాధించాలంటే శరీరం దృఢంగా ఉండాలికదా!

కీడు ఒక్కొక్కప్పుడు మేలుగా పరిణమిస్తుందంటారు. మల్ జిల్లాలో పెరింతాల మన్నాలో యీ విషయం అక్షరాలా నిజమయింది. 1955 నవంబరులో అక్కడి ఒక పాఠశాలలో యిద్దరు బాలలు అకలిబాధ కోర్వలేక స్పృహతప్పి పడిపోయారు. అసంఘటనే ఉచితభోజన పథకానికి మూలం. విద్యాశాఖ డైరెక్టరు దానిని గురించి దర్యాప్తు జరపగా, అనేక మంది పిల్లలకు మధ్యాహ్న భోజనం లేదనీ, అలాగే వారు పాఠశాలలకు వస్తున్నారనీ, నీరసానికి తాళలేక వారిలో కొందరు పడిపోతూ వుండడం సాధారణమైన విషయమనీ తేలింది. తూత్తుకుడిలో జరిగిన ప్రాథమిక పాఠశాలలోపాధ్యాయుల సమావేశంలో విద్యాశాఖ డైరెక్టరు యీ పై సంఘటనను వెల్లడించి, దానికి పరిష్కారమార్గం చూడవలసిందని కోరారు. రికార్డుచేయబడిన ఆయన ప్రసంగాన్ని విని, నాగలాపురంగ్రామస్థులు సమావేశమై పాఠశాలబాలలకు మధ్యాహ్న భోజనం యేర్పాటు చేసేందుకు ఎవరిమట్టుకువారు తోచిన సహాయం చేయపూనుకున్నారు. ఈ విధంగా 1956 జూలైలో యీపథకం ప్రారంభమయింది. నాలుగేళ్లఅనంతరం, యిప్పుడుయీపథకంవల్లమద్రాసు రాష్ట్రంలో దాదాపు 10 లక్షలమంది బాలలు ప్రయోజనంపొందుతున్నారు.

నాగలాపురం గ్రామస్థుల ఆదర్శాన్ని యితరగ్రామాలవారుకూడా అనుసరించడం మొదలుపెట్టారు. ఇందుకోసం, గృహిణులు ప్రతిరోజూ గుప్పెడుబియ్యాన్ని కేటాయించేవారు. కొన్ని గ్రామాలలో పిల్లలే తమతో బాటు ఒక అగ్గిపెట్టెడు బియ్యం తెచ్చేవారు. సంపన్నులైనవారు వంటపాత్ర లిచ్చేవారు.

ప్రభుత్వ సహాయం

ఈ పథకం వివరాలు మద్రాసు ప్రభుత్వ దృష్టికి త్వరలోనేవచ్చాయి. ఈపథకం అమలుకు సాలీనా అయ్యే ఖర్చులో నూరింట 60 వంతులు సబ్సిడీగా యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగిలిన 40 వంతులూ స్థానికులే భరించాలి.

ఈభోజనం అతిసామాన్యమైనదే. సాంబారు అన్నం, పెరుగు అన్నం లేదా రెంటిలో ఏదో ఒకటి. గ్రామస్థులు ఉదారహృదయం ఎక్కువగా విరాళాలిచ్చిన చోట్ల,భోజనంలోనాలుగైదు రకాల పదార్థాలుకూడా ఉంటాయి నగరవాసులకుయీభోజన పదార్థాల వర్ణనవల్ల నోరూరకపోవచ్చునుగాని, దేశంలో 50 శాతానికి పైగా జనాభాకు అర్ధాకుల భోజనమే అన్న విషయం తెలుసుకుంటే, యీ పథకం ఎంత ప్రయోజనకారో బోధపడుతుంది. ఈనాడు 25,500 పాఠశాలలలో చదువుకుంటున్న 9 1/2 లక్షల మంది బాలలు యీ ఉచిత, మధ్యాహ్నం భోజనసౌకర్యంపొందుతున్నారు ఈపథకంవల్ల ఫలితాలు ఆనందదాయకంగా వున్నాయి. పిల్లలు శ్రద్ధగా పాఠాలువింటున్నారు. పాఠశాలలలో హాజరుసంఖ్య పెరిగింది.

దృక్పథంలో మార్పు

ఉచిత భోజనం పథకం ప్రధానోద్దేశం పాఠశాలా విద్యార్థుల ఆకలి తీర్చడానికి అయినా, సమసమాజ స్థాపనకుకూడా అది దోహదం చేస్తోంది. మొదట్లో, ఇతర కులాల వారితో కలిసి భోజనం చేయడానికి కొందరు వెనకాడేవారు. కాని, రానురాను వారి దృక్పథం మారింది. ఇప్పుడు కుల, మత, జాతి భేదాలు లేక అందరు విద్యార్థులూ ఒకచోట్ల కూర్చుని ఒకేవిధమైన భోజనం చేస్తున్నారు. కుల విభేదాలు లేని సామ్యవాద సమాజవ్యవస్థ యేర్పాటు సాధ్యమేనని యిప్పుడు నిరాశావాదులు కూడా నమ్ముతున్నారు.

ఈ పథకంవల్ల అనేక లాభాలు ఉన్నాయనడంలోశలిదండ్రులేమి,అధికారులేమి సందేహించడంలేదు. ఇది ప్రజాఉద్యమం కావడం. యీపథకం పునాదులు పటిష్టమైనవనీ, ప్రభుత్వ సహాయం లేకుండానే యీపథకం అమలుజరగగలదనీతలిదండ్రులవాదం, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు బాధ్యతవహించే అధికారులుప్రజాసహకారాన్నీ,సౌహార్దాన్నీ చూరగొన్నప్పుడే అది సాధ్యపడుతుందనీ, పాఠశాలాభివృద్ధి సఫలం, ఉచిత మధ్యాహ్న భోజనపథకం అనే యీ రెండు సమాజాభివృద్ధి ఉద్యమాలు ప్రజాసహకారానికి ప్రత్యక్షనిదర్శనాలనీ నమ్ముతున్నారు. 6-11 సంవత్సరాల మధ్య బాలల కందరకూ ఉచిత నిర్బంధ విద్యాసౌకర్యాలు దేశంలో యితరప్రాంతాలలోనున్న మద్రాసు రాష్ట్రంలోనే ముందు సాధ్యమవుతుందని యిప్పటి సూచనలనుబట్టి తెలుస్తోంది.

ఏర్ ఇండియా ఇంటర్నేషనల్ అంతర్జాతీయ సర్వీసులలో జెట్ విమానాలు

ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్‌ద్వారా రవాణా పెరుగుదల

న్యూఢిల్లీ, నంబరు 22

1960 జూన్ 30 తో అంతమైన ఆర్థ సంవత్సరంలో భారత దేశములో పౌరవిమానయానం సాధించిన ప్రగతిలో ముఖ్యంగా చెప్పుకోవలసిన విశేషాలు, ఏర్ ఇండియా ఇంటర్నేషనల్ వారి ఇండియా-బ్రిటన్ సర్వీసును న్యూయార్కుదాకా పొడుగించడం ఒకటి, కార్పొరేషను బ్రిటన్, అమెరికాలకు నడుపుతున్న సర్వీసులలో బోయింగ్ 707 జెట్ విమానాలను ప్రవేశపెట్టడం రెండవది.

సమీక్షా కాలంలో ఏర్ ఇండియా ఇంటర్నేషనల్‌కు మూడు బోయింగ్, 707 జెట్ విమానాలు వచ్చాయి. యూరప్ అమెరికాలకు కార్పొరేషను నడుపుతున్న సర్వీసులలో బోయింగ్‌లను ప్రవేశపెట్టడానికి ఒక దళవారీ కార్యక్రమాన్ని 1960 ఏప్రిలు 19 న ప్రారంభించారు. 1960 మే 14 వ తేదీనాటికి, ఏర్ ఇండియా ఇంటర్నేషనల్‌వారు లండన్‌కు తాము నడుపుతున్నవారం వారీ సర్వీసులలో నాల్గింటిలో బోయింగ్ విమానాలను ప్రవేశపెట్టారు. 1960 మే 14 వ తేదీనుంచి ఏర్ ఇండియా ఇంటర్నేషనల్‌వారు ఇండియా-బ్రిటన్ మార్గంలో తమ వారం వారీ సర్వీసులను రెంటిని న్యూయార్కుద్వారా పొడుగించారు.

ఏర్ ఇండియా ఇంటర్నేషనల్ వారం వారం 5 జెట్ సర్వీసులను లండన్‌కు నడపడం ప్రారంభించడంతో యీ సర్వీసులోమూడింటిని న్యూయార్కుదాకా కూడా పొడుగించారు- లండన్, న్యూయార్కులకు నడిపే సర్వీసులన్నిటిలో బోయింగ్ 707 జెట్ విమానాలను ప్రవేశపెట్టే కార్యక్రమం పూర్తి అయింది.

ఏర్ ఇండియా ఇంటర్నేషనల్ వారు బాంబాయి, కలకత్తా-బాంకాక్-హాంగ్ కాంగ్-టోకియో మార్గంలో వారం వారం నడుపుతున్న మూడు సర్వీసులలో ఢిల్లీ మజిలీగా ఏర్పాటు చేయబడింది. కార్పొరేషను లండన్, న్యూయార్కులకు వారం వారం నడుపుతున్న 5 సర్వీసులలో రెండు కలకత్తామీదుగా నడపబడుతున్నాయి. 1960 ప్రథమార్థంలో ఏర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానాలు షెడ్యూంలు సర్వీసులలో 5,655,021 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేశాయి. 44,814 మంది ప్రయాణీకులు వాటిలో ప్రయాణం చేశారు. 1,459,572 కిలోగ్రాముల సరుకును, 377,690 కిలోగ్రాముల తపాలును రవాణా చేయడము జరిగింది. 1959 ప్రథమార్థంలో ఏర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానాలు 6,061,607 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేశాయి. 44,833 మంది ప్రయాణీకులు వాటిలో ప్రయాణము చేశారు. 1,169,062 కిలోగ్రాముల సరుకు,473,008 కిలోగ్రాముల తపాలు రవాణా చేయడం జరిగింది. 1959వ సంవత్సరం ద్వితీయార్థంలో యీ కార్పొరేషను విమానాలు 6,083,52 కిలోమీటర్ల దూరము ప్రయాణం చేశాయి. 47,163 మంది ప్రయాణీకులు యీ విమానాలలో ప్రయాణం చేశారు. 1,458509 కిలోగ్రాముల సరుకును, 435,809 కిలోగ్రాముల తపాలును రవాణా చేయడం జరిగింది. 1959 ద్వితీయార్థంతో పోలిస్తే 1960 ప్రథమార్థంలో రవాణా కొంత తగ్గుదల చూపింది. 1960 జనవరి 8 నుంచి జనవరి 16 వరకూ ఏర్ ఇండియా ఇంటర్నేషనల్ ఉద్యోగులు జరిపిన సమ్మె యిందుకు కొంత కారణము.

ఇండియా-బ్రిటన్ మార్గంలో ఇదివరకుకంటే పెద్ద విమానాలను ప్రవేశపెట్టడంవల్ల, సర్వీసును అమెరికాకు పొడిగించడంవల్ల 1959 ప్రథమార్థంలో కంటే 1959 ద్వితీయార్థములో కంటే 1960 ప్రథమార్థంలో కొన్ని రోజులు సమ్మె జరిగినా, రవాణా సామర్థ్యం పరిమాణం పెరిగింది. ఇది టన్నులలో, మీటర్లలోకి 1959 ప్రథమార్థంలో 49,412,127, 1959 ద్వితీయార్థంలో 49,686,983. 1960 ప్రథమార్థంలో 53,799,071.

ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్

సమీక్షా కాలంలో ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషను విమానాలు షెడ్యూలు సర్వీసులలో 14,267,674 కిలో మీటర్ల దూరం ప్రయాణము చేశాయి. ఈ విమానాల్లో 372,317 మంది ప్రయాణీకులు ప్రయాణించారు. 16,671,208 కిలోగ్రాముల సామగ్రి, 2,938,972 కిలోగ్రాముల తపాలా రవాణా అయింది. 1959 ప్రథమార్థంలో ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషను విమానాలు 14,026,749 కిలోమీటర్ల దూరం ప్రయాణము చేశాయి. 327,685 మంది ప్రయాణీకులు యీ విమానాలలో ప్రయాణం చేశారు. 15,884,674 కిలోగ్రాముల సరుకు, 2,929,526 కిలోగ్రాముల తపాలు రవాణా అయింది. 1959 ద్వితీయార్థంలో 13,635.115 కిలోమీటర్ల దూరం యీ విమానాలు ప్రయాణించాయి. 316,979 మంది ప్రయాణీకులు యీ విమానాలలో వెళ్ళారు. 14,991.761 కిలోగ్రాముల సరుకు, 2,986,704 కిలోగ్రాముల తపాలు రవాణా చేయబడింది.

సమీక్షా కాలంలో రవాణా సామర్థ్యం పరిమాణం టన్నుకిలోమీటర్లలో 52,021,719. 1959 ప్రథమార్థంలో ఇది 49,460,856. 1959 ద్వితీయార్థంలో ఇది 49,194,058.

1960 ఫిబ్రవరి 6 నుంచి ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషనువారు ఢిల్లీ-జయపూర్ మార్గంలో నడుపుచున్న రోజువారీ సర్వీసును మార్చివేశారు. వారానికి మూడుసార్లు ఢిల్లీ నుండి జయపూర్, ఉదయపూర్‌ల మీదుగా అహమ్మదాబాదువరకునడిచే సర్వీసుగా దీనిని ఏర్పాటుచేశారు. ఢిల్లీనుంచిజయపూర్ మీదుగా జోద్‌పూర్‌కు వారానికి రెండుసార్లు సర్వీసు ఏర్పాటు చేశారు. ఢిల్లీనుంచి జయపూర్‌కువారానికి రెండుసార్లు సర్వీసు ఏర్పాటు చేశారు. 1960 ఏప్రిలు. నుంచి ఢిల్లీ నుంచి లక్నో, వారణాసిల మీదుగా ఖాట్మాండుకు. ఒక సర్వీసు ఏర్పాటు చేశారు. ఈసర్వీసును వారానికి నాలుగు సార్లు నడుపుతారు. 1960 ఏప్రిలు 1వ తేదీ నుంచి బొంబాయినుంచికరాచీకి ఎగా ఎకిగా వెళ్లే విమాన సర్వీసును వారానికి రెండుసార్లుగాక మూడు సార్లు నడుపుతున్నారు. కలకత్తా నుంచి మద్రాసుకు ఎగా ఎకిన వెళ్లే వైకాంటు సర్వీసును. వారానికి6సార్లు బదులు రోజూ నడుపుతున్నారు. 1960 ఏప్రిలు7 నుండి. బొంబాయి-మద్రాసు- కొలంబో సర్వీసులో మద్రాసు- కొలంబో ఘట్టంలో వారానికి 6 సార్లు బదులు రోజూ విమానం నడపడం మొదలు పెట్టారు. 1960 ఏప్రిలు 2వ తేదీలగాయతూఢిల్లీ నుంచి శ్రీనగర్‌కువారానికి 4 సార్లుచొప్పున ఎగాఎకి విమాన సర్వీసును పునః ప్రారంభించారు.1960ఏప్రిల్ 23వతేదీ నుంచి ఈ సర్వీసులో పైకాంట్ విమానాలను ప్రవేశపెట్టారు. 1960 జూన్ 1టవ తేదీ మొదలుకొని, ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వెళ్లే ఎగాఎకి విమానసర్వీసును వారానికి నాలుగు సార్లు బదులు రోజూ నడపడం మొదలు పెట్టారు. 1960 ఏప్రిలు 4వ తేదీ నుంచి వారానికి 2 సార్లు చొప్పున శ్రీనగర్-రే సర్వీసునుపునః ప్రారంభించారు.

రాత్రి తపాల సర్వీసులు

1960 ప్రథమార్థంలో రాత్రి విమాన తపాల సర్వీసులలో 24,959 మంది ప్రయాణీకులు ప్రయాణం చేశారు. 639,256 కి.గ్రా. సరుకు, 924,051 కి.గ్రా. టపా రవాణాఐంది. 1959 ప్రథమార్థంలోయీ సర్వీసులలో 22,643 మంది ప్రయాణీకులు ప్రయాణంచేశారు. 704,822 కి.గ్రా. సరుకు 976,232 కి.గ్రా. టపా రవాణా అయింది. 1959 ద్వితీయార్థంలో ఈ సర్వీసులలో 21,659 మంది ప్రయాణీకులు ప్రయాణంచేశారు. 789,460 కి.గ్రా, సరుకు 934,704 కి. గ్రా. టపా రవాణాఅయింది.

1960 జనవరి-జూన్ మధ్యకాలంలో రోజుకు సగటున 137 మంది ప్రయాణీకులు ప్రయాణంచేశారు. 4,611 కి. గ్రా. సరుకు 5.077 కి.గ్రా. టపా రవాణాఅయింది. 1959 ప్రథమార్థంలో రోజుకు సగటున 125 మంది ప్రయాణీకులు ప్రయాణంచేశారు. 3,894 కి.గ్రా సరుకు 5,394 కి.గ్రా. టపా రవాణా అయింది. 1959 ద్వితీయార్థంలో రోజుకు స

గ్రైపోజోన్
గ్రైప్ వాటర్
GRIPOZONE
GRIPE WATER
for children
హితవుగానుండి, తుదిదాకు
ఆరోగ్యమునిచ్చుటకు ఆవుసరమైనసిరప్పు

జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

మీ పిల్లలు బలముగా నుండుటకు తియ్యనిటానిక్

జి ప్లా

బాలామృతం మరియు గ్రైప్ వాటర్.

నేడు, రేపు మ॥2-30
ప్రత్యేక మ్యాట్నీలు

భలే రాముడు

శా॥ వాగేశ్వరరావు, సావిత్రి, గుమ్మడి.

చిత్ర టాకీస్
సికంద్రాబాద్.

Nima.

19 వ వారము
అశ్వరాజ్ వారి

దీపావళి
(నరకాసుర కథ)

శా॥ ఎస్. టి. రామారావు,
సావిత్రి, ఎస్. వి. రంగారావు.

రహత్ విజయలక్ష్మి
ముషీరాబాద్ అమీర్ పేట
ఆటలు: 6-00, 9-30.

8 వ వారము
తీరందాజ్ భారత్
కరీంగర్. మహబూబ్‌నగర్.
శివ వారం కృష్ణా- సూర్యాపేట
మరియు
ప్రభాత్- నిజామాబాద్
25-11-60 నుండి
శశిమహల్ - రాయచూర్.
(Nima) —పూర్ణా విడుదల.

వెండి, బంగారు ధరలు
సముద్రాల రాఘవులు గారి
చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, నవం 22	
బంగారం	184.75
ఆర్నోక్ చిప్స్	185 00
నవరత్న	80.00
వెండి 100 తు॥	227.00
చిల్లర	2.28

రేపు సా॥ 6-0 నుండి
సాగర్
హైదరాబాద్‌లో విడుదల.
జి. వి. ఎస్. ప్రొడక్షన్స్
భక్త
రఘునాథ్
(తెలుగు)
(పూరీ జగన్నాథ మహాత్మ్యం)

4 వ. వారము
కమల్- హైద్రాబాదు
చిత్రా- సికింద్రాబాదు
లక్ష్మి - వరంగల్
ఆటలు: 6-0 మరియు 9-30,
మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.
(Trupix)

16 వ సంయుక్త వారము
పి. వి. వి. యస్. యం. వారి

భట్టి విక్రమార్క (తెలుగు)

శా॥ ఎస్. టి. రామారావు, అంజలి, రేలంగి,
ఎస్. వి. రంగారావు.

అజంతా ప్రకాష్
సికింద్రాబాద్ మంగల్ హాట్
నేడు 2 ఆటలు: 6-00, 9-30 గం॥ నేడు 3 ఆటలు:2-30, 6-00, 9-30
రాజరాజేశ్వరి-వరంగల్.
(Nima) —అమర్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
పురాతన సిద్ధాంతాలలో మోజుం, [illegible] భావించి
కుమిలిపోనున్న స్త్రీహృదయాన్ని సానుభూతితో చూపించినచిత్రం
సారథీ స్టూడియో వారి

కుంకుమ రేఖ

సావిత్రి, జగ్గయ్య, రేలంగి, బాలయ్య, డెయిసిఖానీ.
దర్శకత్వం: తాపీచాణక్య.

దీపక్ రాజేశ్వర్ శ్రీనివాస్
హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్
నేడు 3 ఆటలు: నేడు 2 ఆటలు:
9-00, 6-15 9-30. 6-15, 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.
(Nima) —నవయుగ రిలీజ్.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం నవంబర్ 24

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-5 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పరిచయము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికుల కార్యక్రమం, తిరిక వేళలలో కుటీర పరిశ్రమలు, ప్రసంగము విజ్ఞాన తరంగిణి, సినీగీతి 1-00 శ్రీ సంసార్ (ఉర్ దూ.) 1-30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే). 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 ఉర్దూ కవితావతనము: కె. ఎమ్. జేగ్, 7-30 రాష్ట్రాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీ శిశు సంక్షేమం చర్చ, 7-45 రాగము తానం, పల్లవి, 8-30 రేడియోన్యూస్ రీల్, 8-40 విరామ సంగీతము 8-45 కె. డి కలేకర్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ రూపక కార్యక్రమము(విజయవాడనుండిరిలే) 10-00 కె. డి. కలేకర్ రాగాయమన్ కల్యాణ్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 1-00 ఎస్. రాజమణ్ముఖం, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము. అరియక్కుడి రామానుజ అయ్యంగార్, జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 2-20 ఎస్. రాజమణ్ముఖము, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (499 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము సాగిపోవుచున్నదండి పాట వాస్తవ దృశ్యాలు: చర్మ పరిశ్రమ కేంద్రము, విజయవాడ పురాణ కాలక్షేపం: రామాయణం పెండ్యాల నాగభూషణం, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, విశేషాలేమిటి చేయంగల విన్నపాలు, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ఆం:వా, 9-15 లలిత్ సంగీత్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని: మోతుగుండం రామాయణకీర్తనలు, 7-00 తె-వా, 7-15 పిల్లల మీరాదాసు: నాదస్వరం, 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం- వా, 8-15 హిం- వా, 8 30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే). 1-00 పిల్లల మీరాదాసు: నాదస్వరం, 1-30 రేడియో కళాశాల. విశ్వవిద్యాలయాలకు, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 వయొలిన్, 3.45 మాధ్యమిక పాఠశాలలకు 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ వలె, 7-45 రాగం, తానం, పల్లవి (మదాసు నుండి రిలే), 8-30 (ఢిల్లీనుండి రిలే), 8-40 లలిత సంగీతం: 9-00 ఆంగ్లములో వార్తలు, 9-15 ఫిల్మ్ సంగీతం: 9-30 జాతీయ రూపక కార్యక్రమము. భారతీయ వస్త్రాలు, ఆంగ్ల మాతృక: యశోధరా మెహతా తెలుగు అనువాదం: రాచకొండనరసింహమూర్తి. 10-00 సంగీత నాటకగీతాలు, రామనాటకమునుండి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(3 వ పేజీ తరువాయి)

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారికి వారి జన్మదినోత్సవం సందర్భమున ఆశీస్సులు తెలుపుతూ వక తీర్మానము చేయబడెను

బందరులో శ్రీ నెహ్రూ జన్మదినోత్సవాలు

బందరు పట్టణకాంగ్రెసు సంఘ యాజమాన్యమున శ్రీ పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం జిల్లా కాంగ్రెసు ఆవరణలో శ్రీ ఎ.సి సుబ్బారెడ్డి అధ్యక్షతను జరిగెను. శ్రీ సుబ్బారెడ్డి "జ్యోతి" వెలిగించిన తరువాత శ్రీ నెహ్రూ శాంతిదూత యనియు, వెళ్ళిన ప్రతిదేశములో "శాంతి" గురించి ప్రబోధనల చేస్తున్నారనియు, పంచవర్ష ప్రణాళికలను జయప్రదముగ ఆచరణలో పెట్టించుచున్నారనియు మున్న గునివిషయములు చెప్పిరి.

సాయంత్రం 5-30 గంటలకు శ్రీ వెనుమర్తి లక్ష్మీపతి శాస్త్రి అధ్యక్షతన్రింద బహిరంగ సభ ఆంధ్రకేసరి హాలులో జరిగెను. శ్రీ చిట్టారామకృష్ణారావు శ్రీ నెహ్రూ మీద వ్రాసిన పద్యములు చదివి ఒక గంట సేపు నెహ్రూగారి జీవితము, వారు కాంగ్రెసులో చేస్తున్న సేవ ప్రశంసిస్తూ ఉపన్యసించిరి. (స్వ.వి)

మహబూబ్ నగరం జిల్లా ముదిరాజ మహాసభ

మహబూబ్‌నగర్, నవం 22

మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ సభపక్షమున ముదిరాజ కులస్తుల ఆర్థిక, విద్యా, సామాజిక, వైజ్ఞానిక, సమస్యలను పరిశీలించి వారి నర్వతోముఖాభివృద్ధికై పాటుపడుటకై జిల్లా మహాసభ 24 వ తేదీన జరుపబడుచున్నది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ మహాసభకు ప్రారంభోత్సవము చేయుదురు. ఈ మహాసభకు ఆంధ్రప్రదేశ్ ముదిరాజ మహాసభ అధ్యక్షులు శ్రీ బి. వెంకట్‌స్వామి అధ్యక్షత వహించెదరు. వెనుకబడిన తరగతులకు చెందిన ప్రముఖ నాయకులెందరో తమ తమ సందేశములను యివ్వగలరు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున ముదిరాజుల జనసంఖ్య 30 లక్షలకు మించియున్నది. ఒకప్పుడు ఈ తెగ తన బాహుబలమునకు ధైర్య సాహసములకు ప్రఖ్యాతి చెందియుండెను. వీరి వీరగాథలు, ఔన్నత్యము విజయనగర దక్కన్ చరిత్రలయందు సువ్యక్తములై యున్నవి. కాని కాలమందలి మార్పులవల్ల ఈజాతి అధోగతి పాలు చేయబడినది ఎందరో యువకులు ఉన్నత విద్యాభ్యాసమునకు ప్రత్యేక సహాయము లభించని కారణమున ప్రాథమిక అవస్థయందే విద్యను విడుచుచున్నారు. వీరికి, మిలిటరి శిక్షణ దొరికిన, యెంతో మంది యోధులు ధైర్య సాహసములతో నిండిన యోధులుగా తయారై భారతదేశ సేవకు బయలుదేరగలరు. భారతదేశము నేలిన చక్రవర్తి యయాతి సంతానం, పాండవులు, కృష్ణదేవరాయలు, గౌతమబుద్ధుడు, జలశారిరాణి, మరియు శివాజి చక్రవర్తికి సేవాధిపతిగా యుండిన తానాజి. మహబూబ్‌నగర్ జిల్లాలో పేరుగాంచిన పండుగ సాయన్న ముదిరాజ జాతికి చెందిన వీరులే.

ఈ మహాసభ నిమిత్తం హాకింపుల్జారావు అధ్యక్షులుగా, జంగం బుచ్చన్న డాక్టర్ కేశవులు, గంజి నాగయ్య, యం. కిష్టప్ప ఉపాధ్యక్షులుగా, గోనెల బాలనాగయ్య ప్రధాన కార్యదర్శిగా పి.నారాయణ, గంజి యెల్లయ్య, గోనెల సత్యయ్యలు సహాయ కార్యదర్శులు, గోనెల కొండయ్య, గంజి లింగయ్య, పెండం బుగ్గన్న, గంటి అన్న, శ్రీ కట్టే సాయిలు అర్గనైజింగ్ కార్యదర్శులుగా, శ్రీ వరధ బాలరాం కోశాధిపతిగా, 20మంది సభ్యులుగల ఆహ్వాన సంఘం ఏర్పాటైంది.

కార్మిక సంఘం నామోదు

వరంగల్ జిల్లా సీనపల్లి హమాలీ కార్మిక సంఘం 1926వ సంవత్సరపు భారత కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదు చేయబడింది. ఈ సంఘము అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీ యుతులు వి. విశ్వనాథం, సి. పెంచ్. వెంకటయ్యగారలు వ్యవహరిస్తున్నారు.

వాడ వాడలా బాలల దినోత్సవం

ఆలూరు గ్రామములో నెహ్రూ జయంతి బాలల దినోత్సవం పాఠశాల భవనములో జరిపిరి. శ్రీ రాఘవేంద్రరావు అధ్యక్షతలో శ్రీ నారాయణ్ రెడ్డి, శ్రీ ఆంజనేయులు (స్థానిక ఉపాధ్యాయులు) శ్రీ శివరామరావు ఉపన్యసించిరి. పాఠశాల ఆవరణలో బాలురు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి (వి. ఎల్. డబ్ల్యు) మొదలగువారు శ్రమదానముచేసి ఆవరణమును సమతలము చేసిరి. బాలబాలికలకు మిఠాయి పంచబడెను. రాత్రి సాంస్కృతిక కార్యక్రమము జరిగెను.

ఆజంనగర్ గ్రామ పాఠశాల విద్యార్థులు గ్రామప్రజలు ప్రభాతఫేరి జరిపి గ్రామ వీధులలో జాతీయ పతాకావిష్కరణమును శ్రీ టి. సత్యనారాయణచే జరిపించిరి. తర్వాత శ్రీ తుమ్మేటి రాఘవరెడ్డి (సర్ పంచు) కృతజ్ఞతలతో సభ సమాప్తమైంది. పిల్లలకు మిఠాయి పంచి పెట్టిరి, తేనీటి విందుతో కార్యక్రమము పూర్తి గావింప బడినది.

పెద్ద ముప్పారం గ్రామములో శ్రీ నెహ్రూ జన్మదినోత్సవము, బాలల దినోత్సవసభకు ఐదు సంవత్సరముల బాలుడు శ్రీ విజయరాంరెడ్డి అధ్యక్షుడుగా ఎన్నుకోబడినాడు. ఉదయం ఊరేగింపు ఉపన్యాస పోటీలు మధ్యాహ్నం ఆటలపోటీలు సాయంత్రము బహిరంగ సమావేశము బహుమతి ప్రదానం, వినోద కార్యక్రమములు జరిగినవి. గ్రామములో సర్పంచ్ కమిటీ సర్పంచ్ శ్రీ చేపూరు శ్రీనివాసరావు యూత్ క్లబ్‌ను ప్రారంభించిరి. మహిళా సమాజం, భజనమండలి కూడ స్థాపించారు.

ఖానాపూర్ విద్యార్థులు బాలల దినోత్సవం ప్రధాని జవహర్‌లాల్ జన్మదినోత్సవ సందర్భమున పెద్ద ఊరేగింపుతో ప్రభాత్ ఫేరి జరిపిరి తదుపరి వారు తమ ఆటస్థలములోని గడ్డి, చెత్త, చెదారం మొదలైనవాటి నంతా తీసివేసి శుభ్రపరిచిరి. తదుపరి ఆటల పోటీలు జరిగినవి. సాయంత్రం శ్రీ రత్నయ్య నాయుడు (జిల్లా విద్యాధికారి) అధ్యక్షతన సభ జరిగెను. స్థానిక బి. ఓ. నాయక్ తహసీల్దారు శ్రీ గోటయ్య మొదలగువారు కూడా ఉపన్యసించిరి.

దాచవరం గ్రామములో ఉదయం బాలబాలికలు పురప్రజలు ప్రభాత్ ఫేరి తీసిరి. పాఠశాల గ్రామ పంచాయతీ కార్యాలయముల ఎదుట త్రివర్ణ పతాకం ఎగురవేయ బడింది. పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు జరుపబడినవి. శ్రీ ఎ. అమృతరావు (స్థానిక దేశ్‌ముఖ్) అధ్యక్షతన సమావేశము జరిగెను. బహుమాన ప్రదానము జరిగెను. గ్రామపంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ జి. హనుమంతరావు డా॥ ఎ. బ్రహ్మణాచారి (గౌ॥ పం॥ అధ్యక్షులు) ఎం. బాలకృష్ణారెడ్డి (స. ఉ) ప్రసంగించారు

నెల్లూరు స్థానిక ప్రకాష్ భవన మందు సర్వోదయ హాలులో పంచిట్ జీ నిలువెత్తు తైలచిత్రమును పుష్పమాలలతో అలంకరించి మంగళ వాచకములు అలాపింపబడినవి. ఈ సందర్భమున అభాగ్యులైన కుంటి, గ్రుడ్డివారికి అల్పాహారవిందు జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ అప్పల అంజనేయులు గుప్త శ్రీ మతి వెంకట లక్ష్మీదేవి డి. సుబ్బరాయుడు పాల్గొన్నారు.

గాంధీజీనగరంప్రాథమికపాఠశాలలో బాలల దినోత్సవము జరుపబడెను. ఉదయము బాలబాలికలు శ్రీ వి. శ్రీశైలం (ప్ర ఉ.) హన్మనాయక్ (సర్ పంచ్) ఇతరులు కలిసి ఊరేగింపు జరిపిరి. బాలబాలికలచే పాఠశాల పరిశుభ్రము అలంకరణ, ఆటల పోటీలు జరిగెను. పంచాయతీబోర్డు సర్ పంచ్ నమితి బ్లాక్ వారు పంపిన బాలలఆటల వస్తువులను పాఠశాలకు ఇచ్చిరి. సాయంత్రము బాలబాలికల తల్లిదండ్రులసమావేశముపాఠశాలఆవరణలో జరిగెను. ఈ సందర్భములో బాలలు "మనోరంజన్ - రంగ్ రంగేలీ" కార్యక్రమం జరిపిరి.

చౌటుప్పలలో బాలల దినోత్సవము నెహ్రూ జన్మదినోత్సవ సందర్భముగా స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామప్రముఖులు,గ్రామ సేవకుడు కలసి పంచాయతిసమితి అధ్యక్షులయిన శ్రీ గుమ్మి అనంత రెడ్డి అధ్వర్యమున ఊరేగింపు జరిపిరి. పరిశుభ్రతయొక్క ప్రాముఖ్యత గ్రామ ప్రజలకు తెలుపుచు పొరక తీసుకొని వీధులు శుభ్రపరచిరి. గ్రామ సర్పంచు శ్రీ మన్నం లక్ష్మయ్య రోడ్డువైపున ఉన్న మోరీలకు గుంటలు త్రవ్వుటకు జాలురతోపాటు పనిచేసిరి. బాలురకు శ్రీ ప్రేమ్‌కుమార్ బిస్కిట్లు పంచెను. 80 మంది పేద విద్యార్థులకు శ్రీ పంతంగి శ్రీనివాసరావు (ఉపసర్పంచ్) అన్నదానము చేసిరి.

పేద పిల్లల పుట్టినరోజుల సహాయార్థమయి శ్రీ మన్నం లక్ష్మయ్య రూపాయలు 10-00 శ్రీ పి. కిష్టారెడ్డి పట్వారి రూ. 5-00 విరాళముగాఇచ్చిరి. శ్రీ రాధాకిషన్ అకౌంటెంటుకొంత మంది పేద విద్యార్థినులకు అల్పాహార విందు ఇచ్చిరి.

శ్రీ యం. డి ఉస్మాన్(గ్రామసేవకుడు) స్థానిక పాఠశాల ఉపాధ్యాయులతో పాటు శ్రమదానములో పాల్గొనిరి.

సాయంత్రం బహిరంగ సభ శ్రీ యం. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగెను. గెలిచిన బాలురకు బహుమతులు పంచిరి. శ్రీ పంతంగి శ్రీనివాసరావు శ్రీ హరిప్రసాద్ యాదవ్ స్థానిక హాస్పిటల్ డాక్టరు శ్రీ ఈశ్వర్ చందర్ శ్రీ యం. రాంమోహన్, శ్రీ యన్. వి. నరసింహారెడ్డి ఉపన్యసించిరి.

ద్వారకగ్రామములో శ్రీ నెహ్రూజీ జన్మదినోత్సవసందర్భమున బాలల దినోత్సవము జరుపబడినది. ఉదయము బాల బాలికలు ప్రభాత ఫేరి గావించిరి. పాఠశాలవద్ద శ్రీ జూపూడి పాండురంగ విఠల్ రావు పతాకావిష్కరణము గావించిరి. ఆటలపోటీలు జరుపబడెను. "శ్రీకృష్ణ లీలలు" అను చిన్న నాటకము విద్యార్థులు ప్రదర్శించిరి. కొందరు విద్యార్థులు నూలు తీసిరి. సాయంత్రం పాఠశాలవద్ద సభజరిగినది. అందునెహ్రూజీ జీవితమును గూర్చి నర్సయ్య టీచరు ఉపన్యసించిరి.

ఆరుట్ల మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహాయోపాధ్యాయులు బాలల దినోత్సవ కార్యక్రమమును నవంబరు 1 పంచాయతీ రాజ్య వార్షికోత్సవము నాటినుండి జరిపినారు.

బాలలదినోత్సవ సందర్భమునఉదయము ప్రభాత ఫేరి జరిగినది. పతాక వందనము అనంతరం పిల్లలకు పంచాయతీ బోర్డువారు మిఠాయిలు పంచిరి. సర్పంచ్ శ్రీ గోవిందరావు ప్రధానోపాధ్యాయులు శ్రీ కృపానందము ప్రసంగించిరి. బహుమతులు పంచబడినవి.

జగిత్యాలనూతన కేంద్ర ప్రాథమిక పాఠశాలలో శ్రీ పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ గారి జన్మదినోత్సవ సందర్భముగా పిల్లల పండుగ జరిగినది. పిల్లలకు మిఠాయిపంచిరి. శ్రమదానముఆటల పోటీలు, ఉపన్యాసములు సాగినవి.

కమలా నెహ్రూ మహిళా మండలి సాపన

బాదేపల్లి, నవం 22

బాదేపల్లిలో నెహ్రూ జయంతి బాలల దినోత్సవంసందర్భంగా జడ్చర్ల సమితి అధ్యక్షులు శ్రీ కొత్త కేశవులు "కమలా నెహ్రూ మహిళా మండలి"కి ప్రారంభోత్సవము జరిపారు శ్రీమతి కృపాబాయి (ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయి) అధ్యక్షత వహించారు.

శ్రీ కొత్త కేశవులు, శ్రీ వి. వెంకటేశ్వర్లు (వి.డి.ఓ) మహిళా సంక్షేమ కార్యకలాపాలను గూర్చి ఉపన్యసించిరి. ఈక్రింది మహిళలు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నికైరి:

జి కమలాదేవి (అధ్యక్షురాలు), రుక్కమ్మ (ఉపాధ్యక్షురాలు), జయాదేవి (కార్యదర్శి), లక్ష్మమ్మ, (కోశాధికారిణి), బి. శకుంతల (ముఖ్యసేవిక), శ్రీ ఎ భీమయ్య (ఎస్. ఇ.ఓ) శ్రీ చంద్రశేఖరరెడ్డి, శ్రీమతి మహమూదాబీ, శ్రీమతి మేరియా, యీ మహిళామండలి స్థాపనకు సహాయ మొనర్చిరి: బాలబాలికలకు మిఠాయి, పెద్దలకు తేనీటివిందు ఇవ్వబడెను.

మార్షలింగ్ యార్డులలో లెవిలిప్రిటర్లు

హైద్రాబాద్, నవం 22

సెంట్రల్ రైల్వేలోని నాలుగు ప్రధానమైన మార్షలింగ్ యార్డులలో లెవిలిప్రింటర్లను ప్రవేశపెట్టబోతున్నారు ఈపర్యాటువల్ల ఒకయార్డు తన సమీపములోని మరో యార్డుకు వాగన్‌ల రాకపోకల వివరాలనుపంపటానికివీలుపడుతుంది, అంతేగాకుండా ముఖ్యముగా విడివిడిగాపోయే వాగన్ల కదలికను గురించి పూర్తిగా తెలుసుకునే అవకాశం ఏర్పడుతుంది. ఈవిషయాన్ని సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు బొంబాయిలో యీ మధ్య జరిగిన అధికార్ల సమావేశములో వెల్లడించారు.

వివేకవర్ధని కళాశాల విద్యార్థి యూనియన్ అధ్యర్యాన 21 వ తేదీన ప్రిన్సిపాల్ డా॥ సత్యలేకర్ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ యశ్వంత సిన్హా తమ కైలాసమాన సరోవర పద యాత్రా విశేషాలను ఉపన్యసించారు.

ప్రపంచ శిశుసంక్షేమనిధి
వార్షికోత్సవం
న్యూఢిల్లీ, నవంబర్ 22

ప్రపంచ శిశు సంక్షేమనిధి 14వ వార్షికోత్సవ సందర్భములో డిసెంబరు 11వ తేదీన తంతి తపాలాళాఖ 15 నయాపైసల ప్రత్యేక తపాల బిళ్ళను జారీచేస్తారు.

చెవిటివారికిశుభవార్త!
స్పెక్ట్రికల్ హియరింగ్
కరెక్టర్ మరియు సైంటిఫిక్
ఫిట్టింగ్సు
మీకుగల చెవిటిబాధ సమస్యలను అధునాతన స్పెక్ట్రికల్ విధానముతోను మరియు ఇతర ట్రాన్సిస్టర్ మోడల్స్‌వలనను నివారించుకొనుడు. మాహియరింగ్ ఎయిడ్ కన్‌స్ట్రక్టెంట్ అయిన శ్రీ కె ఆర్. రాజగోపాలన్‌ను ఈ దిగువ పేర్కొనబడిన ప్రదేశములలో ఆయా తేదీలలో కలుసుకొనండి. మీరు కోల్పోయిన శబ్దగ్రహణమును ఆడియో మీటరు ద్వారా పరీక్షచేసి దానికి తగినరకములలో శబ్దపరికరములనిత్తురు.
ఖమ్మంమెట్, మైసూర్ కేఫ్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్,సుందర్ టాకీస్‌రోడ్- నవంబర్ 24 25 తేదీలు
హనుమకొండ- ఆనంద్ లాడ్జి బస్‌స్టాండ్‌వద్ద. నవంబర్ 26, 27 తేదీలు.
హైద్రాబాదు
నియోమైసూర్ కేఫ్
బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ నాంపల్లి స్టేషన్‌రోడ్ నవంబర్ 28, 29, 30 తేదీలు.
మోడరన్ రేడియో కంపెనీ,
మచాస్-10.

పోయిన యౌవనము
మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ కేలికానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువర్ణసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుకీవించడానికి ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.
సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు
కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్,వర్క్లిగార్డెన్‌రోడ్
హైద్రాబాదు.

దివాన్ దేవిడివద్ద 27-11-60
ఆదివారం ఉ॥ 10-0 గం.
గొప్ప వేలం అమ్మకం
పెద్ద మొత్తములోగల రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఇనుపకమ్మలు, గడ్డర్లు, జింక్ షీట్లు మరియు పడగొట్టబడిన దేవిడి నుండి వసూలు చేయబడిన నిర్మాణపు వస్తువులు. ఫర్నీచర్, క్రాకరి, డ్యూరీలు. సైకిళ్లు బాగా నడచుచున్న స్థితిలో వున్నట్టి 1936 మోడల్ అడ్లర్ టూరింగ్ మోటారుకారు మరియు ఉపయోగాత్మకమైనవేలావివస్తువులుగలవు.
26-11-1960 శనివారం తనిఖీ.
జె. మూసా అండ్ సన్స్
అక్షనీర్స్, ఫోన్: 5111.

సెక్రటరీ కార్యాలయము

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేది. 21-11-1960

దిగువ వ్యవహారముల చర్చించుటకుగాను హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క సాధారణ సమావేశమును, దారుషఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 30-11-1960 బుధవారం సా॥ 4-0 గం. జరుపబడును

1. 31-10-1960, 9, 16 నవంబర్ 1960 తేదీల సభాచర్యల ధృవీకరణ.
2. ప్రశ్నలు.
(ఎ) మల్లేపల్లిలో చౌకధరల డిపోలో డబ్బు అక్రమ వినియోగము గురించి శ్రీ బుద్ధరామ్ గుప్త, మున్సిపల్ కౌన్సిలర్ ప్రశ్న.
3. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- మెడ్యూలు ప్రకారము గరిష్ఠరేటుకు ఆర్. టి. సి. బస్సులపై వాహనము పన్ను.
4. స్టాండింగ్ కమిటీ తీర్మానము: హైద్రాబాద్ కెమికల్ మరియు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, ఆల్‌కొహాల్- ఆక్సాయి- వాపసు గురించి.
5. స్టాండింగ్ కమిటీ తీర్మానము: సుల్తాన్‌బజార్‌వద్దగల స్థలము అమ్మకమునకు శ్రీ బి. పాపయ్యగారి దరఖాస్తు.
6. స్టాండింగ్ కమిటీ తీర్మానము: హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్టాబ్లిష్‌మెంటులో, శ్రీ వీరేశ్వరరావు. మాజీ 8వ తరగతి టైపిస్టుకు చెల్లించబడిన వేతనపు బకాయిల వాపసు తీసుకొనుట గురించి.
7. స్టాండింగ్ కమిటీ తీర్మానము: 1961 జనాభా లెక్కలు- ఇంటి నెంబరు- ఆయిల్ పేయింట్స్ మరియు స్టేషనరీ కొనుట. శాశ్వతిక సిబ్బంది వేతనముల గురించి.
8 1961 అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము యొక్క సలహా సంఘమునకు మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధిని గురించి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటు:-
9. సికింద్రాబాద్ డివిజన్ ఇంజనీరింగ్ బ్రాంచీలో అకౌంటెంట్ పదవిని హెచ్చుగ్రేడు సూపరింటెండెంట్ పదవికి (జూనియర్ స్కేల్) ఖాయము చేయుట గురించి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సికింద్రాబాద్ డివిజన్) కమిషనర్ నోటు:-
10. తక్కువ ఆదాయ వర్గముల వధకముక్రింద గృహముల నిర్మించుటకు లాలాపేటలోని స్థలములో కొంత భాగము, హైద్రాబాద్ హౌసింగ్ బోర్డుకు యిచ్చుట గురించి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సికింద్రాబాద్ డివిజన్) కమిషనర్ నోటు:-
11. హైద్రాబాద్ స్థానిక గ్రంథాలయాధికారుల కొరకు మున్సిపల్ కౌన్సిలర్ల నామినేషన్ గురించి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటు:-
12. సికింద్రాబాద్ పాతజైలు గోదాము నెం. 16కు ఆనుకొనియున్న స్థలములో ప్రజా సౌకర్యమునకు "జలాశయము" ఏర్పాటుకు సలహాను కాలుకు తీసుకొనుట గురించి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సికింద్రాబాద్ డివిజన్) కమిషనర్ నోటు:-
13. హైద్రాబాద్, మార్కెట్ కమిటీకి మున్సిపల్ ప్రతినిధి నామినేషన్ గురించి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటు:-
14. దారుషఫానుండి మలక్‌పేట వరకుగల వీధికి అల

ప్రకటన

ఇందువల్ల సమస్త జనులకు తెలియజేయటం యేమనగా నల్లగొండ జిల్లా, మిర్యాలగూడెం తాలూకాకు చెందిన శెట్టిపాలెం గ్రామ కాపురస్తుడగు లేటు చిరుమర్రి మట్టపల్లి రావు S/o నరసింహారావు (అలియాస్ నరసయ్య) కు ఎట్టి సంతానం లేదు. నేను వారి స్వంత చెల్లెలును లేటు మట్టపల్లి రావుకు ఇటీకాలముండ్లపాడు శెట్టిపాలెం గ్రామాలలో స్థిరచెరాస్తులు కలవు.

శెట్టిపాలెం గ్రామస్తుడు లేటు జానకిరాంరావు కుమారుడు మట్టపల్లి రావు గారు వారసులని లేటు మట్టపల్లి రావు ఏవేవో కాగితాలు వ్రాసిఇచ్చినాడనీ క్లేం చేస్తువున్నాడు. అవి అన్నీ సరైనవి కావు. మాలో మాకు రెవెన్యూ కోర్టులలో వారసత్వ నిమిత్తం వ్యాజ్యం నడుస్తూవున్నది. నదరు లేటు మట్టపల్లి రావు గారి ఆస్తిని పై వారలు అన్యాక్రాంతం చేయదలచిన, ఎవరుకొనరాదు మరియు తాకట్టు పెట్టుకొని అప్పు ఇవ్వగూడదు. ఇచ్చినచో అందువల్ల ఏర్పడు నష్టకష్టములకు వారే బాధ్యతవహించవలసి ఉండగలదు.

ఇట్లు
మంచిరాజు లక్ష్మీనర్సమ్మ
C/o ఎం. చెన్నకేశవరావు,
మాడ్గులపల్లి, తా॥ మిర్యాలగూడెం.

నేడే చూడండి!

పుష్పా పిక్చర్స్‌వారి

నయీ మా

తా॥ శ్యామ, బలరాజ్ సహానీ, డైసీ ఇరాని.

జమ్‌ఖుడ్ మహల్

హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

విజయా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

(Trupix)

నేటిరాత్రి నేటిరాత్రి

అంజలీ పిక్చర్స్:

కల్యాణి

(తెలుగు)

సాగర్

హైద్రాబాదు.

ఆటలు: 6-30, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

ఈస్టుఇండియా విడుదల.

(Trupix)

10 వ సయు వారము

అశోక్ పిక్చర్స్ కల్పన

రాయల్

హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

అలంకార్

సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-15, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

జగత్ పిక్చర్స్ విడుదల.

Trupix.

మెసర్స్ కల్వనూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, నవంబర్ 22

(క్వింటల్ ధరలు)

	రు.	న.	రు.	న
నానకరాంలు	50	90	54	40
గర్కులు	44	90	47	30
పాలకుర్కులు	56	20	59	10
24 నంబర్లు	65	20	67	80
బంగారుతీగెలు	60	75	66	10
గుజ్జులు	60	70	62	50
గోలెబియ్యం	40	20	44	50
కుసుమబియ్యం	58	10	59	80
పొడ్డు బియ్యం	49	20	53	90
సాంబర్లు	51	80	59	80
సాంబర్లు కొత్త	64	80	72	80
నూకలు	31	20	41	90
వరంగల్ సాం॥				
జన్నిగోధుమలు	63	25	65	00
కుస్మలు	65	00	66	00
కందులు పెద్దవి	38	00	42	00
కందులు చిన్నవి	29	00	33	00
మునుములు	40	00	44	00
పెసలు	46	00	47	25
శెల్లం కొ॥	33	00	45	00
పెసళ్ళు కొ॥	40	00	44	00
తెల్లజొన్నలు	46	00	47	50
పచ్చజొన్నలు	82	00	84	00
మిరపకాయలు	120	00	200	00
పసుపు	105	00	110	00
ఉల్లిగడ్డ కొ॥	16	00	24	00
చింతపండు కొ॥	45	00	100	00
నల్ల వులువలు	39	00	40	00
తెల్లనువ్వులు	105	00	118	00
వడ్లలు	39	00	42	00
పెద్ద కందిపప్పు	62	52	67	00
చిన్న కందిపప్పు	53	58	58	00
సెనగపప్పు	55	87	57	16
పెసరపప్పు	58	94	61	62
మినుపపప్పు	60	78	64	30
ఆముదాలు				
లంకపిండి	41	08	42	87
ఇలాతిదాన చి॥	70	00	74	00
యెర్రనువ్వులు	100	00	102	00
యెర్ర బొబ్బర్లు	50	00	51	00
వల్కునూనె	187	50		
శర్బతి గోధుమలు				
లంకపప్పులు	37	51	39	30
యెర్రగోధుమలు	52	00	56	75
ధనియాలు	100	00	112	00
అల్లం	40	50		
యెల్లిగడ్డ	30	00	55	00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినసరుకులు పంపవచ్చును; తెప్పించుకో వచ్చును.

బెండూల్కర్ రచించిన గాంధీజీ జీవితం

న్యూఢిల్లీ, నవంబర్ 22

మహాత్మాగాంధీ జీవితాన్నీ, కృషినీ గురించి రచింపబడిన అనేక పుస్తకాలలో బెండూల్కర్ ఎనిమిది సంపుటాలుగా రచించిన మహాత్మా గాంధీ జీవితకథ బహుశా అత్యుత్తమమైనది.

ప్రతులు లేనందున కొంతకాలముగా, యీ పుస్తకం దొరకడంలేదు. మొదటి ముద్రణ అయి యించుమించు పది సంవత్సరాలు గడిచిన తరువాత, కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ తాలూకు ప్రచురణలశాఖ మొదటి సంపుటిని పూర్తిగా సవరించి వెలువరించింది.

ఈ ద్వితీయ ముద్రణ ప్రతులు మూల ప్రతికంటే చవుక, మిగిలిన ఏడు సంపుటాలు కూడా 1961 వ సంవత్సరం ఆఖరుకు ప్రచురించబడతాయి.

సమితి సేనలతో కాంగో సేనల పోరాటం

ఘనా రాయబార కార్యాలయాధికారి ఇంటివద్ద 7 గురి మృతి, 7 గురికి గాయాలు

లియోపాల్డువిలి, నవనబర్ 22

గత రాత్రి ఘనా ఛార్జిడి ఎఫేర్స్ నథేనియల్ వెల్‌బెక్ ఇంటిని ముట్టడించిన కాంగో సైనికులతో ఐక్యరాజ్యసమితి సేనలు తలపడి కాల్పులు జరుపవలసి వచ్చిన సంఘటనలో మొత్తం 7 గురు చనిపోయారు, మరో 7 గురు గాయపడ్డారు.

గాయపడిన వారిలో ముగ్గురు ట్యునీషియన్లు, ఒక కాంగో సైనికుని ఆసుపత్రిలో చేర్చారు.

ఈ సంఘటన ఒక గంటపాటు జరిగి కాల్పులు సంభవించాయి. ఈసంఘటన ఐక్యరాజ్యసమితి కార్యాలయానికి అరమైలు దూరములోనే జరిగింది.

మొదట్లో కాల్పులు గాలిలోకి జరిగాయనీ ఆతరువాత సమితి సైన్యాధ్యక్ష వర్గమువారు 100 మంది ట్యునీషియా సైనికుల్ని రక్షణకై పంపారనీ తరువాత తీవ్రముగా కాల్పులు సాగాయనీ తెలిసింది.

ఈ కాల్పుల ప్రదేశమువద్దకు రావ్రయత్నించిన జర్నలిస్టులపైకూడా కాంగో సైనికులు కాల్పులు జరిపారు.

కాంగో సేనల్ని ఉపసంహరించుకోవాల్సిందిగా సమితి ప్రతినిధి జనరల్ ఇందర్జిత్‌రిత్యే కర్నల్ మొబుటుకు ఆదేశము పంపినా ఖాతరు చేయబడలేదు.

కర్నల్ మొబుటూకూడా యుద్ధములో గాయపడ్డాడని ఒక వదంతి బయలుదేరింది

తరువాత రాత్రికి ఐక్యరాజ్య సమితి ట్యునీషియాదళాలకు, కాంగో దళాలకు మధ్య యుద్ధవిరమణ ఒప్పందము కుదిరినట్లు తెలియవచ్చింది.

కర్నల్ మొబుటు తర్వాత అధికారిగా ఉన్న కర్నల్ కొకోలో యీకాల్పుల్లో చనిపోయాడనికూడా వదంతి ప్రబలింది.

చనిపోయిన వారిని గాయపడిన వారినీ కాంగో సైనికులు మొబుటు గృహానికి కొంపోయారట.

ఘనా అధికారి ప్రయాణం

ఘనాఅధికారి నథేనియల్ వెల్‌బెక్ యీవేళ ఘనా రాయబార కార్యాలయం నుండి స్వదేశానికి బయలుదేరివెళ్ళాడు. తన ప్రభుత్వం తనను రమ్మని ఆదేశించినందున వెళ్ళుతున్నట్లు చెప్పాడు. కాంగోలోని ఘనాదళాల అధిపతి జనరల్ అలెగ్జాండర్ ఆయనకు రక్షణ ఉండి ఎన్‌జిలి విమానాశ్రయానికి చేర్చాడు.

యీఉదయంకూడా అక్కడక్కడ తుపాకీకాల్పులు కనిపించాయి.

కాసవబు ప్రకటన

న్యూయార్క్, నవం 22: లియోపాల్డువిలిలో జరిగిన కాల్పుల సంఘటనపై నేడిక్కడ కాంగో అధ్యక్షుడు కసవుబూ ఒక ప్రకటనచేస్తూ యింతమాత్రాన తాము సమితి దళాలతో పోరాడి నిశ్చయించామనిగాని కాంగోలో సమితితో యుద్ధము ప్రారంభమైందని కాని భావించరాదన్నారు.

మాకు సమితితో ఏమీ విభేదాలు లేవు, ఘనాతో మాత్రమే ఉన్నాయి అని కాసవుబూ ప్రకటించాడు.

న్యూయార్కులోఉన్న కాసవుబూ, జస్టిస్ బొంబాకోలు కాంగోసేనాధిపతి కర్నల్ మొబుటుతో టెలిప్రింటర్ ద్వారా సంభాషణలు జరిపిన అనంతరము యీప్రకటన వెల్వడింది.

సంఘటనపట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ కాసవబు సమితి ఉన్నత కార్యదర్శి దాగ్‌హామర్షెల్డుకు, ట్యునీషియా అధ్యక్షుడు బోర్గిబాకు సందేశాలు పంపాడు కూడా.

ఘర్షణపై నివేదిక

నిన్న కాంగో రాజధానిలో జరిగిన ఘర్షణపై పూర్తి నివేదికను అందజేయాల్సిందిగా కోరుతూ ఐక్యరాజ్య సమితి ఆఫ్రికా రాజ్యాల మధ్యవర్తిత్వ సంఘాన్ని లియోపాల్డువిలికి పంపుచున్నది. ఈ కమీషన్‌లో 15 రాజ్యాల ప్రతినిధులున్నారు. అయితే పాశ్చాత్య రాజ్యాలు కోరినట్లు కాంగో ప్రాతినిధ్యం కాసవుబు వర్గానికి లభింప జేసేట్లయితే యీ సంఘంనుండి తాము వైదొలుగుతామని గినియా, మా విదేశాలు తమ అభిప్రాయాన్ని వెల్లడించాయి.

కాసవబూ వర్గానికే కాంగో ప్రాతినిధ్యం దొరకడం తథ్యమని నిన్నటివరకూ భావించారుగాని యిప్పుడు లియోపాల్డువిలి ఘర్షణ దృష్ట్యా బలాబలాలు మారుతాయేమో తెలియకుండా ఉంది.

యునోకు ద్రవ్యలోపం

న్యూయార్క్, నవంబరు 22: నిన్న ఐక్యరాజ్య సమితి బడ్జెటరీ కమిటీ సమావేశంలో ఉన్నత కార్యదర్శి దాగ్‌హామర్షెల్డు ప్రసంగిస్తూ మరో ఆరువారాల్లోగా సభ్యదేశాల ప్రభుత్వాలు 95 మిలియన్ రూపాయలు సేకరించి యిస్తే తప్ప ఐక్యరాజ్య సమితి బొక్కసం ఖాళీ అయివస్తేనని ప్రకటించారు. కాంగోలో సమితి చర్యలు నిమిత్తం 10 మిలియన్ డాలర్లు నెల నెలా ఖర్చౌతున్నాయి.

పారిశ్రామిక వివాదాలు

హైద్రాబాద్, నవం 22

గుంటూరుజిల్లా మోటారువర్కర్ల సంఘానికి చెందిన శ్రీ కె.కృష్ణమూర్తిని పనినుంచి తొలగించినందుకు ఇతనికీ నరసారావుపేటకు చెందిన మస్తు యజమాని పి. అంతయ్యకు మధ్య పారిశ్రామిక వివాదం యేర్పడటంచే, యీవివాదం గుంటూరు కార్మిక న్యాయస్థానం తీర్పుకు పంపబడింది.

నర్సారావుపేటదివిజను మోటారు వర్కర్ల సంఘానికి చెందిన శ్రీ బి. వెంటేశ్వర్లనుపనినుంచితొలగించటం వల్ల ఇతనికీ. బస్సు యజమాని పి. అంతయ్యకు మధ్య కార్మిక వివాదం యేర్పడినందున, వివాదం గుంటూరు కార్మిక న్యాయస్థానంతీర్పుకు పంపబడింది.

వడ్డీ వ్యాపారస్తుల చట్టానికి సవరణ

హైద్రాబాద్, నవం 22

1349 ఫసలీ వడ్డీ వ్యాపారస్తుల చట్టాన్ని అనుసరించి చేయబడిన రిజిస్ట్రేషన్‌లు ఇవ్వబడిన కొన్ని లైసెన్సుల చెల్లుబడిని సక్రమమయినవిగా చేయుటకు ఒక బిల్లు రాష్ట్రశాసనసభలో ప్రతిపాదింపబడగలదు.

మద్రాసు-కలకత్తా రోడ్డు

హైద్రాబాద్, నవం 22

మద్రాసు-కలకత్తా రోడ్డుపై 87/8 92/8 మైళ్ళ వద్ద రాకపోకలకు అవాంతరము ఏర్పడింది. ఈ అవాంతరము 36 గంటలవరకు ఉండవచ్చు.

పంచదార పరిశ్రమ

హైద్రాబాద్, నవం 22

1947 పారిశ్రామిక వివాదాల చట్టం అవలంబించటంతోసమైక్య రాష్ట్రంలోని పంచదార పరిశ్రమను 1960 నవంబరు 28 లగాయతు ఆరునెలల పాటు ప్రజోపయోగ సర్వీసుగా ప్రభుత్వం ప్రకటించింది.

కార్మిక వివాదం

హైద్రాబాద్, నవం 22

సికింద్రాబాద్ డి.వి.ఆర్. మిల్సు యజమానులకు, వర్కర్లకుమధ్య జీతముల విషయములో సెప్టెంబరు 17,18 తేదీలందు పారిశ్రామికవివాదంఏర్పడినందు వలన ఆ వివాదాన్ని హైద్రాబాద్ పారిశ్రామిక న్యాయస్థానము తీర్పుకు పంపటం జరిగింది.

సామర్లకోటమునిసిపల్ కౌన్సిల్

హైద్రాబాద్, నవం 22

సామర్లకోట మునిసిపల్ కౌన్సిల్‌ను నవంబరు 10వ తేదీనుండి ఒకసంవత్సరము వరకు రద్దుచేస్తూ రాష్ట్ర గవర్నర్ ఆదేశించారు.

జనగామ మునిసిపాలిటీ

హైద్రాబాద్, నవం 22

వరంగల్ జిల్లాలోని జనగామవట్టణ మునిపాలిటీని నగర మునిసిపాలిటీగా పై గ్రేడుకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వుచేసింది. ఈఉత్తర్వుతక్షణమే అమలులోనికి వస్తుంది.

పులినిచంపితే బహుమతి

హైద్రాబాద్, నవం 22

ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాదు ఫారెస్టు డివిజనులోవున్న రాంపల్లి గ్రామ పరిసరాలలోని అడవులలో ఒకపులి తిరుగుతున్నట్టు 10-10-60న ఒకరిని చంపినట్టు తెలిసింది. చంపిన వారికి రు. 25 లు నగదు బహుమతి ఇవ్వబడుతుందని అటవీశాఖ ప్రధాన రక్షణాధికారి ప్రకటిస్తున్నారు. పులిని చంపానన్న తేదీ మొదలుకుని మూడు నెలలవరకు ఆప్రాంతాలలో ఎవరూ పులివాతపడినట్టు తెలియకూడదు. పులిచర్మాన్నిగూడ చంపినట్టు రుజువుగా చూపవలసి ఉంటుంది. ఈషరతును సంతృప్తిపరచితే, నగదు బహుమతితోపాటు, పులి చర్మంకూడ చంపినవ్యక్తి ఉంచుకోవచ్చును.

ఉరితీత

హైద్రాబాద్, నవం 22

ఈనెల 16 వ తేదీన రాజమండ్రి సెంట్రల్ జైలులో చిత్తూరు సెషన్స్ జడ్జిచే మరణశిక్ష విధించబడిన పల్లపు చిన్నప్ప ఉరితీయబడినాడు. ఈ శిక్షను హైకోర్టు ధృవపరిచినది.

.....

నల్గొండ వార్తలు

భోన్‌గీర్

నల్గొండ, నవంబర్ 22

రు. 22000 ప్రజల విరాళంతో కలిపి మొత్తం రు. 1.72 లక్షల పనులను నవంబర్ 1 న పంచాయత్‌రాజ్ ఉత్సవసందర్భంగా భోన్‌గీర్ సమితిచే పట్టినది. రవాణా సౌకర్యార్థం భోన్‌గీర్ నుండి బ్రాహ్మణపల్లి వరకు 6 మైళ్ళ పొడవు రోడ్డు, 3 నీటి కాలువలు, 4 మంచి నీటిబావులు, 5 పాఠశాలా భవనాలు కూడ పై ఉత్సవ సందర్భంగా ఆరంభించబడినవి.

ఆలేరులో బాలలదివసం

ఆలేర్ పంచాయత్‌సమితి ఆధ్వర్యాన నవంబర్ 14 న బాలల దివసం భారీయెత్తున జరుపబడినది. ఆ సందర్భంలో బాలలు "నెహ్రూ జిందాబాద్" అను నినాదాలతో ఊరేగింపు తీశారు. శిశుప్రదర్శన గూడ యేర్పాటుచేయబడినది.

ఆలేరు సమితి

నూతనముగా యేర్పాటుచేయబడిన ఆలేర్ సమితి బ్లాక్‌లో 84 పంచాయత్ సంఘాలు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో డబ్బు, వస్తు, కృషిరూపముగా విరాళాలిచ్చి మిక్కిలి ఆసక్తిని వెల్లడించాయి. పంచాయత్‌రాజ్ దినసందర్భంగా 5200 పురుషులు, 1100 స్త్రీలు, 600 బాలలు శ్రమదానంలో పాల్గొన్నట్టు బి. డి. ఓ. జి. సుధాకర్ రెడ్డి తెలియజేశారు. నవంబర్ 1 న దాదాపు రు. 1.48 లక్షల వివిధఅభివృద్ధి పనులు చేపట్టబడినాయని, అందు రు. 14,000 మేరపని శ్రమదాన పూర్వకంగా పూర్తిచేయబడిందని, ప్రజల వివిధరూపాల విరాళాలు దాదాపు రు. 40,000 ఉంటుందని గూడ బి. డి. ఓ. తెలిపారు, 34 త్రాగు నీటిబావులు, 12 రోడ్లు, 3 పాఠశాలా భవనాలు, రు. 7000 విలువగల పశువైద్యశాల, రు. 10.000 విలువగల మురికి కాలువ పనులు నవంబర్ 1 న చేపట్టబడినట్లు రెడ్డిగారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముస్లిం కన్వెన్షన్

డిసెంబర్ 17, 18 తేదీలందు నల్లగొండలో

హైద్రాబాదు, నవం 22

ఇక్కడికి 50 మైళ్ళ దూరంలోగల నల్లగొండలో డిసెంబర్ 17,18 తేదీలలో జరుగబోవు ఆంధ్రప్రదేశ్ ముస్లిం కన్వెన్షన్‌లో ముస్లిములరాజకీయ ఆర్థిక విద్యా భాషాసమస్యలు చర్చింపబడగలవు. దీనికి కేంద్రమంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం, కేంద్ర డిప్యూటీ మంత్రి అహ్మద్ మొహియొద్దిన్ బిహార్ పి.సి.సి. అధ్యక్షులు అబ్దుల్ ఖయ్యూమ్ అన్సారి జమయతుల్ ఉలేమా అధ్యక్షులు హఫీజుర్ రహమాన్ ఎం. పి. బిహార్ పబ్లిక్ వర్క్స్ మంత్రి మఖ్బూల్ అహ్మద్ మైసూర్ ఉపమంత్రి నబీ కేరళ డిప్యూటీ స్పీకర్ శ్రీ సఫీసాబిబి హాజరవుతారు.

ఏలూరు వైద్యశాల ఉద్యోగుల సమ్మె

హైద్రాబాద్, నవం 22

ఏలూరు (పశ్చిమ గోదావరి) ప్రభుత్వ కేంద్ర వైద్యశాలకు సంబంధించిన 78 గురు ఉద్యోగులు కొత్త స్కేళ్ల ప్రకారం వేతనమివ్వనందుకు నిరసనగా నేటి ఉదయం 2 గంటల పాటు పని మానివేశారు. 2 గంటల సమ్మె తర్వాత అందరూ తిరిగి పనిలో ప్రవేశించారు. సమ్మె శాంతంగా సాగినదని యిక్కడికిచేరిన వార్తలవలన తెలుస్తున్నది.

సిర్పూర్ కార్మిక సంఘ అధ్యక్షులుగా శ్రీ జి. సంజీవరెడ్డి ఎన్నిక

సిర్పూర్, నవం 22

సిర్పూర్ పేపర్ మిల్ కార్మికసంఘ అధ్యక్షులుగా 500 మంది కార్మికులు పాల్గొన్న సమావేశంలో నిన్న శ్రీ జి. సంజీవరెడ్డి తిరిగి ఎన్నుకోబడినారు కొలది కాలము క్రితమే శ్రీ సంజీవరెడ్డిపై అవిశ్వాసం ప్రకటిస్తూ శ్రీ జగన్నాథరావును అధ్యక్షులుగాఎన్నుకొనిన విషయం పాఠకులకు విదితమే.

ఆంధ్రప్రాంతములో తనసంఘంచే తృణీకరింపబడిన జగన్నాథ రావుకు సిర్పూరులో స్థానమేలేదని ఎన్నిక అనంతరం రెడ్డిగారన్నారు.

క్రమశిక్షణకులోనై తమ కోరికలను సాధించుకొనుట కష్టసాధ్యమేననీ పని మందముగా చేయుచు ఉత్పత్తిలో దెబ్బతీసినచో పాలకవర్గం తప్పక తమ కోర్కెలను నెరవేర్చ సంసిద్ధం కాగలదనీ, యిప్పుడు కార్మికుల ఉద్యమంలో మూడవదళ ప్రారంభమైనదనీ యిక తమకు పనిలోమందత్వం కలిగిఉండుట తప్ప వేరుఆయుధంలేదని వారన్నారు.

రాకపోకలు

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నవంబర్ 24న మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి మహాబూబు నగరం వెళ్ళి, ఆదేరోజు రాత్రి 8 గంటలకు హైద్రాబాదు వచ్చేస్తారు.

ప్రణాళిక శాఖామంత్రి, శ్రీ పి. రంగారెడ్డి, నవంబర్ 26న ఉ. 7-30 గంటలకు గిద్దలూరులో బయలుదేరి, వెలిగండ్ల, నాగిరెడ్డిపల్లి పర్యటించి ఆరోజురాత్రి 10 గంటలకు హైద్రాబాదుకు తిరిగివస్తారు.

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతిమాసూమా బేగంనవంబరు25న సాయంత్రం 4-30 గంటలకు బయలుదేరి విజయవాడ వెడుతుంది. అక్కడనుంచి డోకిపర్రి వెళ్ళి, ప్రభుత్వోన్నత పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం జరిపి 27వతేదీ మధ్యాహ్నం 1 గంటకు రాజధానికి తిరిగివస్తుంది.

ధన్వాడ సమితి బ్లాక్

మంత్రి శ్రీ రంగారెడ్డిచే ప్రారంభోత్సవం

మహబూబ్‌నగర్, నవం 22

పంచాయత్ సమితులు, జిల్లా పరిషత్తులు స్థానిక నాయకత్వానికి ఒక అవకాశమేగాక సవాల్ వంటిదని ప్రణాళికా, సమాచార మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నవంబర్ 19న ధన్వాడ సమితి బ్లాక్‌ను ఆరంభిస్తూ అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రాంచంద్రారెడ్డి సభకధ్యక్షత వహించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాపనకై రు. 10,000 అవసరమని తెలుసుకొని ఆజం బీడీ ఫ్యాక్టరీ, రెడ్డి బీడీ ఫ్యాక్టరీ, నేత సంఘం కార్మికులు విరాళంగా సేకరించిన రు. 15,000 పై సందర్భమున మంత్రిగారికిఅర్పించబడినవి. పై ఉత్సవ సందర్భంలో ధన్వాడవాసి శ్రీ భీంసేన్ రావు కార్యాలయ భవనాలకు, సిబ్బంది గృహాలకు 8 ఎకరముల 24 గుంటల భూమినిగూడ విరాళమిచ్చారు.

గ్రామాలకు సంబంధించిన విషయాలన్నిటిని పంచాయత్‌లే చూచుకోవచ్చని, గ్రామాలు స్వయంపోషక కేంద్రాలు కావాలని, అందుకే అధికార వికేంద్రీకరణ జరిగిందని, వ్యవసాయం, పశుపోషణ, సహకారం, యితర విషయాలందు నిపుణులైన వారు సలహాలిచ్చుటకు యీపుడు ప్రతి వ్యవసాయదారునకు సులభంగా లభించగలదని పై ఉత్సవ సందర్భంగా శ్రీ రంగారెడ్డి అన్నారు.

గ్రామీణులు నల్లిడీ బావుల త్రవ్వకాలను చేపట్టాలని, ఆ విషయంలో ప్రభుత్వ సహాయాన్ని పొందదలిచిన వారికి తప్పక సహాయపడతానని మంత్రిగారు చెప్పారు.

పంచాయత్ రాజ్ ఒక సంవత్సరములో యీ బ్లాక్‌నందు వివిధ అభివృద్ధి పనులకై ఒక కోటి రూపాయలు ప్రజా విరాళముగా సేకరించబడినవి.

ధన్వాడ సమితి అధ్యక్షులు శ్రీ జి. నర్సిరెడ్డి మొదలు మంత్రిగారు నాహ్వానించారు. బి. డి. ఓ. పూర్ణచందర్ రావు ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.

సికింద్రాబాదు కె.ఇ.యమ్. ఆసుపత్రిలో కొత్తగా చేర్చిన వార్డులను నవంబరు 26న సాయంత్రం 4-30 గంటలకు ముఖ్యమంత్రి తెరుస్తారు. అందుచేత ఆరోజుకు మాత్రం రోగులను ఉదయం 10-00 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షించటం జరుగుతుందని ప్రకటించబడింది.

బాలల కళాత్మక శక్తిని పెంపొందించడానికి భారతదేశములోని అనేక ప్రాంతాలలో బాలల కళాకేంద్రాలు నెలకొల్పబడుతున్నాయి. గ్రామీణబాల కళా కేంద్రంలో చిత్రాలను వేస్తున్న జూనియర్ విద్యార్థుల బృందం.

బాలల బొమ్మల పోటీ

హైద్రాబాద్, నవంబర్ 22

యునెస్కో పోలెండు జాతీయ సంఘం అధ్యక్షుడైన పోలిష్ రేడియోచే బాలల డ్రాయింగులు, పెయింటింగులకు అంతర్జాతీయ పోటీ నిర్వహించబడుచున్నది. ఈ పోటీ నినాదం, "నా మాతృభూమి" పోటీలో పాల్గొనేవారు వారిదేశానికి సంబంధించిన ఏ విషయాన్నైనా, కుటుంబజీవితం, కిండర్ గార్టెన్ లేక పాఠశాలలోజీవితం, పట్టణ, గ్రామీణ దృశ్యాలు, జానపద వేషధారణలు, ఉత్సవాలు, చారిత్రక సంఘటనలు మొదలైనవి ఏవైనా ఎవరి యిష్టం వచ్చినట్లు వాడుతీసుకోవచ్చు. అలాగే టెక్నిక్, రంగు పెన్సిలు, క్రేయాన్, సిరా, నీటిరంగులు, ఆయిల్ పెయింట్లు మొదలైనవి నిర్ణయించుకోడంలో కూడ వారికిస్వేచ్ఛఉంది. డ్రాయింగు సైజు కనీసం॥ 10×14 అంగుళాలు ఉండాలి.

15 సంవత్సరాలు అంతకులోపు వయసున్న అన్నిదేశాల బాలలుపోటీలో పాల్గొనవచ్చు. డ్రాయింగులను మౌంటుమీదకు ఎక్కించకుండా, కార్డుబోర్డుమీద భద్రపరచి, క్రింది చిరునామాకు పంపాలి:-

బాలల బొమ్మల పోటీ,
పోలిష్ రేడియో, వార్సా.

యూరపు దేశాల బాలలుపంపే బొమ్మలకవర్లపై పోస్టుముద్ర 1960 డిసెంబరు 1 తర్వాత తేదీది ఉండరాదు. ఇతరదేశాల బాటిపై 1961 ఫిబ్రవరి 1 తర్వాత తేదీది ముద్ర ఉండకూడదు.

డ్రాయింగుకు రెండోవైపు బాలిక లేక బాలుని పూర్తిపేరు, వయస్సు, ఇంటి లేక పాఠశాల పూర్తిచిరునామా ఉండాలి. వీలైతే ఉపాధ్యాయుడి పేరుకూడ ఉంటే మంచిదే.

ఉత్తమోత్తమమైన డ్రాయింగులకు బంగారం, వెండి, కంచు పతకాలూ, యోగ్యతాపత్రాలు, ఇంకా అన్నిఖర్చులతో పదిరోజుల పోలెండు, పర్యటనలు. స్కూటర్లు, ట్రాన్సిస్టర్ రేడియో సెట్లు, టూరిస్టు రేడియో సెట్లు, కెమేరాలు, బొమ్మలు, పోలిష్ జానపద కళకుచెందిన ఆటవస్తువులు, రికార్డులు, పుస్తకాల ఆల్బమ్‌లు. సంస్థలు వ్యక్తులచే బహూకరింపబడిన అనేక ప్రత్యేక బహుమతులు ఇవ్వబడుతాయి. బహుమతి పొందిన బాలుడు హోజరయ్యే కళాకేంద్రాల లేక పాఠశాలలడ్రాయింగు నేర్పే అధ్యాపకులకు కూడ ప్రత్యేక బహుమతులు ఒసగబడుతాయి. ఉత్తమంగా ఎంచిన డ్రాయింగులు వార్సాలో జరిగే ప్రదర్శనలో ప్రదర్శించటమే గాక, ఆల్బమ్‌రూపంలో ప్రచురించబడతాయి కూడా. పోటీలో న్యాయనిర్ణాయకులుగా పోలిష్ రేడియో ప్రతినిధులు అధ్యాపకులు, కళాకారులు, సాంస్కృతిక కార్యకర్తలు ఉంటారు.

బొంబాయి పోర్టుట్రస్టు

బొంబాయి, నవంబరు 22

బొంబాయి పోర్టుట్రస్టుచైర్మెన్‌గా మహారాష్ట్ర ప్రభుత్వ హోం శాఖ కార్యదర్శి ఎ. ఎల్. దియాస్ ఛాతీసుకున్నారు.

25-11-60 సా॥
3-30 నుండి విడుదల

కన్‌మర్ కళామందిర్స్:

దిల్ భీ తేరా
హం భీ తేరే

తా: ఉపాకిరన్, బాల్ రాజ్ పహాడి, ధర్మేందర్ మోహన్ షోరి, టన్‌టన్. నూతన తార బి. అనూప్.

దర్శకత్వం:
ఎ. హింగోరా.

సంగీతం:
కల్యాణ్‌జీ ఆనంద్‌జీ.

లిబర్టీ

హైద్రాబాద్.

ప్రకాష్

నగరములో మాత్రమే థియేటరు
మంగళ్‌హాట్-హైద్రాబాద్.

జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్.

Trupix.

12వ సంయుక్త వారము

శ్రీ విశ్వభారతి ఫిల్మ్స్

బర్సాత్ కి రాత్

(హైద్రాబాద్ సుందర ప్రాంతాలలో షూటింగ్ చేయబడింది)

అశోక్ మనోహర్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 6-30, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

విజయ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

(Trupix)

25-11-60 మ॥ 2-30 నుండి గొప్ప విడుదల

వైవాహిక జీవితమును చిత్రించిన కథావస్తువు

నల్లపరెడ్డి బ్రదర్స్ సమర్పించు:

కన్నకూతురు (తెలుగు)

తా: అంజలీదేవి, నాగేశ్వరరావు, జెవిపీఆర్.

దర్శకత్వం:
యోగానంద్.

సంగీతం:
ఎమ్. రంగారావు.

కమల్
హైద్రాబాద్.

అలంకార్
సికింద్రాబాద్.

మరియు అలంకార్-సత్యనారాయణపేట. భారత్-కరీంనగర్.

(Trupix) —మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M A for the Golkonda Publication Ltd At the Golkonda Printing Press Hyderabad (A.P)

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-